
28-10-83
150 పైసలు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక




అద్వితీయమైన
IS: 2418
MYSORE
DAYLIGHT INDIA
FL 40W 6500°K 2100
MYSORE
Lamps
MYSORE
FLUORESCENT TUBE
IS: 418
COILED CO
60W
వీటితో ప్రకాశవంతమైన జీవితము
మైసూర్ లాంప్స్
ల్యాంప్స్ • ట్యూబ్స్ • ల్యూమినర్స్



గ మ ని క

డాక్టర్ జయ్‌దుబాషీ విదేశ పర్యటనలో ఉన్నందువల్ల ఈవారం కూడా న్యూఢిల్లీలేఖ వెయ్యలేక పోతున్నాము. —సం.

ముఖచిత్రం

ముఖచిత్రంలో చంద్రమోహన్ అభినవ సన్యాసిలా తపస్సుచేసే భంగిను ఎంతో అల రించాడు

హేమసుందర్‌రావు (డోర్నకల్)

* * *

మూడుముళ్ళలోని చంద్రమోహన్‌బొమ్మ పెద్దలకు, చిన్నలకు చాలా ఆసక్తిదాయకముగా ఉన్నది ఒక వైపు సన్యాసి, ఒక వైపు సంసారి పాత్రలు ధరించి ఒక చేతిలో కమండలము, రుద్రాక్షమాల, ఒక చేతిలో పసిపిల్లవాణ్ని ధరించిన పాత్ర చాలా చక్కగా ఉన్నది

పి సక్కుబాయి (కాగితరామచంద్రపురం)

* * *

ముఖచిత్రం — చంద్రమోహన్ రంగుల చిత్రం — ఎంతో బాగుంది ఆయన కూర్చున్న భంగిమ ''సంసార సన్యాసి''లా వున్నది సంసారపు సాగరాన నలిగిపోయి సన్యాశ్రమంలో కాలిడినా బిడ్డలపై వ్యామోహాన్ని చంపుకోలేక చంటాడిని ఒళ్ళో కూర్చుండపెట్టుకొని, ''నాయనా రేపు నీవుకూడ పెరిగి పెద్దవాడవైనాక సంసార గుంజాటనలో పడి నలిగిపోయే రోజు ఆసన్నమైన దినాన యిలా నాలాగా సన్యాసివైపోబాబూ'' అని ఉగ్గుపాలతో విద్యను నేర్పి ధన్యుడైనట్లుగా వుంది ఆ భంగిమ.

షేక్ మస్తాను (ముమ్మలనేనివారిపాలెం)

వజ్రోత్సవ సంచిక

వచ్చింది వచ్చింది
వజ్రోత్సవ వారపత్రిక
తెచ్చింది తెచ్చింది
మరపురాని ఆకర్షణలు.

నవ హిమవత్ప్రవాహము వలె
వరదలై పొంగి కడలిలా పారలి
జన సమూహ మధ్యంబున
కెగిరి వచ్చింది వజ్రోత్సవ పత్రిక.

పొట్టి శ్రీరాములు, కందుకూరి
పట్టాభి, ఆంధ్రకేసరి
వీరు వారను భేదము లేక
సమదృష్టి జూపినది

కొంగ్రొత్తదనమును సంతరించుకొని
హంసగమనయ్యై, ప్రతి ఒక్కరిని
తనదిగా జేసికొని, అలజడి రేపింది
జనావళిలో వజ్రోత్సవ పత్రిక.

వీడు కాపు, వీడు కమ్మ
వీడు బ్రాహ్మణ, వీడు రెడ్డి
అను 'కుల' భేదము లేక
'ధర్మకాటా' జూపినది.

నాగేశ్వరరావు పంతులుగారి
'శివలెంక' సంపాదక ద్వయంబుల
కీర్తిని నలుదిక్కుల చాటింది
జనపదంబున వజ్రోత్సవ పత్రిక

సినీ పరిశ్రమను, రాజకీయవాదులను
రచయితలను, వ్యాపారదారులను
తదితరులను సమదృష్టితో
బిడ్డలుగా జూచుకొన్నది వజ్రోత్సవ పత్రిక

పత్రికలందు మేటి పత్రికై
త్రికాలంబు లందు దీర్ఘాయువై
జనామోదంబును పొందెడిది
యిట్టి ''ఆంధ్రసచిత్రవారపత్రిక'' యే!!!

- గీర్వాణి (తెనాలి)

[66వ పేజీ చూడండి]

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాథుని

వాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :

[1938–1972]

శుక్రవారం : 28–10–'83

రుధిరోద్గారి నామ సం. ఆశ్వయుజ బ. సప్తమి

సంపుటము 76 సంచిక 7

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల రు. 1-50

ఆరు మాసాల చందా రు. 42 90

పోస్టులో ఏడాది చందా రు. 85 80

ఆంధ్రపత్రిక కార్యాలయము,

గాంధీనగరం. విజయవాడ-520 003.

విషయానుక్రమణిక

ముఖచిత్రం :

నటి మాధవి


(ఫొటో : ఎస్. ఆర్. డి. మూర్తి)

కథలు :

సీరియల్ నవలలు :

వ్యాసాలు, శీర్షికలు :

లోకంపోకడ ✱ డిమెన్



బోయింగ్ 747ని చూసి ఆర్. సి. 135 అనుకున్నారా?

దక్షిణ కొరియా పౌర విమానం ఒక దానిని రష్యావారు కాల్చి కూల్చేశారు ఇది ప్రపంచ మంతటా పెద్ద సంచలనాన్ని కలిగించింది పాశ్చాత్యదేశాలూ, జపాను సోవియెట్ యూనియన్ చర్యని ఖండించాయి. భారతదేశం వంటి దేశాల ప్రభుత్వాలు అంతగట్టిగా ఏమీ అనలేకపోయాయి రష్యా ప్రభావానికి లోనయిఉన్న దేశాల ప్రభుత్వాల సంగతి సరేసరి

269 మంది పౌరులు ప్రయాణం చేస్తున్న విమానాన్ని కూల్చటం ధైర్యసాహసాలతో కూడుకున్న పని కాదు నగరాల మీద బాంబులు వెయ్యటమూ గొప్ప పని ఏమీకాదు యుద్ధాలలో జరిగేది మాత్రం ఇదే దౌర్జన్యవాదులు చేసే పనులు కూడా భయవిహ్వలాలు కలిగిస్తాయేమోకాని వారి శౌర్యాన్ని చాటవు

ఇంతకీ రష్యావారు ద కొ విమానాన్ని ఎందుకు కాల్చి కూల్చేశారు? ఆ విమానం సోవియెట్ యూనియన్ యొక్క గగన పరిధిలోకి వచ్చినమాట నిజమే కాని, ఇది తరుచు జరుగుతూనే ఉంటుంది కొంతకాలం కింద ఒక దక్షిణ కొరియా పౌర విమానాన్నే సోవియెట్ విమాన దళంవారు తమ గగనపరిధిలోకి వచ్చిందని గడ్డకట్టిన ఒక సరస్సు మీదికి దింపారు ఈసారి మాత్రం విమానాన్ని కూల్చేశారు. ఎందుకు?

కొన్ని సంవత్సరాల క్రితం ఇస్రాయెల్‌వారు ఒక లిబియా పౌరవిమానాన్ని ఇలాగే కూల్చేశారు. అప్పుడు ఇంత సంచలనం కలుగలేదు. [లెబనాన్‌లో క్రయిస్తవులు మహమ్మదీయులని చంపినప్పుడయితే అందరూ మూఢులని తిట్టారు.]

ఇటీవలి కాలంలో సోవియెట్ పౌర విమానాలు అమెరికా సంయుక్త రాష్ట్రాల గగన పరిధిలోనే కాకుండా, ఆ దేశం సైనిక స్థావరాలు ఉన్న భూభాగంమీద కూడా ఎగిరాయిట. కాని, వాటిని అ. సం. రా. వారు కాల్చి వెయ్యలేదు.

ఇదంతా ఇలాగ ఉండగా — కొరియా విమానం వెంటనే లేదా పక్కనే లేదా ఆ ప్రాంతంలోనే ఒక అమెరికా గూఢచారి విమానం ప్రయాణం చేసినట్లు తెలిసింది. కొరియా పౌర విమానం బోయింగ్ 747ని చూసి గూఢచారి విమానం ఆర్. సి 135 అనుకున్నారా రష్యా విమానదళంవారు? రెండు విమానాలకి చాలా తేడా ఉంటుంది కాబట్టి ఇలాగ జరిగి ఉండదని భావింపబడుతోంది.

మొత్తానికి ఈ వ్యవహారం వెనుక ఏదో కొన్ని రహస్యాలు దాగి ఉన్నాయి. అవి ఏమిటి? ప్రస్తుతం ఎవరూ చెప్పలేరు.

కొరియా విమానసంస్థ బోయింగ్ 747ని కాల్చివేసిన సోవియెట్ పయిలట్ తనే చొరవ తీసుకుని కాల్చివేశాడా? లేక అతనికి ప్రాంతీయ సైనికాధికారులు ఎవరయినా ఆదేశాలు ఇచ్చారా? లేకపోతే సోవియెట్ ఉన్నత సైనికాధికారులు ఆదేశాలు ఇచ్చారా? ఈ ప్రశ్నలు కొందరిని వేధిస్తున్నాయి ఎందుకంటే రేపు అణ్వాస్త్ర యుద్ధం అనుకోకుండా మొదలవుతుందని వీరి భయం


రష్యా పక్షాన మాట్లాడేవారు తప్పంతా అమెరికాదే అంటున్నారు (సహజంగా) కొరియా పౌర విమానాన్ని అడ్డంపెట్టుకుని అమెరికావారు రహస్య సమాచారాన్ని సేకరించటానికి ప్రయత్నిస్తున్నారని వారి ఆరోపణ అంతే కాకుండా, రష్యావారు ఇంకొక మాట కూడ అంటున్నారు ''ఫెరైట్'' అనే ఉపగ్రహం (ఇది భూమి చుట్టూ 96 నిముషాలకొకసారి తిరుగుతుంది) ద్వారా అమెరికావారు రష్యాతాలూకు రహస్యాలని సేకరిస్తున్నారనీ అది సఖలిన్ ప్రాంతంమీద ఉన్నప్పుడే కొరియా పౌరవిమానం కూడా అక్కడికి వచ్చేట్లు అమెరికా వారు ఏర్పాటు చేసుకున్నారనీ వారు ఆరోపిస్తున్నారు


''కొరియా పౌరవిమానం నిజంగానే పొరపాటున దారి తప్పి ఉంటుందా?'' ఈ ప్రశ్నకి సంతృప్తికరమయిన సమాధానం రావటం లేదు. ప్రతి 747 విమానంలోనూ చాలా సున్నితమయిన యంత్ర సామగ్రి వుంటుంది. ఇందులో కంప్యూటర్‌లు లేదా గణన యంత్రాలు ఉంటాయి ఇవి సాధారణంగా తప్పు చెయ్యవు వాటికి తప్పు సమాచారం ఇస్తే అవి తప్పులు చేస్తాయంటే, ఆది వేరేసంగతి

ఒక్కొక్కప్పుడు ''రజ్జు సర్పభ్రాంతి'' లాగ

[65వ పేజీ చూడండి]

ఫ్లాగన్ (రష్యా మిలిటరీ విమానం) వచ్చి కాల్చిన తీరుని చూపే బొమ్మలు






కాలువగా మారిన రోడ్డు
సగం మునిగిన ఇళ్లు




వరద నీటిలో విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి

రాష్ట్రంలో ప్రకృతి భీభత్సం!


ఉత్తరాంధ్రలో ప్రకృతి విలయతాండవం చేసింది. తుఫాను, వరదలు జలప్రళయాన్ని సృష్టించాయి. దాదాపు వందమంది ప్రాణాలు కోల్పోయారు. కొందరు జాడ తెలియకుండా పోయారు. వేలాది పశువులు వరదలో కొట్టుకు పోయాయి. లక్షలాది ఎకరాలలో పంట గంగ పాలైంది. 460 పైచిలుకు గ్రామాలు నీట మునిగిపోయాయి. రహదారులు, రైలుమార్గాలు, కమ్యూనికేషన్‌లు దారుణంగా దెబ్బతిన్నాయి. ప్రయాణ సౌకర్యాలు స్తంభించిపోవడంవల్ల లక్షలాది ప్రయాణీకులు ఎక్కడివారక్కడే అరచేత ప్రాణాలతో ఆగిపోయారు. తుఫాన్, వరదలవల్ల రాష్ట్రానికి తీవ్రమైన కష్టనష్టాలు కలిగాయి. ఈ క్లిష్ట సమయంలో రాష్ట్రానికి కేంద్రం సహాయసహకారాల అవసరం ఎంతైనా ఉంటుంది. ★




వరద నీట మునిగిన మూలపాడు



తమ్మిలేరు వరద నీటిలో పంట పొలాలు



కొల్లేటిలో కోమటి లంక



వరద పాలైన వాహనాలు

వరమివ్వని వయ్యారిభామ

— డాక్టర్ గంధం సాయి రమేష్

డాక్టర్ సంతోష్ పార్టీకి పిలిచాడు డాక్టర్ రోజర్‌కెయిన్‌నీ, అతడి సతీమణి హెలీనా కెయిన్‌నీ పురాతనకాలపు ఫ్లాట్‌లో ఎవరో పూర్వీకులు వదిలిపోయిన విక్టోరియన్ డైనింగ్ టేబిల్ చుట్టూ నాలుగు నాణ్యమైన కుర్చీలు వేసి అతిథులతోపాటు ఒక్కగానొక్క చెప్పుకోదగ్గ చుట్టం యిల్లాలి చెల్లెలు, ముద్దుల మరదలు అయిన వెండీని కూడా కూర్చోపెట్టాడు. ఫ్లవర్ వాజ్‌లో ట్యూలిప్ పువ్వులా, తను కూడా ఒక పాత కుర్చీ వేసుకుని భామామణుల మధ్య పేపర్ వేయిట్‌లా చోటు చేసుకుని కూర్చుంటూ

మనసు దోచుకుని మగాడ్ని మొగుడ్ని చేసుకున్న భార్యారత్నం శారా మాత్రం మూతి ముడుచుకుని కూర్చుంది ఎందుకో? అయినా మర్యాద కోసం వుండి వుండి చిరునవ్వులు చిందిస్తూ అతిథుల్ని ఆనందపరుస్తోంది శారా, క్రిందటి రాత్రి టి వి లో అమెరికన్ కమీడియన్ కెర్లీ మోంటితో విసిరిన ఛలోక్తులు ముచ్చటించి మురిసిపోతూ.

"శారా. . ఏమిటీ మధ్య బొత్తిగా చిక్కిపోతున్నావు" మాటల మధ్య అడగనే అడిగింది పరిస్థితి పసికట్టి, అతిలోకసుందరిని అనుకుని మిడిసిపడే హెలీనాకెయిన్

నిజానికి ఒకసారి హెలీనా చెస్టర్ సిటీ సుందరి పోటీల్లో సెకండ్ రన్నర్ అప్‌గా ఎన్నికయిన మాట వాస్తవమే మరి!

"భలే దానివే.. బహుశా నీ కంటికి అలా కనిపిస్తున్నానేమో అంతే .చిక్కిపోటమా పాడా.. ఈ రెండు మూడు నెలల్లో కనీసం ఒక హాఫ్ స్టోన్ బరువైనా పెరిగివుంటామ..." అంది శారా ముఖం తుడుపుకి.

"యు మస్ట్ బి జోకింగ్" హెలీనా అబ్బురపడింది.

"శారా ఈ మధ్య డైటింగ్ చేస్తోందిలే. ఎంత చెప్పినా వినిపించుకోవటం లేదమకోండి. ప్రిన్సెస్ డయానాలా చిక్కి చూడ ముచ్చటగా తయారవ్వాలని తాపత్రాయ పడ్తోంది మరి . మైండ్ యు... మా శారాకి డయానా పోలికలు చాలా వున్నాయని మీరు గుర్తించే వుండాలి మరి..." అన్నాడు సంతోష్ ముద్దుగా బొద్దుగా వున్న తన భార్య వైపు చిలిపిగా చూస్తూ, ఒత్తుగా ఒబ్బిడిగా పెంచుకున్న నల్లని గెడ్డాన్ని ఒక చేత్తో సవరించుకుంటూ.

"షటప్ సంతోష్ ." మండిపడింది శారా

రోజర్, హెలీనా తెల్లపోయారు శారా దురుసుతనానికి.

వెండీ మాత్రం తనకు పట్టనట్లు గ్లాసులో ఆంగ్లేయ ఆదిమవాసులు సృష్టించిన మాల్ట్‌విస్కీ పోసుకుని ఐసు అయినా వేసుకోకుండా ఆహ్లాదంగా సేవిస్తోంది.

సంతోష్ అర్ధాంగికి ఎదురు తిరగలేదు సరికదా పల్లెత్తుమాటైనా పలకకుండా తన గ్లాసులోవున్న ఒకార్టీని సేవించటం మొదలు పెట్టాడు

"ఇంతకీ విశేషం ఏమిటో చెప్పనేలేదు శారా. ." మాట విసిరాడు రోజర్ కెయిన్ దంపతుల మధ్య ఏర్పడ్డ తాత్కాలిక ఎడబాటును సడలించటానికి, నేర్పుగా సంభాషణ పొడిగిస్తూ.

"ఏ విషయం గురించి మాట్లాడుతున్నావు నువ్వు .." మృదువుగా నవ్వింది శారా.

"అదే హఠాత్తుగా పార్టీ ఏర్పాటు చేస్తేను...నేను, రోజర్ ఏమనుకున్నామంటే—"

హెలీనా అందుకుంది సంభాషణని, భర్తని చూపులతో సముదాయిస్తూ.

"ఏమనుకున్నారేంటి" చురుకుగా చూసింది శారా.

"వాట్ ఎల్స్? వుయ్ తాట్ యు ఆర్ గోయింగ్ టు హేవ్ ఎ బేబీ ... అంట్ యు. . ?" గట్టిగా అంటే ఎక్కడ విరుచుకు పడుతుందో శారా అని రెప్పలు రెపరెపలాడిస్తూ మాటలు మింగేసింది హెలీనా హైరానా పడుతూ.

"కమాన్ ... డోంట్ బి సిల్లీ" తీసి పారేసింది శారా.

"వెండీ వై డోంట్ యు సెర్వ్ అవర్ సమ్‌మూవ్ ప్లీజ్" అడ్డుతగిలాడు సంతోష్ మరదలికి పని అప్పగిస్తూ.

వెండీ లేచి అందరికీ డిషెస్‌లో వెజిటబుల్ సూప్ పోసి అందించింది

స్పూన్‌తో సిప్‌చేస్తూ రోజర్ అన్నాడు — "లిజన్ శారా... ఏజ్ ఎ మేటర్ ఆఫ్ ఫేక్ట్ నేమూ హెలీనా యిప్పుడు ఆ మూడ్‌లోనే వున్నాం. ."

"ఏ మూడ్‌లో" కళ్లు మిటకరించి చిత్రంగా చూసింది శారా.

"పిల్లల్ని కనే మూడ్‌లో ..." ఫక్కున నవ్వాడు రోజర్.

హెలీనా అందుకుంది అదేదో నవ్వాల్సిన విషయం అన్నట్లు పడి పడి నవ్వుతూ.

అనుకోని హాస్యానికి సూప్ జుర్రుకుంటోన్న సంతోష్ వుక్కిరిబిక్కిరి అయ్యాడు. తడబాటు తప్పించుకోటానికి తల కొట్టుకుంటూ "మైగాడ్" అని అరిచాడు గట్టిగా.

శారా వురిమి వురిమి చూసింది ఏమిటీ న్యూసెన్స్ అన్నట్లు.

"ఆర్ యు ఆల్ రైట్" మరదలు పిల్ల గాభరాపడింది మక్కువగా బావగారి భుజం తడుతూ.

"వాట్ ఈజ్ ది మేటర్ సంతోష్ యు సీమ్ టు బి సో ఎక్సైటెడ్" అంటూ రోజర్ మరింత హుందాగా నవ్వాడు.

"కొంచంవుంటే గొంతుకి అడ్డంపడి వూపిరాడక చచ్చివుండేవాడ్ని." ఆవేశంగా అంటూ నోట్లోంచి చిన్న లోహపుముక్కని బయటకు లాగాడు. చేతిలోకి వచ్చిన రవ్వల వుంగిరం చూడగానే అతగాడి ముఖంలో రంగులు మారాయి.

"మైగాడ్ వాట్ ఈజ్ యిట్" హెలీనా విస్మేర పోయింది.

"అవర్ వెడ్డింగ్... రింగ్" అంటూ — "యిది నీవనేకదూ..." భార్యవైపు గుచ్చి గుచ్చి చూశాడు సంతోష్. అతడి కళ్ళల్లో కోపంలేదు మాటల్లో కాఠిన్యత కొంచమైనా కనిపించలేదు

హెలీనా, రోజర్ ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు ఏంచేయాలో తోచక.

వెండీ మాత్రం తమాషా కనిపెడ్తోంది ఒక కంటితో, తనలో ఎలాంటి తొట్రుపాటు కనిపించనివ్వకుండా, కూర్చున్న చోటునుండి కదలకుండా

"ఎస్ .. అయ్ డిడ్ యిట్" అరిచింది శారా వుగ్రరూపం ధరిస్తూ.

విషయం విషమిస్తుందని గ్రహించి, వున్న చోటునుంచి హఠాత్తుగా లేచి వంటగదివైపు నడిచింది వెండీ "ఎక్స్క్యూజ్ మి" అంటూ.

"బట్...వై" సంతోష్ స్తంభించి పోయాడు గద్దించి అడిగే ఓపిక లేనట్లు తనలో తాను గొణుక్కుంటూ.

"ఎందుకా. . ఎంతకాలం యిలా నీతో వేగగలను చెప్పు... నువ్వో నేనో... యిద్దరిలో ఎవరొకరం తెగించాలి... గుండెల్ని దండిస్తోన్న ఈ ఆవేదనని ఎంతకాలం దాచుకోమంటావు చెప్పు.. ఎప్పటికో ఒకప్పటికి నువ్వు గ్రహించక పోతావా అనుకున్నాను .. కాని నువ్వో పెద్ద ఫూల్‌వని కాస్త ఆలస్యంగానైనా తెలుసుకోగలిగాను . థేంక్ గాడ్ ఫర్ దట్... నువ్వూ, నీ యిండియన్ మెంటాలిటీ .. మైగాడ్ . బ్లడీ తింగ్ అయ్ కాంట్ విత్ స్టేండ్ ఎనీ లాంగర్ నీ సెంటిమెంట్‌లు, చేదస్తాలు నాకు గిట్టవని నీకు బాగా తెలుసు .. అయినా నీ నడవడిక మార్చుకోలేదు నువ్వు .. పైగా నీ కోసం నన్ను కట్టడిచేశావు. . కట్టిపడేశావు ఓ స్పేర్ పార్ట్‌లా. . అయ్ హేట్ యు . సంతోష్ అయామ్ ఎ ఫ్రీ వుమన్. . నాట్–ఎ ప్రిజనర్. . మీ యిండియన్ లేడీస్‌లా నాల్గు గోడలమధ్య పడి నలిగిపోటం నాకు చేతకాదు.

డోంట్ యు ఎవ్వర్ డేర్ టు తింక్ ఆఫ్ ఎన్ యింగ్లీష్ వుమన్ లైక్ దట్ అండర్‌స్టేండ్ .. ఎనీ వే. హౌ ది హెల్ తియ్ గాట్ యిన్ వాల్వ్‌డ్ విత్ యు... ఏదో స్నేహం చేస్తే చేసేనేమోకాని పెళ్ళివరకూ ఎలా రానిచ్చానో నాకు యిప్పటికీ అర్థంకాటంలేదు... బ్లడీ హెల్. ." అంటూ ఆవేశంగా డైనింగ్ టేబిల్ దగ్గరనుంచి లేచి కాలితో కూర్చున్న కుర్చీని విసిరితన్నింది తరుణీమణి శారా సంతోష్‌కుమార్, మేడ మెట్లవైపు పరుగెడూ.


"శారా .. లిజన్... ప్లీజ్" వేడుకుంటూ వెంటపడ్డాడేకాని అర్ధాంగిని మాత్రం ఆపలేక పోయాడు.

వడివడిగా పైకి చేరుకున్న ఆ పసిడిబొమ్మ వైపు అచేతనంగా చూస్తూ క్రింద మెట్టు దగ్గరే చైతన్య శిల్పమై నిలబడిపోయాడు సంతోష్, ఎనలేని అవమానంతో తలదించుకుని నిలబడిపోతూ

అతిథులు మాత్రం అసలు విషయమే అర్థంగాక అవాక్కయి కూర్చుండిపోయారు పేపర్ నేప్‌కిన్స్‌తో చేతులు తుడుచుకుంటూ!

* * *

లండన్ మిడిల్ సెక్స్ హాస్పిటల్‌లో తను యింటర్నీగా పనిచేస్తున్న రోజుల్లో శారాతో పరిచయం అయ్యింది సంతోష్‌కి అప్పటిలో శారా స్టూడెంట్ నర్సుగా వుండేది అదే



వరమివ్వని వయ్యారిభామ

హాస్పిటల్‌లో. పుట్టి పెరిగిందీ, విద్యాభ్యాసాలు కొనసాగించిందీ అంతా యింగ్లాండ్‌లోనే అవ్వటంతో సంతోష్ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకి సంకెళ్ళు వేసేవాళ్ళే లేకపోయారు అందుకే ఆ పరిచయం పరిణయంగా మారటానికి ఆరు నెలలు కూడా పట్టలేదు తరువాత కొన్ని సంవత్సరాలు వాళ్ళ సంసారయానం అత్యంత సునాయాసంగానే సాగిపోయింది దేవేంద్ర భోగాలకి దారితీస్తూ ప్రేమ పాతబడ్డాక, ఆటలు అలవాటు అయ్యాక వాళ్ళకి అనిపించి వుంటుంది – ఏదో కావలసింది కరువయ్యిందనీ యింకేదో ఆనందం లోపిస్తోందనీ. మనసు కోరింది వెదుక్కోటంతోనే ఏర్పడివుంటాయి వాళ్ళ యిద్దరిమధ్యా ఎనలేని మనస్పర్ధలు అపార్ధాలు అనర్ధాలకి దారితీయటంలో ఆశ్చర్యం ఏముంటుంది ?

మర్నాడు హాస్పిటల్‌లో ఒకరికొకరు ఎదురైనప్పుడు మర్యాదగా పలకరించాడు రోజర్.

''సారీ సంతోష్ నిన్న రాత్రి అలా జరుగుతుందని అనుకోలేదు రియల్లీ వుయ్యార్ టెరిబులీ సారీ ఫర్ అల్ దట్ .'' అన్నాడు సముదాయింపుగా.

''ఓ నో యు డోంట్ హేవ్ టు సే సారీ . అయ్ మస్ట్ సే దట్ అయామ్ రియల్లీ సారీ ఫర్ ది లాస్ట్ నైట్స్ ఫస్ శారా యింతకుముందు ఎప్పుడూ అలా ప్రవర్తించలేదు మరి జరగకూడనిది జరిగినందుకు నేను చాలా చింతిస్తున్నాను .'' అన్నాడు సంతోష్ భార్య తెచ్చిన తలవంపుకి తలవంచుకుంటూ.

''డోంట్ వర్రీ సంతోష్ . నాకూ హెలెన్‌కీ మధ్య రోజుకి ఒకసారైనా తగువు రాకుండా వుండదు మరి – సంసార మన్నాక అలా ఏదో మాట మాట వస్తూనే వుంటుంది . సర్దుకుపోవాలేకాని మనస్పర్ధలు పెంచుకుంటే ఏం మిగుల్తుంది చెప్పు ...

సెపరేషనో... డివోర్సో తప్పించి ఈ దేశం సంగతి... యిక్కడి మనుషుల సంగతి నీకు బాగా తెలుసుగా...ప్రత్యేకించి చెప్పడం ఎందుకు'' అన్నాడు రోజర్ అనునయంగా భుజం తడుతూ.

''బట్ . . స్టిల్ ... అయ్‌కాంట్ అండర్ స్టేండ్ ... శారాకి అంత కోపం ఎందుకు రావాలబ్బా ... నన్ను చంపాలన్నంత ఆవేశం వచ్చిందంటే ఏదో పెద్ద కారణం వుండి వుండాలి .. నా సంగతి నీకు బాగా తెలుసుగా నువ్వేచెప్పు నేను ఎలాంటి మనిషినో .''

''అయ్ నో .. అయ్ నో '' రోజర్ బుర్ర వూపాడు యిబ్బందిగా ముఖం పెడుతూ.

''ఎవరికైనా ఎప్పుడైనా అపకారం చేశానా చెప్పు. . ఏ మాట అంటే ఎవరి మనసు నొచ్చుకుంటుందో అని మౌనంగా కూర్చుంటే మీ

అందరూ నన్ను ఎలా ఆటపాట్టిస్తుండేవారో గుర్తులేదా రోజర్ మెడికల్ యూనివర్సిటీలో చేరినదగ్గర మంచీ చూస్తున్నావు నన్ను... వాలో ఏమైనా మార్పు వచ్చిందంటావా.''

ఎనలేని ఆవేదనలో ఏదేదో వూహించుకుంటూ వుపన్యసించాడు.

''అయ్ నో ఆల్ దట్ ... యు డోంట్ హేవ్ టు టెల్‌మి.''

మాటలతో మిత్రుడి మనను మభ్యపెట్టటానికి ప్రయత్నించాడు రోజర్ సంతోష్ వైపు సానుభూతిగా చూస్తూ.

''దెన్ వై ... శారాకి ఏమి అన్యాయం చేశానని యిలాంటి పని చేసి నలుగురిలో నాకు యింత తలవంపు తీసుకురావటానికి ప్రయత్నిస్తోంది చెప్పు...'' ఆవేశంగా అరిచాడు సంతోష్, తాము నిలబడి వున్నది హాస్పిటల్ కారిడోర్ అన్న సంగతి మర్చిపోయి.

''కమాన్ సంతోష్ కావ్‌డౌన్. . లిసన్ వై డోంట్ వుయ్ గో టు మైరూమ్స్ అండ్ టాక్ ..'' అంటూ మాట మార్చి తీసుకు వెళ్ళాడు రోజర్ కంగారుతో నిలువెల్లా కంపించిపోతోన్న సంతోష్‌ని సున్నితంగా చేయి పట్టుకుని లాక్కొనివెళ్తూ.

ఆ సంఘటన జరిగిన మర్నాడే సంతోష్ మార్క్స్ అండ్ స్పెన్సర్ డిపార్టుమెంటల్ స్టోర్సుకి వెళ్ళాడు. ఓ కొత్త సూట్‌లోంచి జాకెట్ తీసివేసుకుని అద్దం ముందు నిలబడి చూసుకుంటున్నాడు వంటికి కోటు నప్పిందో లేదో పరీక్షించుకుంటూ.

''వాట్ ఎ సర్‌ప్రైజ్. .'' అంటూ దగ్గరకు వచ్చి భుజం తట్టింది హెలీనా.

వులిక్కిపడ్డాడు సంతోష్ వూహించని పలకరింపుకి పులకరించిపోతూ.

''ఓ . హెలీనా నువ్వా... ఎవరో అనుకున్నాను'' అన్నాడు మాట తడబడుతూ.

''వాటీజ్ ది మేటర్ విత్ యు సంతోష్.. నీ పద్ధతేమీ నాకు నచ్చలేదు సుమా'' అంది హెలీనా మృదువుగా మందలిస్తూ

''ఏ విషయంలో '' చిరునవ్వు తెచ్చిపెట్టుకున్నాడే కాని కళ్ళల్లో మాత్రం ఏదో తెలియని కంగారు యింకా కదలాడుతూనే వుంది

''అదే ఆ పిరికితనమే పనికిరాదు అంటున్నాను మగాడు అన్నాక కాస్త మొండిగా మొరటుగా వుండాలి . నీడని చూసి జడుసుకునే మగాడి జీవితం యిలాగే వుంటుంది . ఆడదాని చేతిలో ఆటబొమ్మలా'' ఆఖరి మాటలు తేల్చేసింది హెలీనా ఓ అందమైన నవ్వుతో హారతి యిస్తూ.

ఆ అందాల దొరసాని అంత చొరవ తీసుకుంటుందని అనుకోలేదేమో సంభ్రమపడ్డాడు సంతోష్. విజ్ఞానంతో గూడుకట్టుకున్న విలువైన ఆతగాడి మెదడు మరింత మొద్దుబారింది ఆ క్షణం మారుమాట్లాడలేక.

''సారీ టు సే దిస్ సంతోష్...'' మరింత దగ్గరకి వచ్చి, మత్తెక్కించే ఎత్తైన ఛాతీని మోచేతికి తగిలేలా ఆనించి సంతోష్ మనసుని శాంతిపచేసింది హెలీనా మాటలతో.

''యు ఆర్ ఎ స్మార్ట్‌మేన్... లుక్ యు ఆర్ ఏజ్ వైట్ ఏజ్ అయామ్ .. నీకు ఏం తక్కువయిందని చెప్పు ఇలా భయపడుతూ బ్రతకటానికి... శారాకి ఆ మాత్రం బుద్ధి చెప్పలేవా;. నువ్వు కసరుకోని కాస్త గట్టిగా చెప్తే ఎందుకు వినదు... ఆడది ఏ దేశానికి చెందినా కట్టుకున్నవాడి అదుపాజ్ఞలు కరువైతే మిడిసిపడుతుంది, మతిమీరి ప్రవర్తిస్తుంది... ఎదురు తిరిగితె ఏమీ చెయ్యలేదు ఏ ఆడదీ... చూడు సంతోష్... శారా సంగతి నీకంటే నాకు బాగా తెలుసు ... భయభక్తులు లేకుండా పెరిగింది. . అదృష్టం కొద్దీ నీలాంటి అమాయకుడ్ని చేజిక్కించుకుంది.. ఏమాటకామాటే చెప్పకోవాలి... నువ్వు నాకు... శారా రోజర్‌కీ దక్కాల్సిందనుకో పొరపాటున ఆ జీసస్ తప్పుత్రోవల్ని పంపించాడు మీ యిద్దర్నీ'' చిలిపిగా నవ్వింది

కల్మషంలేని ఆ కోమలాంగి కళ్ళల్లో ఏవో తెలిసీ తెలియని కోరికలు చిందులు త్రొక్కాయి కాని ఆ భారతీయుడికి మాత్రం ఆ తియ్యని చూపుల్లో మెరుపులు నీలాకాశంలో మిలమిలలాడే తారలే అయ్యాయి. వాటిలో అర్ధాలు అవగాహన చేసుకోటానికి అవకాశం చిక్కలేదు సంతోష్‌కి. ఆ క్షణం అతి సందడిగా వున్న ఆ స్టోర్‌లో, కొంత వేదనతోపాటు స్టోర్‌లో దొరలు దొరసానులు తమనే గమనిస్తున్నారేమో అన్న తలంపు రాగానే ఏదో తెలియని గుబులు కలిగింది అతగాడి గుండెల్లో

''యింతకీ శారా యిప్పుడు మామూలు మనిషి అయినట్లేనా లేకపోతే యింకా అలాగే పెంకిగా ప్రవర్తిస్తోందా'' అడిగింది హెలీనా ఆప్యాయంగా.

''నో నో.. షి ఈజ్ ఎ రియల్ నైస్ గర్ల్... శారా అంటే నాకు ఎంత యిష్టమో నీకు తెలుసుగా'' చిన్నగా నవ్వి సర్దిపుచ్చుకున్నాడు సంతోష్.

''ఓ...వెల్... అయ్ మస్ట్ గో నౌ.. ఫ్రండ్స్ వెయిట్ చేస్తున్నారు బయట...'' అంది హెలీనా మూతి ముడుచుకున్నా మురిపంగా నవ్వుతూ.

''ఆర్ యు ష్యూర్... అయ్ కెన్ గ్వివ్ యు ఎ లిఫ్ట్ యిఫ్ యు వాంట్.''

''నో థేంక్యూ...శారాతో చెప్పు సాయంత్రం వీలు చూసుకుని ఫోన్ చేస్తానని'' అంది అక్కడ నుంచి కదిలే ప్రయత్నంచేస్తూ.

''శారా యిప్పుడు యింట్లో వుండటం లేదుగా .. ''అన్నాడు సంతోష్ తగ్గు స్వరంతో చటుక్కున ఆగి — ''ఎక్కడికి వెళ్ళింది'' అని అడిగింది కుతూహలంగా చూస్తూ.


''ఏమో తెలీదు... మూడు రోజులనుంచి యింటికి రావటం లేదు మరి. .'' సంతోష్ చూపుల్లో విచారం వ్యక్తమయ్యింది.

''వాట్ ఎ సర్‌ప్రైజ్... ఒక వేళ సిస్టర్ దగ్గరకి వెళ్ళిందేమో'' అంది హెలీనా.

''నేనూ ముందు అలాగే అనుకున్నాను.. కాని వెంటనే ఫోన్‌చేస్తే అక్కడికి రాలేదని చెప్పింది...'' అన్నాడు సంతోష్ బాధతో బొంగురుపోయిన కంఠాన్ని మెల్లగా సవరించుకుంటూ.

''మై గుడ్‌నెస్ .. యింకెక్కడికి వెళ్తుందబ్బా... ఎనీ వే .. టెల్ మి వెన్ షి కమ్స్ బేక్ అయ్ విల్ టాక్ టు హెర్ ..'' అంటూ అనురాగపూర్వకంగా అతడి చేయి అందుకుని నెమ్మదిగా నిమిరి, సుకుమార సౌందర్యం చెదిరిచిందేలా వయ్యారంగా నడించిది, కళ్ళల్లో కదలాడ్తోన్న కుతూహలాన్ని, కనువిందుచేసే ఓ చిరునవ్వుతో కప్పిపుచ్చుకుని ''బై బై''చెప్తూ

ఆ చివరి చూపుల్లో తొణికిసలాడిన తేలిక తనాన్ని మాత్రంతట్టుకోలేకపోయాడు సంతోష్



అతగాడి మనసు వుద్రేకంతో, వుక్రోషంతో ఎడారిలో అడ్డులేని సూర్యుడిలా మండిపోయింది?

* * *

మరో వారం రోజులు తిరగకుండానే ఓ చిత్రమైన సమస్యలో చిక్కుకోవలసి వచ్చింది సంతోష్.

అతడు హాస్పిటల్‌లో డ్యూటీలో వున్నప్పుడు యింటికివచ్చి, విలువైన తన బట్టలు, బంగారపు వస్తువులు అన్నీ సర్దుకుని చప్పుడు కాకుండా యిల్లు వదిలి పోయింది శారా. ముఖం తుడుపుకి 'నీతో నాకు యింక పొత్తు కుదరదు కాబట్టి మనిద్దరం కలిసి వుండాలనుకోటం కానిపని... కాదని ప్రయత్నిస్తే ఎవరికీ సుఖశాంతులు వుండవు... అందుచేత ఈ కాపురం ఈ జన్మకి సరి — ఎవరి దారి వారు చూసుకోటం మంచిదేమో ? ' అంటూ ఓ చిరులేఖ రాసి, భర్తకి కనిపించేలా బార్ యూనిట్ మీద సగం త్రాగిన విస్కీ సీసాని బరువుగా పెట్టి పోయింది ఆ యిల్లాలు శాశ్వతంగా సంతోష్‌కి స్వస్తి చెప్తూ.

ఆ వుత్తరం చూసుకుని గొల్లుమని ఏడ్చాడు పసిబిడ్డలా.

అంత అయోమయంలో ఏంచేయాలో తోచక, అర్ధరాత్రి అయ్యిందన్న విషయం కూడా పట్టించుకోకుండా రోజర్‌కి ఫోన్ చేశాడు పిచ్చిగా.

రోజర్, హేలీనా వున్నపళంగా బయలుదేరి వచ్చారు, చెప్పుకోదగ్గ ఆప్తులు, ఆత్మీయులు లేని ఆ స్నేహితుడ్ని ఓదార్చి తెప్పరిల్లచేయటానికి.

"సంతోష్ నువ్వు యిలా చంటిపిల్లవాడిలా కంటతడి పెట్టటం నాకేమీ నచ్చలేదు సుమా... కమాన్ పుల్ యువర్ సెల్ఫ్ టు గెదర్... నిన్ను వదిలిపోయిన ఆ వగలాడి కోసమా యింత విలపించేది.. ఛ...ఛ... యిదేమీ బాగుండలేదు. నీకు గుర్తుందో లేదో కాని చాలాసార్లు చెప్పాను మరి. శారా నీకు ఏమాత్రం తగదని... ఎలాగో నిన్ను వలలో వేసుకుని తన యింటివాడ్ని చేసుకుందిగాని నిన్ను పొందే అర్హత మాత్రం ఆమెకి ఏమాత్రం లేదని నా అభిప్రాయం... కావాలంటే రోజర్‌ని అడుగు. వాట్ డియర్... డోంట్ యు ఎగ్రీ." అంటూ భర్తవైపు చూసింది హేలీనా కళ్ళతో చిన్నగా సైగచేస్తూ.

"అఫ్‌కోర్స్. అఫ్‌కోర్స్" అంటూ మాట తప్పించి — "జరిగిందేదో జరిగిపోయింది కాని నువ్వు యిలా వర్రీ అయ్యి లాభంలేదు సంతోష్.. కమాన్ కంట్రోల్ యువర్ సెల్ఫ్." అన్నాడు రోజర్ అనునయంగా చూస్తూ.

"మీకు తెలుసుగా శారా అంటే నాకు పంచ ప్రాణాలని. హౌ కెన్ అయ్ లివ్ వితౌట్ హెర్" దుఃఖం దాచుకోలేక చేతుల్లో ముఖం దాచుకున్నాడు.

వరమివ్వని వయ్యారిభామ

వెక్కి వెక్కి ఏడుస్తున్న సంతోష్ దగ్గరకి వెళ్ళి లాలనగా తల నిమిరింది ఆ అందాల దొరసాని, వూరట కలిగిస్తూ.

రోజర్ కళ్ళల్లో రవ్వంత రోషం పుట్టుకు వచ్చింది — "కమాన్ డోంట్ బి సిల్లీ..." అన్నాడు యిరువురినీ ముచ్చటగా మందలిస్తూ.

అయినా ఆ అభాగ్యుడ్ని విడిచిపెట్టి ప్రక్కకు జరగలేకపోయింది ఆశ్రితవత్సలి హేలీనా. సౌమ్యమైన చూపులతో భర్తని శాంతింపజేసి తల్లడిల్లిపోతోన్న ఆ చిన్నవాడిని తలదాచుకోనిచ్చింది తన మెత్తని వులెన్ కోటులో.

కంటికి నచ్చకపోయినా భార్య తీసుకున్న చొరవని కొట్టిపారేయలేకపోయాడు రోజర్. కట్టుకున్న కోమలాంగి కళ్ళ ఎదుటే మరో మగాడ్ని పొదివి పట్టుకుని బుజ్జగిస్తుంటే ఏ మగాడి మనసు కుట్టదు' అమాయనే విషం విలువెల్లా వింపుతూ ?

అయినా ఓర్చుకోగలిగాడంటే రోజర్ ఎంత వుత్తముడో, భార్యని ఎంత బాగా అర్థం చేసుకున్నాడో విడమర్చి వేరే చెప్పాల్సిన పని లేదేమో ??

నిన్న - నేడు

వర్గ సిద్ధాంతంచేత ప్రభావితంకాని
నిన్నకు గుండెలేదు
నేటికీ దాన్నే రోకటి పాటపాడే
యువతకు బుర్రలేదు
— **కప్పగంతుల మల్లికార్జునరావు.**

* * *

కాలం చాలా ప్రయోగాలు చేస్తుంది. గాయాలు మాన్పిస్తుంది గాలివానలు వెలిసింప చేస్తుంది వెలుగుని వెలికి తీసుకొస్తుంది. చీకటిని చీల్చి పారేస్తుంది. క్రమం తప్పకుండా మళ్ళీ వాటినే కల్పిస్తుంటుంది. సంతోష్ విషయంలో కూడా ఏమీ పక్షపాతం చూపించలేదు కాలచక్రం, తెల్లవాళ్ళు సృష్టించుకున్న తమ పరభేదంలా. గుండె లోతుల్లో ఏర్పడ్డ అపురూపమైన గాయాన్ని పూర్తిగా మాన్పించలేకపోయినా మనిషిని మాత్రం బాగా కోలుకునేటట్లు చేసింది ఆ మూడు వారాల కాలచక్రం, రకరకాల దొరల సానుభూతితో రంగులరాట్నం వేయిస్తూ.

శారాని శాశ్వతంగా మర్చిపోలేకపోయినా తలచుకుని తలచుకుని తల్లడిల్లటం మాత్రం తగ్గించాడు సంతోష్..

ఏదో వివరించలేని వుదాసీనత చోటు చేసుకుంది అతడి ఎదలో

ఆఖరికి ఒకరోజు రోజర్ దగ్గరకి వచ్చి భుజం తట్టి ధైర్యం చెప్పాడు.

"ఇలా ఎన్నాళ్ళు చెప్పు... చీర్ అప్ మై ఫ్రెండ్... దిసీజ్ నాట్ ది ఎండ్ ఆఫ్ ది వరల్డ్... ఈ ప్రపంచంలో నీ కోసం నువ్వే బ్రతకాలి... నీ కోసం ఎవ్వరూ బ్రతకరు... ఎవరో నీ కోసం బ్రతుకుతున్నారనుకోటం పెద్ద పొరపాటు... శారాకు యింకా నీ మీద ప్రేమ పొంగి పొర్లిపోతుందనుకుంటున్నావా ... కమాన్ సంతోష్... ప్లీజ్ కమ్ టు యువర్ సెన్సెస్... అండ్ బిహేవ్ లైక్ ఎ గ్రోన్ అప్ మేన్ ..."

మరో వారానికి బాగా తెప్పరిల్లాడు సంతోష్. ఎప్పటిలా హాస్పిటల్‌కి వెళ్తున్నాడు హుషారుగా పని చేస్తున్నాడు.

ఒకరోజు వుదయం వార్డు నుంచి తన కన్సల్టేషన్ రూమ్‌కి వెళ్తుంటే రోజర్ ఎదురయ్యాడు.

"హౌ ఆర్ యు టుడే" అంటూ పలకరించాడు రోజర్ కెయిన్ కరచాలనం చేస్తూ.

"ఫైన్... జస్ట్... ఫైన్" అంటూ ఎవరో తరుముకు వస్తున్నట్లు తొందరపడుతూ జవాబు చెప్పి—

"లిసన్... కెన్ యు స్పేర్ ఎ కపుల్ ఆఫ్ మినిట్స్... ప్లీజ్" అని అడిగాడు సంతోష్ జాలిగా చూస్తూ.

"ష్యూర్... దానికి కూడా అంత ఆలోచన ఎందుకు... కమాన్ లెట్ అజ్ గో" అంటూ చలాకీగా భుజం తట్టి సంతోష్‌ని అనుసరించాడు రోజర్.

"ప్లీజ్ సిట్ డౌన్ ..."

"యిట్స్ ఆల్ రైట్ సంతోష్ ..." అంటూ టేబిల్ అంచుమీద కూర్చుని సిగరెట్ తీసి ముట్టించాడు రోజర్ స్నేహితుడి స్వీయ చరిత్ర వింటానికి సంసిద్ధమవుతూ.

చంచలమైన చూపులతో చెప్పలేక అవస్థ పడ్తోన్న సంతోష్ వాలకం చూశాక తనే ఇంగించి కథని కదలించటం మంచిదనిపించింది రోజర్‌కి.

"వెల్ మై ఫ్రెండ్... టెల్ మి... వాట్ కెన్ అయ్ డు ఫర్ యు... సిగరెట్" అంటూ మరొకటి తీసి సంతోష్‌కి అందించాడు.


తలవూపి త్రిప్పికొట్టి ఆఫర్ చేసినందుకు కనీసం థేంక్స్ అయినా చెప్పకుండా, ఆవేశంగా వుపన్యసించటం మొదలుపెట్టాడు'

"ఈ హాస్పిటల్‌లో పనిచేయాటంటే నాకు చాలా కష్టంగా వుంది మరి..."


"వై... వాట్ ఈజ్ ది మేటర్.."

"మీకు తెలీందేముంది.. అందరు నా గురించే మాట్లాడుకుంటున్నారు చాటు మాటుగా... శారాకి నాకూ వచ్చిన గొడవంతా అందరికీ తెలిసిపోయినట్లుంది మరి... అయ్ కాంట్ బేర్ దిస్ యిన్సల్ట్ ఎనీ లాంగర్ మై ఫ్రెండ్..." అన్నాడు సంతోష్ ఆందోళనగా.

"కమాన్ సంతోష్... డోంట్ బి ఎ



ఇవేమన పద్యాలు



చీమ కుట్టెనేని చివుకనిపించును
చీమయెంత దాని జీవమెంత
చీమవంటి గురువి సృష్టిలో నెఱుఁగురా
విశ్వదాభిరామ వినుర వేమ.

పూల్ ఎవరో ఏదో అనుకుంటున్నారని వూహించుకుని బాధపడ్డావేంటి.. నీకేమైనా పిచ్చా. చూడు బ్రదర్ యింగ్లాండ్‌లో పుట్టి పెరిగావేకాని యింగ్లీష్ వాళ్ళ మనస్తత్వాలు మాత్రం మచ్చుకైనా అర్థంచేసుకోలేదు నువ్వు లెట్ మి టెల్ యు సమ్ థింగ్ మనిషికి అన్నింటికంటే ముఖ్యంగా కావలసింది ఏమిటో

వరమివ్వని వయ్యారిభామ

తెలుసా ఆత్మ విశ్వాసం దట్స్‌రైట్ మనోబలంలేని మనిషి మంచుముక్క కంటే బలహీనుడు కరిగి కారిపోటానికి మండు టెండలు అక్కర్లేదు మరి అలాంటి మనిషికి. వేడి నిట్టూర్పు ఒకటి చాలు నీళ్ళు కార్చటానికి డోంట్ యు ఎగ్రీ...'' రసవత్తరమైన వేదాంతంతో మిత్రుడి మనసు రంజింప చేయటానికి ప్రయత్నించాడు రోజర్

సంతోష్ మాత్రం సందిగ్ధావస్థలోంచి తేరుకోలేక మౌన దేవతకి మొక్కుకున్నాడు ''డిసీజ్ ట్రూ మై ఫ్రెండ్ లెట్ మి టెల్ యు సమ్ థింగ్ ఎల్స్'' మళ్ళీ మొదలు పెట్టాడు రోజర్, ఓ రెండు గుక్కలు సిగరెట్ పొగతో గుక్కతిప్పుకుని —

''మండుటెండల్లో చిక్కుకున్న మనిషి వేడికి తట్టుకోలేకపోయినా— నిలువ నీడ దొరక్క పోయినా బ్రతకటం నేర్చుకుంటాడేకాని మంచు వానకోసం ఎపుడూ ఎదురు చూడడు. మంచులో తడిచిన మనిషి మంట వేసుకుని చలి కాగాలను కోటంలో తప్పులేదుకాని . బట్టబయలుగా నిలబడి కనిపించని సూర్యుడ్ని వేడి పుట్టించమని కోరటం శుద్ధ వెర్రితనం కాదంటావా చెప్పు . రియల్లీ... మనిషి ఏ దేశానికి చెందినా, మనసు ఏ మతం పుచ్చుకున్నా, శరీరం ఏ రంగు రుద్దుకున్నా మనిషి గుర్తుంచుకోవల్సింది మాత్రం ఒకటి వుంది... ఏ ఎండకి ఆ గొడుగు పట్టటం. యునో అయ్ మీన్ డోంట్ యు?... అందుకే చెప్తున్నాను. తప్పుచేసినా తప్పటడుగు వేసినా తెలివిగా మసలటం నేర్చుకోవాలని. . ఆ మనోబలమే వుంటే బ్రిటిష్ రాజ్‌లా ప్రపంచంలో ఎక్కడైనా చలామణి అవ్వొచ్చు... సారీ... నీకు బేడ్ యింప్రెషన్ యివ్వాలనికాదు ఈ ప్రసంగమంతా . యిది అసలైన సిసలైన నిజం ఆ మనో ధైర్యంతోనే యిప్పటికీ యింగ్లీషు దొరలు ఎక్కడైనా ఎడ్జస్ట్ అయిపోతున్నారు కాదంటావా చెప్పు...''

వుపన్యాసమంతా విని వాడిగా నిట్టూర్చాడు సంతోష్

''అయినా సరే నేను యిక్కడ వుండలేను'' అన్నాడు దృఢంగా దిగుడు బావిలాంటి లోతైన కళ్ళల్లో దిగులు నింపుకుంటూ

''ఆల్‌రైట్ ఎక్కడికి వెళ్దామనుకుంటున్నావు. .''

''కేంబ్రిడ్జ్‌లో కెజాయాల్టీ కన్సల్టెంట్ వేకన్సీ ఒకటి వచ్చింది బి.ఎమ్. జె.లో. అప్లయ్ చేశాను.''

''ఫెయిర్ ఎనాఫ్ నువ్వు ఆ నిర్ణయానికి వచ్చాక నేను ఏం చెప్పి ఏం లాభం .. బట్ అయ్ కెన్ టెల్ యు దిస్ మచ్.. గుండె ధైర్యం తెచ్చుకో రాటుకీ పోటుకీ తట్టుకో. ఓకె ఆల్ ది బెస్ట్...'' అంటూ కరచాలనం చేసి వెన్నుతట్టాడు రోజర్ ఆప్యాయంగా చూస్తూ

సంతోష్ కళ్ళు చెమర్చాయి ఎనలేని అనుభూతితో! ఏదో తెలియని సంతోషంతో!

[ముగింపు పై వారం]

వారఫలం

28-10-1983 శుక్రవారం మొదలు 3-11-1983 గురువారం వరకు

♈ మేషం. కృషి రాణించుటకు అనుకూల వారం. శుభ వార్తా శ్రవణానికి అనుకూలంగలదు. వస్తువు లేమయినా ప్రయాణాల్లో పోగొట్టు కొంటారేమో! అవసరాలకు తగినంత ద్రవ్యం అంది ప్రోత్సాహం కనిపిస్తుంది స్త్రీలకు సుఖ శాంతులు, ఉద్యోగంలో పెంపు చేకూరుతుంది

♉ వృషభం విలాస యాత్రలకో, దేవతోత్సవాలకో ప్రయాణం చేయగలుగుతారు. కొందరకు వ్యాపార విస్తరణకు, గృహ నిర్మాణానికి అవకాశం గలవారం యత్న కార్యంలో అనుకూలత చేకూర గలదు వాహనం కొనుగోలు చేయు కార్యక్రమం సాఫీగా సాగి పోతుంది. స్త్రీలకు. అతిథి ఆదరణం, వస్తు సేకరణకు అవకాశం గల వారం

♊ మిథునం. ఒకానొక గృహ సంబంధ వ్యవహారం సుకరంగా పరిష్కరింప గలరు. ఇతరుల చేత చిక్కిన ధనం అంత తొందరగా చేతికి అందదని గ్రహించండి మీ పై అనురాగం చూపినట్లేచూపి, కొందరు డబ్బు గుంజాలని ప్రయత్నం చేస్తారు. స్త్రీలకు సుఖ శాంతులకు, ఉద్యోగ వృత్తులందు అభివృద్ధి కి లోపం లేదు.

♋ కర్కాటకం. అభివృద్ధి కార్యక్రమం సులువుగా కొనసాగుతుంది. మాటకు విలువ పెరుగుతుంది శుభ కార్యానుకూలత, అధిక ధనాదాయానికి లోపం లేదు. మీకు గ్రామంలో, వ్యవహార పరిష్కారంలో పెద్దరికం అమరుతుంది కొందరకు గ్రామాంతరం పోయే అవకాశమున్నది. స్త్రీలకు అంతటా అనుకూలమే

♌ సింహం దాయాదుల వలన గాని, కాని వారి మూలాన గాని యిబ్బందులు ఏవయినా ఏర్పడ వచ్చు సాటివారి పోటీ హెచ్చే అవకాశమున్నది స్త్రీల మూలాన మన శ్శాంతి లోపించే మార్గ మున్నది చాలమంది విషయంలో ప్రయాణాలు చెప్పదగిన వారమే. స్త్రీలకు సుఖభోగ భాగ్యాలకు కొరత లేదు ఆదాయ వృద్ధి చెప్పదగిన వారం చేసిన ఉద్యోగయత్నం సఫలమే

♍ కన్య మీతో తగాదాలకు, యిబ్బంది పరచుటకు కొందరు యత్నిస్తారు. వ్యవహార రీత్యా మీకు సుగుణం కనిపిస్తుంది సగంలో ఆపిన వ్యవహారాలు, నిర్మాణ కార్య క్రమం సానుకూలం కాగలదు. రాజకీయంగా మీకు చికాకు సంభవం. వృత్తి లో పెంపు, ధనలబ్ధి, చెప్పదగిన అంశాలు స్త్రీలకు కళా సాహితీ రంగాలలో సదవకాశాలు లభిస్తాయి ఆకాశవాణి 'దూరదర్శిని లాంటి సంస్థలలో కొందరకు ఉద్యోగం లభించవచ్చు గ్రహించి, శ్రమించండి

♎ తుల ధనలబ్ధికి, అధికార వృద్ధికి, గౌరవం పెంపుకు, రాజకీయంగా మేలు జరుగుటకు యిది సుకరమైన వారం ఆలోచనలు ఫలించే అవకాశం, శుభ కార్యాలోచనలు ఫలించుటకు, విలువ గల వస్తువులు కొనుటకు అనుకూలం, స్త్రీలకు నగల సేకరణ, ఉద్యోగంలో మార్పు సాధించుటకు అవకాశ మున్నది

♏ వృశ్చికం. ధర్మసంస్థలందు మీరు పని చేసేలాగైతే మేలు పొంద నున్నారు దైవకార్యానుకూలతకు అవకాశమున్నది ఉత్సాహ జనకమైనవారం సగంలో ఆపి, ముగించని గృహ సంబంధ వ్యవహారాలు పరిష్కారమయ్యే వారం స్త్రీలకు ఉద్యోగంలో మార్పులు ఆసిస్తున్నారుగా! అవి నెరవేరే సమయంగా గుర్తించి యత్నించండి.

♐ ధనుస్సు: సులువుగా ఒకానొక కార్యాన్ని సాధించు కొంటారు రాజకీయంగా మేలు పొందనున్నారు. వాహనం సమకూర్చుకో గలుగుతారు వ్యవహారం ఏదైనా ధన సంబంధమయిన పరిష్కారమవుతుంది వృత్తిలో పెంపు సమకూడుతుంది చిరకాల వాంఛ నెరవేరుతుంది స్త్రీలకు వృత్తి ఉద్యోగాలందు పెంపు, నటనా సామర్థ్యం గలవారికి సదవకాశాలు లభించనున్నాయి గమనించండి

♑ మకరం ఇతరుల దగ్గర డబ్బు సాధించదలచారుగా! ఆ ప్రయత్నాలు సుకరంగా నెరవేరుతాయి అప్పులు వసూలు కావలసిన వి ఉన్నాయిగా! శ్రమించితేనేగాని వసూలు కావటం కష్టం. మీరు చేసే వ్యాపారంలో కించిత్తు ఒడి దుడుకులు ప్రాప్తించవచ్చు. స్త్రీలకు ఇటీవల చేసిన ఉద్యోగ మార్పు యత్నం సానుకూలమే దూరాన్నుండి బంధువులు రానున్నారు.

♒ కుంభం: మీ సామర్థ్యం పలువుర చేత ప్రశంసింప బడుతుంది. ఉద్యోగం కొరకు చేసిన యత్నం ఫలవంతం కాగలదు. ఉత్తరాల మూలంగా అనేకవిషయాలు తెలిసి కొంటారు. ధనసంబంధమైన చిక్కులు వివృత్తి కాగలవు స్త్రీలకు నూతనాంశాలు తెలిసి కొనే మార్గం, ధనాదాయం గల వారం.

♓ మీనం: అవసరాలకు కావలసిన ధనాన్ని గూర్చి బాగా తాపత్రయ పడుతారు పోయిన వస్తువులు భోగట్టా తెలిసికొంటారు గృహ సంబంధమైన యిబ్బందులు తొలగిపోతాయి అందు వలన శుభకార్యాచరణ సులువవుతుంది స్త్రీలకు కళా సాహితీ రంగాలలో ప్రసిద్ధి ఏర్పడుతుంది ఉద్యోగ యత్న ముందేసానుకూలమే

— విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి

వ్యక్తిగతం



అమెరికాసంయుక్త రాష్ట్రాలలో 'మిస్ అమెరికా' గా అందాల పోటీలో గెలిచిన వానెస్సా విలియమ్స్ వానెస్సా నీగ్రో వనిత శ్వేతజాతి ఆధిక్యం కల ఈ దేశంలో అందాల రాణిగా గెలిచిన మొదటి నల్లజాతి అమ్మాయి



ఇతని పేరు కూడా రాబర్ట్ కెన్నెడీయే వయస్సు 29 జాన్ ఎఫ్. కెన్నెడీ సోదరుడు రాబర్ట్ కెన్నెడీ కొడుకు ఈ మధ్యనే అతను ప్రయాణం చేస్తూ పోలీసువారి తనిఖీకి గురి అయ్యాడు అతని సంచులలో హెరాయిన్ అనే అపాయికరమయిన మత్తు మందు దొరికింది రెండేళ్ల జెయిలు, 2000 డాలరుల జరిమానా దండన పడింది రాబర్ట్ కెన్నెడీకి.



గారీ కోల్‌మాన్‌కి 15 ఏళ్లు మాత్రమే ఇతని ఎత్తు కూడా 4 అడుగుల 2 అంగుళాలే అయినా ఈ అమెరికా నీగ్రో బాలుడు టెలివిషన్ నటుడుగా బాగా ప్రసిద్ధుడయ్యాడు చిత్రంలో మేకప్ ఆయనవేసే ఒక వేషాన్నిబట్టి రూపొందింది

సీరియల్



జీవనమురళి

కొండముది శ్రీరామచంద్రమూర్తి

(గత సంచిక తరువాయి)

ఉంగరాల పెళ్ళికొడుకు తనతో వచ్చిన మనుష్యులతో అన్నాడు — ''చూస్తారేం, నా పెళ్ళాన్ని రెక్కలు విరిచి కట్టి బయటకు తీసుకురండి !'' పెంటయ్య కూడా అల్లాగే చేయమని తలూపాడు జబర్దస్తీకి పనికివచ్చే ఆ మనుషులు ముందుకు వచ్చి జీవన వొంటిమీద చెయ్యి వేయబోయారు జీవన వెనకడుగు వేసి పరమేశ్వరం వెనకా, మురళీకృష్ణ వెనకా దాక్కుంది, ''ఉహూ, నేరాను, నన్ను తీసుకు వెళ్ళే అధికారం మీకు లేదు'' అంటూ అరుస్తూ. ఈ గొడవకు మిగిలిన ఇళ్ళల్లోవాళ్ళ కూడా అక్కడ చేరారు. అనేకమంది ఆడవాళ్ళూ మగవాళ్ళూ ఆసక్తిగా ఆదృశ్యాన్ని పరికిస్తున్నారు.

''ఆమెను తీసుకు వెళ్ళటానికి వీల్లేదు !'' అంటూ అడ్డుకున్నాడు మురళీకృష్ణ జీవన కన్నీరు, ఆమె దైన్యం, ఆమె బంధువుల అఘాయిత్యపు ధోరణి, ఆమెమీద అంతవరకూ అతని లోలోపల పెరిగిన అనురాగాన్ని బహిర్గతం చేసింది.

''ఎందుకు తీసుకువెళ్ళటానికి వీల్లేదూ?'' వచ్చిన నలుగురూ ఒకేసారి అరిచారు.

''ఎందుకంటే ఆమె మేజరు కనుక !' మురళీకృష్ణ దృఢంగా అన్నాడు

''ఆమె మేజరు కాదు !'' పెంటయ్య ముందుకు వచ్చాడు ''నేను ఆమె తండ్రిని చెబుతున్నాను, నా మాటే నిజం !''

''అయితే అది మరో నేరం అవుతుంది. ఇప్పటివరకూ ఒక నేరమే చేశారనుకుంటున్నాను, ఆడపిల్లను డబ్బుకు అమ్ముకొన్నారని. ఇప్పుడు వయసురాని ఓ మైనర్ బాలికను పెళ్ళికూతుర్ని చేయడం కూడా మరో నేరం అవుతుంది. మీ అమ్మాయిని మీరు తీసుకుపొండి, నేను పోలీసు స్టేషనుకు వెళుతున్నాను.''

మురళీకృష్ణ మాటలు వినగానే పందుల పెంటయ్య ధైర్యమంతా కరిగిపోయింది.

''పోలీసులూ, కంప్లెయింట్లూ, స్టేషను చుట్టూ తిరగడాలూ ఎందుకులెండి బాబూ ?— మా అమ్మాయిని మా వెంట పంపండి, చాలు ! దాన్ని దాని అత్తవారింటికి తోలేస్తాను నాకూ అప్పుల బాధ తప్పుతుంది.''

''అట్లా చెయ్యటానికి నేను ఒప్పుకోను'' మురళీకృష్ణ మొండిగా అన్నాడు.

జీవన పిన్ని గోలుగోలున ఏడవడం మొదలు పెట్టింది ముక్కు చీదుకుంటూ, శాపనార్థాలు పెట్టసాగింది ''నువ్వెవడవయ్యా నా కూతుర్ని అట్టేపెట్టేసుకోడానికి ? నీ ఇంట పీనుగెళ్ళ దానికి తాళి కట్టదలచిన మగడున్నాడు కన్న తండ్రున్నాడు కడుపులో పెట్టుకునే నేనున్నాను మా అందర్నీ కాదని నీతో వుండటానికి అదేమన్నా నీ వుంపుడుకత్తె కాదుగదా? లేకపోతే తాళికట్టావా? నీలాంటివాళ్ళసంగతి నాకు తెలీదూ? వాడుకున్నంత కాలం వాడుకుంటారు ఆ తర్వాత పుల్లిస్తరాకులా అవతల పారేస్తారు పైగా మీరెవరయ్యా ?— పెద్దింటివాళ్ళు మేం ఎవరం ? కులం లేనోళ్లం మా ఇంటి ఆడ కూతురిమీద తమరికింత శ్రద్ధేటి ? పనిమనిషి కుదిరిందనా? పక్కలోకి వెచ్చగా వుంటుందనా?''

అంత అసహ్యంగా ఆవిడ మాట్లాడడం విని కొందరు నోళ్ళు నొక్కుకున్నారు మరి కొందరు చెవులు కొరుక్కున్నారు మురళీకృష్ణకు అసహ్యంతో, కోపంతో మతిబోయినంత పనైంది ''ఏవిటి, ఏవిటి మీరంటున్నది ?'' అన్నాడు ఆవేశంతో

''అవును బాబూ, ఏమీ లేకపోతే మా పిల్ల మీద తమకింత ఆదరమేల ?'' అని అడిగాడు పెంటయ్య వ్యంగ్యంగా

''జీవన అంటే నా కిష్టం !''

''ఉత్తుత్తి ఇష్టమేనా ? పెళ్ళి చేసుకునే ఇష్టమా ?''

''పెళ్ళి చేసుకుంటాను !'' మురళీకృష్ణ స్పష్టంగా, నిశ్చయ కంఠంతో అన్నాడు

ఆ మాట విన్న పరమేశ్వరం ఉలిక్కి పడ్డాడు వర్ధనమ్మ నోరు తెరిచింది జీవన భారం తీరినట్టు నిట్టూర్చింది

''పెళ్ళే చేసుకుంటారో, ఉంచుకుంటారో, తైతెక్కలాడ్తారో నా కనవసరం నా అయిదు వేలూ నా కియ్యండి లేకుంటే ఆ పిల్ల నొగ్గీసేండి అంతే !'' మరోసారి రెట్టించాడు బట్టతల పెళ్ళికొడుకు

''ఇప్పుడు నాదగ్గరలేవు ఉన్నప్పుడిస్తాను!'' మురళీకృష్ణ పెంకిగా అన్నాడు.

ఆ మాట విన్న పెళ్ళికొడుకు తాలూకు వస్తాదులు పకపక నవ్వారు పెళ్ళికొడుకు వికటంగా అన్నాడు — ''అంతదాకా ఆ అమ్మాయిని నా దగ్గర వుంచుకుంటానుతే! నాడబ్బిచ్చినపుడు, ఆ పిల్ల మళ్ళీ నీ దగ్గరకు వచ్చేస్తుంది సరేనా?''

అతను జీవన చెయ్యి పట్టుకుని దగ్గరకు లాక్కోబోయినాడు జీవన మౌనంగా ఏడవడం మొదలెట్టింది అంతమందిలో జీవనకు జరుగుతున్న అవమానాన్ని, డబ్బు పేరు రావడంతో తన కన్నబిడ్డ మౌనం వహించటాన్ని పరమేశ్వరం చూచాడు సహించలేకపోయాడు గబగబా లోపలకు వెళ్ళి అయిదువేల రూపాయల కట్ట తీసుకువచ్చి వాళ్ళముందు పడేశాడు ''ఇదిగో

జరిగిన కథ — 12 : మురళీకృష్ణ జీవనకు పుట్టినరోజు కానుకగా రాధకృష్ణ బొమ్మ ఇస్తాడు. ఇంద్రసేన్ పుట్టినరోజు సందర్భంలో అతను ప్రారంభించబోతున్న అభాగ్యుల కళాలయంకు విరాళంగా జీవన ఇంద్రసేన్ ఇచ్చిన ఉంగరాన్ని తిరిగిఅతనికి ఇచ్చేస్తుంది పాటల మహాలక్ష్మితో కలసి పాట పాడుతూ జీవన, మురళీకృష్ణ తనకు హితబోధ చేయడం విని మండి పడతాడు ఇంద్రసేన్ పేరంటానికి వచ్చిన నాగలింగం భార్య జీవన పుట్టుపూర్వోత్తరాలు అక్కడి వారందరికీ వివరిస్తుంది. అందరూ ఆ కార్యక్రమం పూర్తవకుండానే వెళ్లిపోతారు మురళీకృష్ణ వర్ధనమ్మను శాంత వచనాలతో సమాధాన పరుస్తాడు జీవనను అత్యాచారం చేయబోయిన ఇంద్రసేన్ బారినుండి రక్షిస్తాడు మురళీకృష్ణ

మీరడిగిన డబ్బు తీసుకుపొండి. ఇహ కల్లో అయినాసరే జీవన పేరు మీరు తలవకూడదు. ఇటువైపుగా మీరు రాకూడదు. గెటవుట్ !''

వచ్చినవాళ్ళు ఆ డబ్బు తీసుకున్నారు. తన డబ్బు తనకు రాగానే ఆ ముసలి పెళ్ళికొడుకు ఆగ్రహం చాలావరకు తగ్గిపోయింది. ''ఇహ నాకేం సంబంధంలేదు. నేను పోతున్నా ! ఇష్టంలేని ఆ పెళ్ళికూతురు నా కెందుకూ ? లోకమేం గొడ్డుపోలేదు'' అంటూ తన మనుష్యులను తీసుకుని వెళ్ళిపోయాడు.

''అమ్మా— జీవనమ్మా !''అంటూ పందుల పెంటయ్య ఏదో చెప్పబోయాడు. అతని లావు పాటి భార్య దగ్గరకు వచ్చి లాలించబోయింది.

జీవన వాళ్లను విదలించి కొట్టింది. ''చూడు నాన్నా ! నువ్వు నన్ను ఆ మనిషికి అమ్మేశావు ఆయన దగ్గర్నుండి మురళీకృష్ణ గారు అయిదువేలుపోసి నన్ను కొనుక్కున్నారు. అంచేత నాతో మాట్లాడాలంటే ముందు వీళ్ల పర్మిషన్ తీసుకోవాలి నువ్వు ! పిన్నీ ! — ఇందాకే చెప్పాను కదా, నీ ప్రేమ రుచి నా వీపు మీది వాతలకే తెలుసునని వెళ్ళు, వెళ్ళు, ఇంకా నటించకు గొడవ పెట్టకు. నువ్వు నాకు తల్లివే కాదు, నేన్నీకు కూతుర్ని కాదు. వెళ్ళు'' జీవన లోపల గదిలోకి వెళ్లి తలుపులు వేసేసు కుంది.

''విన్నారు కదా, వెళ్లిరండి !'' పరమేశ్వరం కటువుగా అన్నాడు. ''ఇంటికి వచ్చిన వాళ్లకు భోజనం పెట్టకుండా వెళ్లిపొండి అనడం నాకు బావోలేకపోయినా, మీలాంటి వాళ్ళను ఒక్క క్షణం మరి వుంచినా అది మహాపాపమే అవుతుంది మీ నీడ జీవన మీద పడకూడదు కన్నకూతుర్ని అమ్ముకునే తండ్రి ముఖం చూడకూడదు.''

పందుల పెంటయ్యా, అతని భార్యా విధి లేక, తాము వచ్చినపని మరోలా అయి, కన్నబిడ్డ చేతనే కాదు పొమ్మనిపించుకొని, నీరసంగా ఆ గడప దాటి బయటకు వచ్చేశారు.

వాళ్లను అల్లంత దూరంలో కలుసు కున్నాడు నాగలింగం.

''మీ అల్లుడికి డబ్బిచ్చి పంపేశారటగా మాష్టరూ, వాళ్ల అబ్బాయేనా ? '' అని అడిగాడు ఆత్రంగా.

''ఎవరయ్యా అల్లుడు ? '' పెంటయ్య విసుక్కున్నాడు. ''నా నెత్తిమీది శని దేవత అతగాడు. బాకీ వున్నాను కదా అని నా కన్న కూతుర్నే బలి కోరాడు. వాడా అల్లుడు ?''

పెంటయ్య భార్య తన భర్త వేపు విచిత్రంగా చూసింది. ''సమయానికి వాళ్ళు డబ్బిచ్చారు. జీవన మా అమ్మాయే పొమ్మన్నారు. కాదంటానికి మనం ఎవరం ? బాగా అంది జీవనమ్మ నాకేం బాధగాలేదు. దాని బతుకు బుగ్గి సెయ్‌బోయినాను. నాకీశాస్తి జరగాల్సిందే ! జరిగితే జరిగిందిలేవయ్యా, దేముడు దయా మయుడు. కాబట్టే నా తల్లిని ఆ ఇంటో పడేశాడు హాయిగా ఉంటుంది. వుండనీ చల్లగా పదికాలాలపాటు !''

''ఒక్కసారి మీరు వచ్చి మా దొరవారితో మాట్లాడిపోకూడదూ ?'' నాగలింగం బతిమ లాడుతున్నట్టుగా అడిగాడు.

''ఎవరయ్యా మీ దొరవారు ?— ఉత్తరం రాయించివాయనేనా ? మేం రాం, అయిదువేల బరువు నెత్తిమీదుంది కాబట్టే పరుగెత్తి కొచ్చినాం. బరువు తీరిపోయినాది. ఇంక పై సంగతులు మాకేల ? జీవనమ్మ తన బతుకు తాను బతుకిద్ది. మేమూ పిల్లను ఆరడిపెట్టం ఉసురుపోసుకోం. సుకంగా వుండనీ మా జీవనమ్మను'' అంది పెంటయ్య భార్య జడ్జిమెంట్ చెబుతున్నట్టుగా.

నాగలింగం మాటలు వినకుండా వాళ్ళిద్దరూ రిక్షా ఎక్కి బస్సు స్టాండుకు వెళ్లిపోయారు వాళ్ళు వెళ్ళినవేపే చూస్తూ 'ఖర్మ ఖర్మ' అనుకొని నెత్తి బాదుకున్నాడు నాగలింగం.



కానీ 'ఖర్మ' అనుకోలేదు ఇంద్రసేన్. అతను నెత్తి బాదుకోలేదు. ఓ చుక్క వేసుకున్నాడు చర్చిల్ చుట్ట వెలిగించుకున్నాడు. ఆల్సేషియన్ వెన్ను నిమురుతూ ఆలోచించాడు. అతనికో ఊహ వచ్చింది. అతని వూహ అతనికే ఎంతో నచ్చింది. దానిని నాగలింగానికి వివరిస్తూ "వాళ్ళిద్దరికీ పెళ్ళవుతుందంటావా ?" అని అడిగాడు.

"ఎవరి ఇద్దరికీ నండీ !"

"అదే ఆ లేచొచ్చినదానికీ, ఆ మురళి గాడికీ !"

"చేసుకుంటాననే చెప్పాడండీ ఆ మురళీ కృష్ణుడు !!"

తన మనుషుల్ని చావగొట్టి తన చెవులు మూసిన మురళీకృష్ణ జ్ఞాపకంవచ్చి పళ్ళు పటపట కొరికాడు ఇంద్రసేన్. "చేసుకోనీ, చేసుకోనీ, ఎప్పుడు చేసుకుంటాట్ట ?".

"తెలీదు దొరవారూ !"

"తెలుసుకో నాగలింగం. తెలుసుకొచ్చి నాకు చెప్పు. ఆ ఇంటో జరిగే సంగతులు క్షణ క్షణం నాకు తెలుస్తుండాలి. అండర్‌స్టాండ్ ? ఇక నీ పథకాలు పనిలేదు. అవి పనికిరావు. నా ప్లాను ఏవిటో చూద్దుగానీ రెడీగా వుండు. నీ తోక పట్టుకుని గోదావరీదడంకన్నా, నా బుద్ధిని నేను నమ్ముకోడం మంచిది. అన్నట్టు మాలచ్మి ఎట్లా వుంది ?"

"ఆవిడగారికేమండీ ? తమ పాలనలో పాలకోవాలా వుంది. మిసమిసలాడిపోతోంది."

"ఒకసారి వచ్చి కనబడి పొమ్మనవోయ్ !"

"చెబుతానండి !"

ఇంద్రభవన్‌లో జీవనను గురించి ఒక విధంగా ఆలోచిస్తుంటే, అక్కడ పరమేశ్వరం ఇంట్లో మరోవిధంగా ఆలోచిస్తున్నారు. ముహూర్తాలకోసం పంచాంగం తిరగవేయించాడు మురళీకృష్ణ. అతి దగ్గరలో ఓ ముహూర్తం వుందని స్థిరపరిచేడు శాస్త్రులవారు.

"ఏం బామ్మా — ఏమంటావు ?" అడిగాడు మురళీకృష్ణ.

"చూడు బాబూ, చేసుకునేది నువ్వు ! ఫలితం అనుభవించేది నువ్వు ! ధైర్యం వుంటే చేసేసుకో ! మనవడు పెళ్ళికొడుకు అవుతానంటే సంతోషిస్తుందిరా ఈ బామ్మ !"

తండ్రిని అడిగాడు "ఏం నాన్నా, నువ్వేం అంటావు ?" అని.

"జీవనకన్నా మంచి భార్య నీకు దొరకదురా! గో ఎ హెడ్ !"

"సరేకాని నాన్నా ! అప్పటికప్పుడు ఆ డబ్బు ఎక్కణ్నుంచి తెచ్చావూ ?"

"ఆ కిందటిరోజే స్పెషల్ ఫీజు ఎక్కౌంట్ లోంచి విత్‌డ్రా చేయించానురా ! — స్పోర్ట్సు మీట్‌వస్తున్నది, పిల్లలకు అవీయివీ కొనాలని !

అదిట్లా స్వంతానికి ఉపయోగపడింది."

"త్వరగా ఎడ్జస్ట్ చేసేయ్ నాన్నా ! లేకపోతే ప్రమాదం !"

"నీ పెళ్ళి అయిపోనీ, ఆ తర్వాత ఆలోచిద్దాం !" పెళ్ళికి అంతా సెటిలయినట్లే అనిపిస్తోంది ఇంటికి పెళ్ళికళ వచ్చేసింది.

16

సీతమ్మ పెళ్ళికూతురాయెనే ! అంటూ పిచ్చిహరి నాదస్వరం వాయిస్తున్నాడు. పెళ్ళి మంటపానికి కట్టిన మామిడాకుల తోరణాలు వచ్చినవారికి స్వాగతం చెప్పడానికన్నట్లుగా అటూ యిటూ వూగుతున్నాయి. పందిరిమీద వేసిన పచ్చి తాటాకుల వాసనలు, అగరు పొగలతో కలసి వాతావరణాన్ని ఆహ్లాదపరుస్తున్నాయి చూడ వచ్చిన అమ్మలక్కలు కొత్త చీరలు కట్టుకుని కాళ్ళకు పసుపు రాయించుకొంటున్నారు, మెడకు గంధం పూయించుకుంటున్నారు, నెత్తిన పన్నీరు చల్లించుకొంటున్నారు

'కులం కాని పెళ్ళైనా, శాస్త్రోక్తంగానే చేయిస్తున్నారే పరమేశ్వరం మాష్టారు!" వెనక నుండి ఆహ్వానితుల్లో ఓ నిత్య శంకితుడన్నాడు.

"కులమట కులం ?" ఇంకో ఆయన విసుక్కున్నాడు. "శంతనుడు పెళ్ళి చేసుకున్న మత్స్యగంధిది ఏకులం ? మహర్షి చేసుకున్న అరుంధతిది ఏకులం ? విశ్వామిత్రుడు చెట్ట పట్టిన మేనకది ఏకులం ? కులం కాదయ్యా ప్రధానం— గుణం !!"

అంతరిక్షంలో నిర్మాణ కార్యక్రమాల ఉపగ్రహం !

ఒక కొత్త ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపటానికి జపాను ఒక కొత్త రాకెట్‌ను రూపొందిస్తున్నది. రెండు టన్నుల బరువు గల ఈ ఉపగ్రహాన్నివచ్చే శకంలో అంతరిక్షం లోకి పంపగలరు ఈ రాకెట్ పూర్తిగా ద్రవ ఇంధనంతో పనిచేస్తుంది. దీనిని పూర్తిగా స్వదేశీ విజ్ఞానంతో నిర్మిస్తారు విదేశీ సాంకేతిక విజ్ఞానంపై ఆధారపడకుండా ఉండాలనేది ఈ రాకెట్ నిర్మాణ ఉద్దేశ్యం. దేశంలోని వార్తాప్రసారాల రంగంలో ఈ రాకెట్ చెప్పుకోతగిన అభివృద్ధిని సాధించగలదు. జపాను మరో రిమోట్ కంట్రోలు ఉపగ్రహాన్నికూడా రూపొందిస్తున్నది. ఇది వడ్రంగివలె అంతరిక్షంలో నిర్మాణ కార్యక్రమాలను చేపట్టగలదు.

నిత్యశంకితుడు మళ్ళీ మాట్లాడలేదు.

జీవనను లోపల పెళ్ళికూతురుగా ముస్తాబు చేయిస్తున్నది వర్ధనమ్మ దగ్గరుండి.

"పాపిట బొట్టు సరిగ్గా పెట్టండర్రా ! పక్కకు పడిపోతోందది. బుగ్గమీద నల్లచుక్క ఇంకాస్త పెద్దది పెడితే మీసొమ్ము ఏం పోయిందర్రా, అంత మరీ చిన్నది పెడితే అందు ఏముందీ ? కాళ్ళకు పారాణి పెట్టారు కదా ? ఏదీ అమ్మాయి, ఒక్కసారి నీ చీరకుచ్చెళ్ళు పైకి తీసుకో అమ్మా, నన్ను చూడనీ ! ఆఁ ! బావుందమ్మా — ఇట్లా వుండాలి లక్షణంగా. ఆ కుచ్చెళ్ళు ఇంకా కొంచెం కాళ్ళమీదకు రానీ ! చేతులకు నలుపు రంగు తప్ప మిగిలిన రంగుల్లో గాజులు వొత్తుగా వేసుకో తల్లీ ! గోళ్ళకు నిన్ననే గోరింటాకు పెట్టుకున్నావు కాబట్టి ఇప్పుడు చూడు అవెట్లా మెరుస్తున్నాయో !"

మంటపంలో బ్రాహ్మడు వేదమంత్రాల్ని బిగ్గరగా చదువుతున్నాడు. జీవనకు గౌరీ పూజ అయిపోయింది. మురళీకృష్ణ చక్కగా ధోవతి కట్టుకుని, పైన ఉత్తరీయం వేసుకుని, పెళ్ళి పీటలమీద కూచుని, బ్రాహ్మడు చెప్పినట్టు చేస్తూ జీవన కోసం ఎదురు చూస్తున్నాడు

పరమేశ్వరం అటూ యిటూ హడావిడిగా తిరుగుతూ, చేయవలసినవన్నీ చూసుకుంటూ, వచ్చినవారిని కూర్చోబెట్టి వాళ్ళకు మర్యాదలు చేస్తూ అంతటా తానే అయి కనిపిస్తున్నాడు.

స్కూల్లో మాష్టర్లందరూ వచ్చేశారు పెద్దక్లాసు పిల్లల్లో చాలామంది అక్కడే వున్నారు వివాహవేదిక ఎంత ముచ్చటగావుందో, వేదిక ముందు అంత కోలాహలంగా వుంది.

జీవన—మురళి వివాహం సంస్కరణంగా భావించి మెచ్చుకునేవాళ్ళు మెచ్చుకుంటుంటే, పైకి విమర్శించలేక లోలోపల బాధపడేవాళ్ళు బాధపడుతున్నారు.

వివాహ సుముహూర్తం సమీపిస్తోంది. జీవనను వేదిక మీదకు తీసుకువచ్చారు కొందరు పెద్ద ముత్తయిదువలు. సిగ్గుసిగ్గుగా మురళి ప్రక్కన కూర్చుంది జీవన ఆమె మనసు ఆనంద తరంగోద్రేకంగా వుంది. జరుగుతున్నది చూస్తూ ఆమె కళ్ళు తడితడిగా అవుతున్నాయి.

"ఇంకా ఇంద్రసేన్‌గారు రాలేదేం ?" ఎవరో ఎవరితోనో అంటున్నారు. "వారు మాష్టారి స్కూలుకు ప్రసిడెంటుకదా ?— రావద్దూ."

"అంతే కాదయ్యా. ఆయనే ఓ కళాలయం పెట్టి, దానికి మాష్టార్నే నియమించారు నిర్వహణకు. అంత గౌరవం ఆయనకు మాష్టారంటే— తప్పకుండా వస్తారు ఆయన ఈ పెళ్ళికి. అసలు ఆయన రాకుండా పెళ్ళి ఎలా జరుగుతుందీ ?"

"అవునూ— ఆ కళాలయంలో మహాలక్ష్మి అనే ఆవిడ చాలా బాగా పాటలు పాడుతుందిట కదా ?" ఓ వ్యక్తి కంఠంలో కుతూహలం

చెమటకాయల బాధనుండి ఉపశమనానికి టాల్కం పౌడర్ కాదు నైసిల్ కావాలి!





నైసిల్ వాడండి

చెమటకాయల బాధనుండి శీఘ్ర ఉపశమనం పొందండి.



2 ప్యాక్‌లలో లభిస్తుంది—'బ్లూ' మరియు 'శాండల్ వుడ్'

నైసిల్ చెమటకాయల బాధనుండి ప్రతిదశలోనూ ఉపశమనాన్నిచ్చేందుకై ప్రత్యేకించి రూపొందించబడిన ఔషధయుక్త పౌడర్. ఇది దురదను, మంటను, చిరచిరను వెంటనే ఉపశమింపజేస్తుంది. టాల్కం పౌడర్లవలెకాక ఇది క్రిమిచర్యను అరికట్టి బాధ శ్రుతిమించకుండ చేస్తుంది.

నైసిల్ - చెమటకాయల బాధనుండి ఉపశమనానికి నమ్మకమైన, నిరపాయకరమైన మార్గం.

1. అతిగా వచ్చే చెమటను ఆపుతుంది. 2. చెమటను పీలుస్తుంది.
3. దుర్గంధకారక క్రిములను ధ్వంసం చేస్తుంది. 4, శరీరానికి హాయినిస్తుంది.

మంచి ఆరోగ్యానికి మూలస్థానం

గ్లాక్సో

HTB-GLL/8808

జీవన మురళి

"పాటలు పాడుతుంది. ఆటా ఆడుతుంది. వరేగానీ నీకీ సంగతి తెలుసా ?— మన మురళీ కృష్ణ లేడూ, అదేనయ్యా పెళ్ళికొడుకు— అతనెంత బాగా మురళి వాయిస్తాడో తెలుసా?— సాక్షాత్తూ ఆ మురళీకృష్ణుడే వాయిస్తున్నట్లుంటుంది."

"అబ్బా !" వింటున్నాయన నోరుతెరిచాడు ఆశ్చర్యంలో.

"మహాలక్ష్మి పాటకు మురళీకృష్ణ ఫ్లూట్ వాయిస్తుంటాడట. సుపర్బ్‌గా వుంటుందట ఆ జంట చూడడానికి !"

"జీవన, అదేనయ్యాబాబూ, పెళ్ళికూతురు ఈ అమ్మాయికి ఏమన్నా పాటా, ఆటా వచ్చునంటారా ?" ఇంకో ఆయన అడిగాడు.

"వచ్చే వుంటయ్ ! నాకు తెలీదు!" పక్కనున్న పెద్దమనిషి సమాధానం చెప్పాడు.

"పెళ్ళికూతురి దగ్గరకూడా ఏదో మెరిట్ వుండి వుండాలి, లేకపోతే మురళి ఆ అమ్మాయిని ఎందుకు పెళ్ళి చేసుకుంటాడూ — సరేగానీ, మహాలక్ష్మి తొందరగా వస్తే బావుండునయ్యా, ఒకసారి చూద్దాము, ఓ పాట వీలుంటే పాడమని అడుగుదుము"

మహాలక్ష్మి సంసారపక్షంగా అలంకరించుకుని, బుజంనిండా పమిట కప్పుకుని, పెళ్ళికి బయలుదేరేటంతలో నాగలింగమూ, కన్నదాసూ ఆమె దగ్గరకు వచ్చి, "దొరవారు వున్నపాళాన రమ్మంటున్నారు !" అన్నారు

"పెళ్లికి వెళ్లి వచ్చింతర్వాత వస్తానని చెప్పండి" చెప్పుల్లో కాళ్ళుపెడుతూ అన్నది.

"కుదరదు. ముందే రమ్మన్నారు కారు పంపించారు !"

మహాలక్ష్మి వాళ్ళవేపు చూసింది. వాళ్ళ కళ్ళల్లో వున్న నిశ్చయం స్పష్టంగా కనబడుతున్నది. తానిప్పుడు మొరాయిస్తే, బలప్రయోగం చేసైనా తీసుకువెళ్ళటానికి సిద్ధపడినట్లున్నారు నిట్టూర్చి, తన నిస్సహాయతకు తనను తానే మనసులో నిందించుకుని "సరే — పదండి !" అన్నది నిరుత్సాహంగా

కానీ ఇంద్రభవన్‌కు వెళ్ళి, ఇంద్రసేన్ ప్రవర్తన చూసిం తర్వాత మొదట్లో ఆమె నిరుత్సాహం, ఉత్సాహంగా మారింది ఆమెను చూడగానే "రారా"అంటూ ఎంతో ఆప్యాయంగా ఇంద్రసేన్ ఆమెను ఆహ్వానించాడు. లోపలి గదిలోకి తీసుకువెళ్ళి, చెంపమీద ప్రేమగా ఒక్క దెబ్బవేసి, మంచంమీద కూచోబెట్టి, తనే స్వయంగా ఓ కూల్‌డ్రింక్‌ను ఆమెకు ఆఫర్ చేశాడు

అతని ప్రవర్తన ఆమెకు విచిత్రంగా కనిపించింది అతను తన అంతరంగంలో వున్న దౌష్ట్యాన్ని కావాలని దాచుకుంటున్నాడు అతనెప్పుడూ చేతిలో సీసా లేకుండా కనిపించలేదు, ఇప్పుడు సీసాలేదు, సిగార్ లేదు.

కూల్‌డ్రింక్ పుచ్చుకుంటూ ఆమె అడిగింది, "ఏమిటి కథ ?"

"కథేవుంది, నువ్వు కథానాయికవి కావాలి!"

ఆమె కళ్లు విప్పారాయి. నొసలు చిట్లించింది. క్షణం ఆలోచించింది "అర్థం కావడం లేదు !" అన్నది.

"మాలక్ష్మి — నీకో సంగతి చెప్పదల్చుకున్నాము !"

"ఏమిటది ?"

"కులంలేని పిల్ల జీవనను మురళీకృష్ణ పెళ్ళిచేసుకుంటున్నాడు !"

"అవును — ప్రేమించి !"

"అంతకన్నా గాఢంగా నిన్ను ప్రేమిస్తూన్నాను నేను !"

ఆ మాట విని ఆమె పకపక నవ్వింది ఆమె ఎత్తైన వక్షస్థలం ఎగిరెగిరి పడింది.

"అయితే ఏమిటి, కొంపతీసి నన్నుకూడా మీరు పెళ్ళిచేసుకుంటారేమిటి ?"

ఇంద్రసేన్ ఆమె తలను ప్రేమగా చుంబించాడు. లలితంగా చెవి మెలిపెట్టి, "ఆటగా వుందా ? సరిగ్గా అదేపని చేయబోతున్నాము." అన్నాడు.

ఆమెకు ఒక్కసారిగా గంగానదిలో మునిగినట్లయింది. విచ్చుకున్న గులాబీల తోటలో మృదువైన పువ్వులమీద పడిపోయినట్లయింది "నిజమా ?!" అని అడిగింది.

"నేనెక్కడ — మీరెక్కడ ? నలుగురు నడిచిన బాటలో నలుగురి కాళ్ళకిందా నలిగిన గడ్డిపువ్వును. భగవంతుడి వరాన్ని అపురూపంగా పొందిన, అదృష్టదేవత పెద్దబిడ్డ మీరు నాకూ మీకూ సాపత్యం ఏమిటి ?" చివరిమాట అంటున్నప్పుడు ఆమె కంఠం వణికింది.

ఇంద్రసేన్ వదనంలో చిరాకు ద్యోతకమైంది "డొంక తిరుగుడు మాటలు వద్దు ఇష్టమా కాదా అది చెప్పు."

"కాదంటే ఏం చేస్తారు ?"

"ఇష్టమంటే నలుగురి ముందూ తాళి కట్టాము రంగ రంగ వైభోగంగా కాదంటే, రాక్షసంగా పెళ్ళి చేసుకుంటాము."

ఆమె కళ్ళ చివర్ల నుండి అతనివేపు ఆమోద ప్రమోదాలతో చూసింది సిగ్గుగా తలవొంచుకుని, ఇష్టమేనన్నట్లు తల ఆడించింది మెల్లగా, మృదువుగా అన్నది "ఈ బొమ్మ మీరు చేసింది మీరు కీ ఇచ్చినట్టే ఆడుతుంది మీకు సంతోషం కల్గించడమే నా ధ్యేయం"

అతను ఆమెను గాఢంగా కౌగలించుకున్నాడు గట్టిగా ఆమె పెదిమలపై ముద్దు పెట్టుకున్నాడు

"నేను ఇంత సంతోషం నీకు కల్గిస్తున్నానే, నువ్వేం బహుమతి ఇస్తావ్ నాకు ?"

"ఏం కావాలో అడగండి."

"కాదనవుగా ?"

"ప్రామిస్ ... "

"అయితే జీవన — మురళి వివాహం చెడగొట్టాలి "

"ఛీ అదేం కోరిక ?"

"అదే నా కోరిక."

"ఒకరి సంతోషంలో మనం పాలుపంచు కోవాలి ఒకరికి సంతోషాన్ని కల్గించే పని చేయాలి, అంతేకాని ఇదేమిటండీ, జరగే జరిగే పెళ్ళిని చెడగొట్టమంటారు ?"

"అందులోనే నాకు ఆనందం వుంది మాలక్ష్మీ ! కొందరికి తాగుడులోనే ఆనందం వుంటుంది ఒరే నాయనా, తాగుడు చెడ్డదిరా అంటే వాడు వింటాడా ? వినడు అంతే—నేను తాగుడుకు బానిసను. నీ ప్రేమకు బానిసను. మురళిమీద ద్వేషానికి బానిసను నీకు నేనంటే ఇష్టముంటే ఈ పనిచెయ్. ఈ పని చెయ్యడం మన పెళ్ళికి నువ్వు నా కిచ్చిన కాన్క అను కుంటాను."

ఆమె తలవంచుకుని కూర్చునివుంది. ఆమె చెవులు అతని మాటల్ని వింటూనే, ఆమె మంచి మనసు మురళి కోసం రోదిస్తోంది. ఎంత మంచిది జీవన ! ఎంతటి స్వార్ధరహితుడు, ఉత్తముడు మురళి ! ఎంతగా వాళ్ళిద్దరూ ప్రేమించుకున్నారూ ? వాళ్ళకే తను అపకారం చేయవలసి వస్తోంది ?

తను ఇందుకు ఒడంబడకపోతే, తన జీవితంలో తనకు లభించిన ఒకేఒక మహత్తర అవకాశం చేజారిపోతుంది తనిక జన్మలో ఇల్లాలు కాలేదు. స్వార్ధపుటాలోచన మధ్యా, నిస్వార్ధ భావన మధ్యా మహాలక్ష్మి నలిగిపోయింది. చివరకు స్వార్ధాన్ని నిస్వార్ధం జయించింది. ఆమె కళ్ళల్లోకి ఓ కొత్త వెలుగు వచ్చింది. ధైర్యంగా ఆమె తన మొహం ఎత్తి, "మీరు నన్ను పెళ్ళి చేసు కుంటానన్నందుకు ఎంతగా సంతోషిస్తున్నానో, ఈ పని చేయమన్నందుకూ, నేను చేయలేక పోతున్నందుకూ అంతగా విచారిస్తున్నాను. నాకు పెళ్ళి కావడం కోసం మరొకరి పెళ్ళి చెడగొట్ట లేను నేను చెడగొట్టలేను. నన్ను క్షమించండి!"

"నువ్వు చెడగొట్టుతావు చెడగొట్టి తీరుతావు ఎట్లాగో తెలుసా ? నీకో ఇంజక్షనిస్తాను. దాంతో నువ్వు స్పృహ తప్పుతావు. మళ్ళీ స్పృహ నీకు నలభై ఎనిమిది గంటల దాకా రాదు. స్పృహ లేకుండాపడివున్న నిన్ను పెళ్ళి మంటపం దగ్గరకు తీసుకు వెళతాను. మురళి నిన్ను చెడగొట్టాడనీ, మురళి మాటలను నమ్మి అతనికి శీలాన్నర్పించి నువ్వు మోసపోయావనీ, నిన్ను మోసం చేసి కాదని ఇప్పుడు జీవనను అతను పెళ్ళి చేసుకోవడం చూసి గుండెపగిలి నువ్వు ఆత్మహత్యకు ప్రయత్నించావనీ చెబుతాను. నా నటన, నీకు స్పృహ లేకపోవడం నాటకాన్ని రక్తికట్టిస్తాయి జీవనకు మురళిమీద అసహ్యం వస్తుంది పెళ్ళి పీటలమీది నుంచి లేచిపోతుంది మురళిని అందరూ పీపడీ కొడతారు. ఆ పెళ్ళి మంటపంలోనే నీకు ఓ ఉత్తుత్తి ఇంజక్షన్ ఇప్పిస్తాను. నువ్వు తప్పకుండా బ్రతుకుతావని డాక్టరుచేత చెప్పిస్తాను. "బ్రతికితే మాత్రం మళ్ళీ ఆత్మహత్యా ప్రయత్నం చేయదని నమ్మకం ఏమిటీ ?" అని నా మనుషుల చేతే ప్రశ్నింపజేస్తాను నిజమే నంటూ "అందుకు పరిష్కారం నేనే ఆమెను వివాహ మాడడం" అంటూ ఆ మంటపంలోనే నిన్ను పెళ్ళి చేసేసు కుంటాను దాంతో మురళి విలనైపోతాడు. నేను హీరోనైపోతాను ఎట్లావుంది నా ప్లాను ?"

అతని వికృత మేధాశక్తికి, మహాలక్ష్మికి భయం వేసింది నిజమే అతను అన్నంతపనీ చేయగల సమర్థుడే. ఉచ్ఛనీచాలు లేనివాడు. తెగించినవాడు. తనచేత అచేతనావస్థలో నైనాసరే అన్నంతపనీ చేయించగలవాడు అందుకు అన్ని హంగులూ వున్నవాడు.

నాకు మెళకువ వచ్చింతర్వాత నేను మళ్ళీ తిరగబడితే ?"

ఈసారి పకపక నవ్వడం ఇంద్రసేన్ వంతయింది. "ఈ దేశంలో మొగుడికి వ్యతిరేకంగా పల్లెగ్గా ఏ ఆడదీ సాక్ష్యం చెప్పదు. పని చేయదు. ఒకవేళ చేసిందా, ఆ ఆ డ దా న్ని అవమానిస్తుంది, అసహ్యించుకుంటుంది ఈ సంఘం. నువ్వు నా భార్యవైన తర్వాత, నడి బజారులో నిలబడి "మురళి చాలా మంచివాడు, మా ఆయన నాచేత అట్లా చేయించాడు" అని నువ్వు టాంటాం వేస్తే, అందరూ నీ మీ ద ఉమ్మేస్తారు ఎందుకో తెలుసా, నీ మెళ్ళో తాళికట్టి నేను అప్పటికే హీరోనైపోయాను కనుక. "అంత మంచివాడికి ఎగైనెస్టుగా ఈ పిచ్చిమాటలు మాట్లాడటానికి సిగ్గులేదూ ?" అంటారు అందరూ అంచేత ప్లీజ్, నేను చెప్పినట్టు చెయ్ నా పగా తీరుతుంది. నీ జీవితానికో బాటా ఏర్పడుతుంది !"

ఆమెకు కళ్ళముందు స్పష్టంగా కనిపిస్తోంది- మురళి ప్రేమ ఫలించదు అని, అతనికీ జీవనకూ పెళ్ళి జరగదూ అని వారి కన్నీటికి తను కారణం కాకతప్పదు అని.

"సరే పదండి !" అన్నది విచారంతో చివరకు.

"అబ్బెబ్బే — ఇట్లా కాదు జుట్టంతా రేపుకో, కళ్ళలో ఓ చుక్క కుంకుడుకాయ రసం వేసుకో. కళ్ళు ఎర్రగా బాగా ఉబ్బి ఉండాలి మాసిన చీర కట్టుకో పాత రవిక తొడుక్కో కొంచెం పొట్ట ఎత్తుగా కనిపించేట్టు మేకప్ చేసుకో. క్విక్ నిన్ను చూస్తేనే అందరికీ సింపతీ కలగాలి !"

మ హా ల క్ష్మి వో యంత్రంలా అతను చెప్పినట్లే చేసింది క్షణం క్రితం చేసుకున్న అలంకారాన్ని విసర్జించి, కన్నీటి కడలిలా, బాధోప జీవిలా రూపం మార్చుకుంది.

ఆమెను తీసుకుని, తన అనుచరులతో హడావిడిగా ఇంద్రసేన్ పెళ్ళి దగ్గరకు బయలు దేరాడు అతను వచ్చేసరికి జీలకర్ర, బెల్లం కలిపి వధూవరుల తలలమీద పెట్టబోతున్నాడు పురోహితుడు.


"ఆగండి ! " అరిచాడు ఇంద్రసేన్.

అక్కడున్న వాళ్ళందరూ ఉలిక్కిపడ్డారు

"ఈ పెళ్ళి జరగడానికి వీల్లేదు."

"ఎందుకని ?" "ఏం ?" "అయ్యో !" "అదేమీ ?" రకరకాలుగా మాటలు

"ప్రెసిడెంటుగారూ ! " పరమేశ్వరం ఆందోళనగా అన్నాడు. "అక్షంతలు వేయడం పోయి, లగ్నం జరగడానికి వీల్లేదంటాడేమిటి ?"



జీవన మురళి

"అంక్షింతలు వేయాలనే అనుకున్నాను కానీ ఈమెకు జరిగిన దురన్యాయాన్ని చూచిం తర్వాత, అసలు సంగతి తెలియజెప్పి మరో ఆడ కూతురిని రక్షించాలని వచ్చాను "

"ఏవిటా దురన్యాయం ? రక్షించవలసిన ఆడకూతురెవరు ?"

"నమ్మించి, కడుపుజేసి, అవతలకు పొమ్మనడం అన్యాయం కాదా? అంత అన్యాయం చేసి, తగుదునమ్మా అని మళ్ళీ బాసికం కట్టుకుని పెళ్ళికి సిద్ధమైతే అతన్ని నమ్మిన జీవనను రక్షించవలసిన నైతిక బాధ్యత మనమీదలేదా?"

"వాట్ వాట్ యూ టాక్ ?" మురళీకృష్ణ ఆగ్రహంతో అరిచినట్టుగా అన్నాడు

"ఏం మహాలక్ష్మి నేను చెప్పింది నిజం కాదా ?"

"ఆమె నిజమే నన్నట్టు తలూపింది ఆమె కళ్ళనుండి కన్నీళ్ళు సంతతధారగా కారిపోతున్నాయి తనకు జరిగిన అన్యాయానికి ఆవిడ ఏడుస్తోంది అని చూచినవాళ్ళు అనుకున్నారు తను అన్నీ తెలిసి చేస్తున్న అన్యాయానికి ఆమె రోదిస్తున్నదని ఆమెకు మాత్రమే తెలుసు ఇంద్రసేన్ ఆమెను ముందుకు తోశాడు "చూడండి. ఆమెను చూడండి ఎక్కడో పుట్టింది ఎక్కడో గాలికి పెరిగింది నా కంట బడింది. ఈ వూరుకు రమ్మన్నాను కళాలయంలో చేర్పించాను అతి కొద్ది కాలంలో ఎంతో విద్య నేర్చుకుంది విద్య నేర్చుకున్నప్పుడు పాత వాసనలు మర్చిపోతున్నప్పుడు, ఇతనితో పరిచయం అయిందట ఇతను మురళి వాయించేవాడు. ఆమె పాదం కదిలించేది ఇతను పదం పాడేవాడు. ఆమె ముద్ర పట్టేది మెలమెల్లగా ముద్రలు ముద్దుల్లోకి,ముద్దులు కౌగిలింతల్లోకి, కౌగిలింతలు, ఇదిగో ఈ స్థితికి దారితీశాయి ఏం మహాలక్ష్మి— అంతేనా ?"

'అంతే' అన్నట్టు మళ్ళీ తలూపింది నిలబడలేక కింద కూలబడిపోయింది.

"మహాలక్ష్మి!"దిక్కులు పిక్కటిల్లేటట్లు మురళీకృష్ణఅరిచాడు "నిజమా? నిజమేనాఇది? నువ్వేనా నామీద ఈ అభాండం వేస్తున్నది ?" అతను ఆవేశంతో ఆమె దగ్గరకు వచ్చి ఆమె బుజాలను పట్టి కుదుపుతూ అడిగాడు "మనం అనేకసార్లు కలుసుకున్నాం నిజమే ! కానీ కానీ ఒక్కనాడైనా నా ప్రవర్తనలో నీకు లోపం కనిపించిందా ? ఒక్క మాటలోనైనా నేను నీచంగా ప్రవర్తించానా ? ఎల్ల సమయాల్లోనూ నిన్ను సోదరి భావంతోనే చూశానే ? నిద్రలో కూడా నీ అభ్యున్నతి కోసమే ఆరాటపడ్డానే ? చివరికీ నా మీదనే ఇంతటి అభాండం వేశావా మహాలక్ష్మి— ప్రపంచంలో బ్రతికివున్న ఏ స్త్రీనీ నమ్మకూడదని పాఠం చెప్పావా మహాలక్ష్మి !"

"బాబూ, ముహూర్తం టైము దాటిపోయింది !" అన్నాడు పురోహితుడు

"ఈ పెళ్ళి జరగదు, జరిగితే నేమూరుకోను ! నువ్వెళ్ళిపోవయ్యా శాస్త్రుల్లూ !" మొరటుగా ఖండితంగా అన్నాడు ఇంద్రసేన్.

"అన్యాయం జరిగిందని అర్థమైపోయింది కాబట్టి, పోనీ ఇప్పుడు ఆ మురళీకృష్ణను, మహాలక్ష్మిని పెళ్ళిచేసుకోమని చెప్పండి !" వచ్చిన జనంలో ఒకరు సూచించారు

"ఛా! ఛా! మహాలక్ష్మిని నేను చేసుకోవడమేమిటి ?" మురళీకృష్ణ మండిపడ్డాడు.

"వద్దు నన్ను మీరు చేసుకోవద్దు నన్నిలాగే వుండిపోనీయండి నా బ్రతుకిలాగే మండిపోనీయండి !" మహాలక్ష్మి రెండు చేతులూ ఎత్తి నమస్కరించింది గబగబా అక్కడినుండి వెళ్ళిపోవటానికి సిద్ధమైంది

ఆమెను వెళ్ళిపోనీయకుండా ఆపాడు ఇంద్రసేన్ స్కూలు పిల్లలవేపు తిరిగాడు మాష్టర్ల నుద్దేశించాడు. వచ్చిన జనంవేపు చూశాడు. పెద్దగా అన్నాడు "ఆ రోజున మీ హెడ్‌మాష్టరుగారికి ఏదో అన్యాయం జరిగిపోయిందని నా మీదకు మీరంతా దండయాత్రకు వచ్చారు తలుపులు పగలగొట్టారు తివాచీలు చింపారు, సోఫాలు పడదోశారు. ఆఫ్టర్ ఆల్ – నేను చేసింది స్కూలుకోసం అదే హర్షించలేకపోయాయి మీ లేత మనసులు ఇప్పుడు ఈ అన్యాయాన్ని సహిస్తారా ? నీడలేని ఆడబిడ్డకు కన్నీరు తుడవలేరా ?"

"చెప్పండి ఏం చెయ్యమంటారో ?" కొందరు అమాయకులు ముందుకువచ్చారు

"ముందు ఆ పెళ్ళి ఆపండి !"

వాళ్ళు ధూర్తతనంతో మామిడి తోరణాలను తెంపేశారు పురోహితుణ్ని మంటపంలోంచి బయటకు తరిమేశారు. అందిన తాటాకులను కిందకు లాగేశారు.


"వద్దు వద్దు. తొందర పడొద్దు " అంటున్నారు కొందరు మధ్యవయస్కులు.

"ఏవిటీ ?— ఇంకా తొందరపడొద్దని అనే వాళ్ళూ వున్నారూ ఇక్కడ ? నాకు తెలుసు వాళ్ళు అట్లా ఎందుకంటున్నారో, పాపం, వాళ్ళకు హెడ్ మాష్టరుగారు దేవుడు. నాకూ దేముడే – ఎప్పటివరకూ – నిన్నటి వరకూ , ఇవ్వాళ ఎందుకుకాదని అడగండి, చెబుతా డబ్బు దగ్గర ఆయన నిప్పులాంటి మనిషికాదు ప్రలోభపడ్డాడు పడిపోయాడు తండ్రికి డబ్బుదగ్గర అమ్ముడుపోయే గుణం వుంది ఆ తండ్రి కొడుక్కు ఆడదాన్ని మోసంచేసే గుణం వుంది " ఇంద్రసేన్ వెకిలిగా నవ్వాడు.





[ఇంకా వుంది]

ఎంత బహుళ ప్రయోజనమైనదంటే, ఇది లేకుండా ఇన్నాళ్ళు ఎలా వంట చేయగలిగామని మీకే ఆశ్చర్యం కలుగుతుంది.

ప్రెస్టీజ్ వారి ప్రెషర్ పాన్



నకిలీలుంటాయి జాగ్రత్త! అవి ప్రమాదకరమైనవి

వేపుడు	హెచ్చు వేపుడు	సాద్	ప్రెషర్ కుక్
			

మీరు ఇందులో వేపుడు హెచ్చు వేపుడు చేసుకోవచ్చు అవసరమైన అన్నిరకాల మేరకు వేపుడు చేసుకోవచ్చు మూత ఉంచి వండాలి అంతే ప్రెస్టీజ్ ప్రెషర్ పాన్ వెంటనే మీకు సిద్ధం చేస్తుంది బహుళ ప్రయోజనమైనది మరియు ఎంతో ముచ్చటైనది మీ కుటుంబానికి నోరూరించే రుచికరమైన వంటకాలు క్షణాలలో సిద్ధం చేయడంలో మీకు తోడ్పడేందుకు అనువుగా రూపొందించబడింది

మూత వేయకుంటే దళసరి గేజ్ కలిగిన ఈ పాన్‌పై కొద్ది నూనెతో ఉల్లిపాయలు కూరగాయలు మసాలాలు మాంసాన్ని కోడి మాంసాన్ని వేపుడు చేసుకోవచ్చు ప్రెస్టీజ్ మూతతో దీనిని మూస్తే మీ వంటకాన్ని వెంటనే సిద్ధం చేస్తుంది కోడి బిర్యానీ? 20 నిమిషాలు మటన్ దోపియాజీ? 25 నిమిషాలు

దమ్ ఆలూ? ఇంకా తక్కువ వ్యవధిలో మంచి సమలకోసం మీ సమయాన్ని ఆదా చేసుకోండి మరియు మీ ఇంధనం చిరకాలం నిలువడానికి తోడ్పడుతుంది

ఒక్క వంటకానికి రకరకాల పాకాలు ఉపయోగించి చివరకు కుక్కర్‌లో వండే శ్రమ ఇక మీకు ఉండదు బహు పాత్రం పనికి అనుకూలమైన ఏకైక పాత్రను ప్రెస్టీజ్ ప్రెషర్ పాన్ మీకు అందిస్తున్నది

ప్రెస్టీజ్ వారే ఈ ప్రెషర్ పాన్‌ను ఉత్పత్తి చేస్తున్నారు మిక్కిలి ప్రజాదరణ కలిగిన ప్రెషర్ కుక్కర్‌ను భారతదేశంలో మొట్టమొదటగా ప్రవేశపెట్టి అద్వితీయమైన గేస్కెట్ రిలీజ్ సిస్టమ్ ద్వారా ప్రెషర్ వంటను నిరపాయకరంగా తీర్చిదిద్దినది ప్రెస్టీజ్ వారే ప్రెస్టీజ్ ప్రెషర్ పాన్ మీ వంటగదిలో మీకు ఇతోధికంగా ఉపయోగపడుతుంది

దీని ధరలో సగానికంటె తక్కువకే మీరు దీనిని పొందాలంటే ఇదిగో....

మీకు ఇప్పటికే ప్రెస్టీజ్ ప్రెషర్ కుక్కర్ ఉంటే ఇప్పుడు మీరు అభినందించుకోండి భారీ గేజ్ కలిగిన పాన్ ధరకే ప్రెస్టీజ్ ప్రెషర్ పాన్ మీదవుతుంది ఒక్క పెనం కొంటే చాలు మీ ప్రెస్టీజ్ కుక్కర్ మూత దీనికి సరిగ్గా సరిపోతుంది అంతే సరసమైన ధరకు ప్రెస్టీజ్ ప్రెషర్ పాన్ మీకు లభించినట్లే ఎందుకంటే మీ కష్టార్జితమైన సొమ్ముకు విలువైన నాణ్యమైన ఉత్పత్తులను మీకు సమకూర్చడానికి ప్రెస్టీజ్ కంపెనీ కృషి చేస్తున్నది

ప్రెస్టీజ్ ప్రెషర్ కుక్కర్ ఇంకా మీవద్ద లేకుంటే

ఒకేసారి బహుళ ప్రయోజనాలు పొందడానికి నిజంగా ఇది మీకు మహదవకాశము వంటగదిలో మీకు తరచుగా ఉపయోగపడగల రెండు పాత్రలు ఇప్పుడు మేము మీకు అందిస్తున్నాము—అద్వితీయమైన గేస్కెట్ రిలీజ్ సిస్టమ్ కలిగి భారతదేశంలోకెల్ల నిరపాయకరమైన ప్రెషర్ కుక్కర్ మరియు అద్భుతమైన ప్రెషర్ పాన్—ఒకే ధరకు కొంచెం ఎక్కువలో రెండు పాత్రలు లభిస్తాయి

ఒకే మూత రెండింటికీ సరిపోతుంది మరియు మీకు రూ 150/-లు ఆదా

Prestige PRESSURE PAN

తయారీ.

maa(S) PP 1 Tel b 82

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

ఎన్. ఎన్. - బాపట్ల

మావారి భావాలకు నా భావాలకు పొత్తు కుదరదు. కాని వాదనలవలన యితరుల అభిప్రాయాలు మార్చలేము. స్త్రీల గురించి మీరు అర్థం చేసుకున్నట్లుగా ప్రతి మగవాడూ ప్రతి స్త్రీ అర్థం చేసుకుంటే ఎంత బాగుండేది? స్త్రీని చులకనచేసి మాట్లాడుతూ ఆ స్త్రీ పొందు కోసమే వెంపరలాడే ఆ పురుషునితో కాపురం ఎంత నరకం?...

★ మీ లేఖ నాకు సంతోషాన్నీ దుఃఖాన్నీ కల్గించింది సోదరీ; సంతోషం మీరు వ్యక్తిగా ఆలోచించగల్గినందుకు, దుఃఖం — మీ అసంతృప్తికి. జీవితాలు — రచనలుకావు. అందులో భార్యాభర్తల సంబంధం — ఎంత సన్నిహితమైనదో — అంత దూరమైనదికూడా. అందుకే సవ్యమైన దాంపత్యంలో — విభిన్నత్వంలో ఏకత్వం సాధించాలని అనుకుంటాను నేను. అప్పుడు ఈ భావనలకు పొత్తు కుదరదన్న బాధ వుండదు అయినా ఒకే బాధలుండాలని లేదే. భార్యాభర్తలు — జీవితంలో ఎన్నిటితో నేనా విభేధపడవచ్చు — ముఖ్యమైన వాటిలోతప్ప — కనే పిల్లల విషయంలో, డబ్బు విషయంలో, ఇద్దరివీ ఒక అభిప్రాయాలైతే — సగం గెలిచినట్టే. స్త్రీల అసంతృప్తికి పెద్ద కారణం — ఇష్టంలేని సెక్సు, ఇష్టంలేకున్నా కనవలసి వచ్చిన సంతతి. ఇవామెని పేలిష్‌గా, తయారు చేస్తాయి. సంసారంలో సెక్సుకీ, డబ్బుకీ చాలా ప్రముఖమైన స్థానం — కాదన్నా నమ్మకూడదు. ప్రేమా దోమా, వలపూ కాకరకాయా — ఇవన్నీ సైడ్ డిషెస్?... ఇలా ఆలోచించి చూడండి నిరాశ వుండదు.

ఎం. జి ఆర్. - విజయనగరం

"నేను నా స్నేహితుడిని నమ్మను. కాని బాధపెట్టి మోసం చేస్తాడు. బుద్ధి చెప్పాలంటే ఏంచేయాలి!

★ ఏమీ చేయక్కరలేదు— దుష్టుడికి దూరంగా వుండమని చెప్పలేదా మీ పెద్దలు?

ఎమ్. వి. ఛండి మందిర్ - (హరియాన)

నేను పెండ్లి చేసుకోకముందు ఒకమ్మాయిని— మనసారా— మనస్సు శరీరం ప్రేమ అంకితం చేసాను; ఆవిడకి ముగ్గురు పిల్లలు. నా భార్యకు విడాకులిచ్చి ..

★ అంటే విడాకులిస్తేగాని మీది అమర ప్రేమగా నిలబడదని పెళ్ళాపరా ఏమిటి?!

బి. ఆర్. - గురిశతుర్తి

నేటి రోజుల్లో ఆడపిల్ల పుట్టిందంటే నిరాశపడుతారు మగపిల్లడయితే సంతోషంగా వుంటారెందుకు తల్లిదండ్రులు?

★ కడుపూ కాలూ కట్టుకుని ఏదో కాలేజీలోదాకా తోసేస్తే కొడుకు కట్నం తెస్తాడని! కోడలుపిల్ల— కొనుక్కొని చక్కని పనిమనిషి అని! ఇక చస్తే— పున్నామనరకం వుండదని ఆశ. కాని తల్లి అలా అనుకోదు— ఎందుకో తెలుసా? ఏ పిల్లనైనా నవమాసాలూ మోసి, నానాబాధా పడి— ప్రసవిస్తుంది కనుక తల్లికి వుండే యీ భావన ఆర్థికాధిత్యంకల పురుషునివల్ల— కనుమరుగైపోతూ వుంది

ఎన్. వి. - చిలకలూరిపేట

నా భార్యకు కుమారుడు పుట్టాడు— పెద్ద ఆపరేషన్ చేసి తీశారు శాంతి చేయించాలి 1000 రు. ఖర్చు చేయాలంటారు

★ శుద్ధ దండుగ ఆ వెయ్యి పుట్టినవాడి పేర బ్యాంకులో వేయండి— ఉపయోగిస్తుంది.

పి. ఎన్. -


నాకు చిరుచెముడు వుంది మామూలుగా మాట్లాడితే వినబడుతుంది. మెల్లగ మాట్లాడితే వినబడదు. నాకు చెముడు వుందని ఎవరూ అనుకోరు పెళ్ళయ్యాక మూడు సంవత్సరాలు బాగానే గడిచింది కాని యీ ఐదేళ్ళు నరకంగా మారింది అందరితో సరదాగా మాట్లాడుతారు నాదగ్గరే... పొంజ్జులు చేస్తారు ఏమైనా అంటే 'నీకు వినబడదు. గట్టిగా చెప్పాలి. నాకు ఓపిక లేదు' అంటారు. అందరితో గట్టిగా మాట్లాడేవారు నాతోనే యిలా ఎందుకు చేయాలి? లోకువ కదా? అసలు పలకరింపు లేదు ఎందుకీ వెధవ బ్రతుకు అనిపిస్తుంది.


★ సోదరీ, దిగులుపడకు మానవత్వమనే అద్దంమీద దుమ్ముపట్టి మీవారికి సరిగ్గా కనబడడం లేదంతే ఏదో ఒకప్పుడా దుమ్ము తుడిచేసుకోమను. పరిస్థితి సరిగ్గా అవగాహన అవుతుంది డాక్టరుకి చూపించవలసినది పోయి— యిలా చిన్నపుచ్చడం — దారుణం మనిషిలో చిన్న లోటున్నప్పుడే—ఆదరణ కోసం, అభిమానం చూపించేవారి కోసం బలహీనులు అర్రులు చాస్తారు అది గ్రహించడానికి టైం పట్టవచ్చు గాని — గ్రహింపు కాకుండా వుండదు. నా మనస్సు మీకై పరితపిస్తూంది — అనాదిగా అనాదరణకు గురి అయే ఆడది — తల్లి కాకపోతే — కాస్తలో కాస్తైనా స్వేచ్ఛ వుంటుంది కాని తల్లి అయితే — అంతే — అన్నీ సంకెళ్ళే, తెంచుకోలేని సంకెళ్ళు. తెంచుకున్నా తెగని సంకెళ్ళు. మీవారు తప్పక కళ్ళు తెరుస్తారులే, ఓర్పు వహించు.

ఎమ్. ఎన్. - కోటయ్యకాంప్

కాశీ వెడితే పాపాలు పోతాయంటారు, ఎంతవరకు నిజం?


★ పోడంకాదు సరికదా— యీ పాపుల స్నానాలవల్ల గంగ పాల్యాటయి పోతోందని అంటున్నారు. ★





నాకు తెలియని నాన్న

కంచుమర్తి వెంకటేశ్వరరావు



నాన్న ఎందుకిలా ప్రవర్తిస్తున్నాడు ? అతనికి నేనేదైనా లోటు చేస్తున్నానా రిటైరయి నప్పటినుండి కంటికి రెప్పలా చూస్తున్నానే .

ఒక ప్రైవేటు కంపెనీలో ఎకౌంట్స్ ఆఫీసరుగ ఉద్యోగం చేస్తూ అక్కయ్యలిద్దరి పెళ్ళిళ్ళు చేసాడు. నన్ను చదివించి ఒకింటివాడివి చేసాడు. అమ్మ పోయింతర్వాత తనే తల్లి, తండ్రియై మమ్మల్ని ముద్దుగా చూస్తూ ఏ ఇబ్బంది కలగకుండా పెంచాడు.

అటువంటి నాన్నకు అతను రిటైరయిన తర్వాత కొడుకుగా, నా బాధ్యతగా ఏ లోటు రానివ్వకుండా జీతం రాగానే నెల నెలా చేతి ఖర్చుకు ఎంతో కొంత ఇస్తున్నాను శైలజ కూడా నాన్నను మామయ్యగా కాకుండా తన తండ్రిలా చూస్తుంది రాజాకు తాతంటె ఎనలేని ప్రేమ నా దగ్గరకంటె రాజాకు నాన్న దగ్గరే చనువెక్కువ ఎక్కడకు వెళ్ళాలన్నా రాజాను తీసుకెళుతుంటాడు

మరి నాన్న ఎందుకిలా ప్రవర్తిస్తున్నాడు ?

వారం రోజుల క్రితం ఆఫీసుకని బయలు దేరుతుంటె శైలజ గుర్తుచేసింది

"వచ్చే ఆదివారం రాజా పుట్టినరోజు బట్టలు కొనండి ఆలస్యమైతే టైలరు కుట్టనంటాడు"

రాజా పుట్టినరోజు ఈ నెలేనని మరచిపోయి నందుకు నన్ను నేను తిట్టుకున్నాను బట్టలు కొనాలి కానీ నెలాఖరు రోజులు జేబులో పది రూపాయలకు మించి లేవు రాజా పుట్టిన రోజని గుర్తుంటే జీతం రాగానే బట్టలు తీసి ఎలాగో సర్దుకునేవాడిని

ఇప్పుడెలా ?

ఎప్పుడూ ఎవరినీ అప్పు అడగలేదు ఆ అవసరంకూడా కలిగేదికాదు జీతం డబ్బుతో గుట్టుగా కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాను భార్యగా శైలజ నా జీవితంలోకి రావడం నిజంగా నేను అదృష్టవంతుడ్ని. ఏదీ కావాలని అడగదు ఇంట్లో ఏ సరుకు నిండుకున్నా వెంటనే తెమ్మని సతాయించదు ఏదోవిధంగా సర్దుకుంటుంది అంతగా అవసరమైతే నేను అడిగితేనే చెప్పేది

రాజాకు బట్టలు కొనాలి

"నాన్నా.. నాకు బెల్‌బాటమ్ ఫేంటు కుట్టించరూ" కాన్వెంటులో ఫోర్తు స్టేండర్డు చదువుతున్న రాజా మొదటిసారిగ ఫేంటు కుట్టించమని సరదా పడుతున్నాడు వాడి సరదాను కాదనలేకపోయాను కనీసం ఏంద రూపాయలుంటె బట్టలు వస్తాయి ఎప్పుడూ అప్పు అడగలేదు కాబట్టి ఎవరిని అడిగినా ఇస్తారు నా కొలీగ్‌ను అడగాలని నిర్ణయించుకున్నాను

ఆ రోజు

ఆఫీసునుండి ఇంటికి వచ్చేసరికి రాజా నాన్న దగ్గర లెసన్స్ చదువుకుంటున్నాడు

"ఒరేయ్ పోస్టుమేన్ ఉదయం దార్లో ఎదురై నీకు లెటరు వచ్చిందని ఇచ్చాడు నా షర్టు జేబులో ఉంది తీసుకో"

నేను గదిలోకి వెళ్ళి నాన్న షర్టు జేబులోంచి లెటరు తీస్తుంటే క్రిందపడిన కాగితాలను చూసాను

నేను ఆశ్చర్యపోయాను

వంద రూపాయల నోట్లు మూడు

రాజాకు బట్టలు కుట్టించడానికి డబ్బు లేక ఎంత అవస్థపడుతున్నానో తెలుసుండీకూడా తన దగ్గర డబ్బుందని చెప్పని నాన్నమీద కోపం వచ్చింది ఒక ఏంద రూపాయలు ఇస్తే ఏం పోయేది

ఈ వయసులో అతనికి ఖర్చులేముంటాయి. ఏది కావాలంటే అది తను తెస్తున్నాను కదా ! ఈ దాపరికాలు ఎందుకు ?

నాన్న మనస్తత్వంమీద అసహ్యం కలిగింది

ఆ నోట్లను మళ్ళీ నాన్న జేబులో ఉంచి బయటకు వచ్చాను

అందరూ కలిసి భోజనం చేయడం అల వాటు కానీ ఆరోజు నాన్న ముఖం చూడాలంటే చిరాకుగా ఉంది

"శైలూ ముందు నాన్నకు, రాజాకు వడ్డించు"

శైలజ నా వైపు అదోలా చూసి మరేం

మాట్లాడకుండా నాన్నకు వడ్డించింది. రాజాను దగ్గర కూర్చోబెట్టుకుని అన్నం తినిపిస్తున్న నాన్నను చూసాను గదిలోంచి. ఒళ్ళు మండిపోయింది.

అంతా కపట ప్రేమ... కాకపోతే, మనవడంటే అంత ప్రేమున్న మనిషైతే బట్టలు కొనమని వందరూపాయలు ఇవ్వొచ్చుకదా !

ఛ..ఛ...నాన్న ఎందుకిలా మారిపోయాడు.

నాన్న భోంచేసింతర్వాత వంట గదిలోకి వెళ్ళాను.

''ఏమిటలా మెతుకులు కెలుకుతున్నారు. ఆఫీసు నుంచి వచ్చినప్పటి నుండి ముభావంగా ఉంటున్నారు ఏం జరిగింది ?''

శైలజ నెమ్మదిగా అడిగింది. బదులు చెప్పకుండా భోజనం అయిందనిపించి గదిలోకి వచ్చేశాను. కిటికీలోంచి చూశాను నాన్న దగ్గర కూర్చుని కబుర్లు చెబుతున్నాడు రాజా. ఒక్క ఉదుటున లేచి టేబిలు మీదున్న పుస్తకాల బేగ్‌ను బయటకువచ్చి రాజామీద పడేలా విసిరేను.

''ఏరా. ఎప్పుడూ కబుర్లేనా .హోంవర్కు ఇవ్వలేదా స్కూల్లో ?''

అంత గట్టిగా ఎప్పుడూ రాజాను కసురుకోలేదు తెల్లబోయిన రాజా భయపడుతూ పుస్తకాలు తీసాడు

''ఇక్కడ కాదు గదిలోకి వచ్చి చదువు ''

బిక్కు బిక్కుమంటూ నా వెనుకే గదిలోకి వచ్చాడు రాజా.

* * *

కొలీగ్ దగ్గర వందరూపాయలు తీసుకుని ఆఫీసు నుండి సరాసరి బట్టలషాపుకెళ్ళి బట్టలు కొన్నాను ఇంటికి వెళ్ళి రాజాను టైలరు దగ్గరకు తీసుకెళ్ళాలి గుమ్మంలో అడుగు పెట్టే సరికి నాన్నతో బయటకు వెళ్ళడానికి తయారవుతున్న రాజా కనిపించాడు

''రాజా .నువ్వెక్కడికి తయారవుతున్నావ్ ఒక పావుగంట ఆగు మనిద్దరం టైలరు దగ్గరకు వెళదాం ''

నాన్నకు వినిపించేలా చెప్పి తువాలు తీసుకుని బాత్‌రూంలోకి వెళ్ళాను నేను బయటకు వచ్చే సరికి నాన్న వెళ్ళిపోయాడు. కాఫీ తీసుకుని రాజాతో టైలరు దగ్గరకు వెళ్ళి కొలతలు ఇచ్చి రెండ్రోజుల్లో ఇమ్మని చెప్పి ఇంటికొచ్చాను అప్పటికే నాన్న భోంచేసి వరండాలో పేపరు చదువుతున్నాడు

''ఏవండీ మామయ్యగారి టానిక్కు అయిపోయింది రెండ్రోజుల నుండి చెబుతున్నాను తీసుకురమ్మని ''

భోజనాల దగ్గర అడిగింది శైలజ

''నా దగ్గర డబ్బులు లేవు జీతం అందిన తర్వాత తెస్తాను రెండ్రోజులు మందులు లేకపోతే మనుష్యులు చనిపోరులే ''

నాకు తెలియని నాన్న

కొంచెం గట్టిగా అన్నాను. నా మాటలు నాన్నకు వినిపిస్తాయని తెలుసు.

''ఎందుకిలా ప్రవర్తిస్తున్నారు. ఏమైంది తనికి.'' అనుకుంది శైలజ స్వగతంగా.

''డబ్బులు లేనప్పుడు బట్టలు ఎలా తీసుకొచ్చారు ''

శైలజ అలా అడగడంతో చిర్రెత్తుకొచ్చింది నాకు.

''అందరిలా డబ్బులుంచుకుని లేనట్లు నాటకమాడడం నాకు తెలియదు అప్పుచేసి తీసుకొచ్చాను ఏం నీకుకూడా నా మీద నమ్మకం లేదా... ఇంకా వివరాలు కావాలా ''

అనేసి సగం భోజనంలోనే చేతులు కడుక్కుని బయటకు వచ్చాను. నా మాటలు విన్నాడు కాబోలు నాన్న. ఏదో ఆలోచిస్తున్నట్లుగా కూర్చున్నాడు.

గదిలోకివచ్చి చేతిలోకి పుస్తకం తీసుకున్నానేగాని పేజీలు తిప్ప లేక పోతున్నాను. భోజనాలయింతర్వాత శైలజ వచ్చి నా ప్రక్కన కూర్చుంటూ, ఏదో అడగబోయింది ఆ అవకాశం శైలజకు ఇవ్వకుండా ముఖం త్రిప్పేసాను

* * *

శనివారం ఆఫీసుకు సెలవుపెట్టి ఇంట్లోనే ఉండిపోయాను ఉదయం పది గంటలకు బజారుకు వెళ్ళి స్వీట్లు కొనుక్కుని వచ్చాను రేపు రాజా పుట్టిన రోజు అంతకుముందే టైలరు దగ్గరనుండి బట్టలు తీసుకొచ్చాను

గదిలోకి వెళ్ళేసరికి స్వీట్లను శైలజ ప్లేటులో పెట్టడం కనిపించింది నేను తెచ్చిన స్వీట్లు టేబిలుమీదే ఉన్నాయి ఇవి ఎవరు తెచ్చారు ? నేనడగలేదు శైలజ ప్లేటును తీసుకుని బయటకు వెళ్ళింది

బయటనుండి నాన్న నన్ను పిలవడంతో గదిలోంచి బయటకు వచ్చాను

నాన్న చేతిలో పేకెట్లు

''ఒరేయ్. .వారం రోజులక్రితం పెట్టెంతా వెదికితే జాతకాల పుస్తకం దొరికింది. ఈ నెల ఈ శనివారం నీ పుట్టిన రోజు చదువుకునే రోజుల్లో పుట్టిన రోజును ఎంతో సంబరంగా జరుపుకునేవాడివి. పెళ్ళయినప్పటినుండి కుటుంబ సమస్యల్లోపడి ఆ సంగతే మరచిపోయావు. నాకు కూడా గుర్తులేదు.

రిటైరయినప్పటినుండి నువ్వు, కోడలు నన్ను అపురూపంగా చూస్తున్నారు. ఈ వయసులో నేను మీకు భారమే. అయితే ఆ ఆలోచన మీకు ఏనాడూ రాలేదు. అది నా అదృష్టం

వారం రోజుల క్రితం నీ కొడుకు పుట్టిన రోజు గురించి నువ్వు పడుతున్న ఆరాటం గమనించిన నా హృదయంలో ఏదో తీయని భావన కలిగింది—నా కొడుకు పుట్టినరోజు పండుగ మళ్ళీ చూడాలని ఈ చేతుల్తో నా కొడుక్కి బట్టలు ఇచ్చి చాలా సంవత్సరాలైంది నీకు బట్టలు ఇచ్చి నీ పుట్టినరోజున నిన్ను దీవించాలని ఉంది.

నెల నెలా నువ్విచ్చే డబ్బులు నా ఖర్చులు పోగా మిగిలిన వాటితో ఇవి కొన్నాను.''

నాన్న బట్టలు నా చేతుల్లో ఉంచాడు.

''శైలజా! ఈ చీర నువ్వు కట్టుకోమ్మా! ఆ పాయసంతీసుకువచ్చి వాడిచేత తినిపించమ్మా.''

''రాజా నీ పుట్టినరోజుకు మీనాన్న నీకు బట్టలు కొన్నాడు కదా మీనాన్న పుట్టినరోజు ఈరోజేరా ఈ స్వీట్లు నీకు.''

నాన్న రాజాను, నన్ను దగ్గరకు తీసుకుని స్వీట్లు తినిపించాడు

సిగ్గుతో తల వంచేసాను నాన్న ముఖం చూడలేకపోయాను.

నాల్రోజుల నుండి నాన్న యెడల ఎంత మూర్ఖంగా ప్రవర్తించాను? నా కొడుకుపుట్టిన రోజు గురించి నేనెలా హడావిడి పడ్డానో అంతకు రెట్టింపుగా మరచిపోయిన నా పుట్టిన రోజును గుర్తుచేసి దీవిస్తున్న నాన్న ఔన్నత్యం ఎంత గొప్పదో ఊహించలేక పోయాను.

ఆ మూడు వందల రూపాయలూ నా కోసమే నాన్న ఉంచారు మరి నేనెలా ఊహించుకున్నాను ?

నా కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి

నా కళ్ళల్లో నీళ్ళ ఎందుకు నిలిచాయో నేనెందుకు బాధపడుతున్నానో నాన్నకు తెలియదు శైలజకు కూడా తెలియదు నా మూర్ఖత్వాన్ని చెప్పలేను నాల్రోజుల్లో నాలో పెరిగిన కల్మషం పోవాలంటే ప్రాయశ్చిత్తం ఒకటే అదీ నాన్న పాదాల దగ్గరే

''నాన్నా ''

నాన్న పాదాలకు నమస్కరించాను

నా కన్నీటి చుక్కలు నాన్న పాదాలను తడిపాయి ★

అంకితం

''చిరంజీవి మురళీకృష్ణకు పుట్టినరోజు కానుకగా'' — బాబాయి

—కంచుమర్తి వెంకటేశ్వరరావు

సన్‌రైజ్ సేకరణ



అన్నీ మీవే!
3 ఖాళీ 200 గ్రా. రీఫిల్ ప్యాక్‌లకు బదులుగా అతి చక్కటి ఈ 4 సన్‌రైజ్ మగ్‌లు లభిస్తాయి

ఈ సదుపాయం జనవరి, 15 1984 వరకు లభిస్తుంది.

మీరు చేయవలసిందల్లా 3 ఖాళీ 200 గ్రా. రీఫిల్ ప్యాక్‌లను సేకరించడం, అవి యిచ్చి వాటిబదులు, మీ సొంత సన్‌రైజ్ మగ్‌లను సేకరించుకోడం— హస్తకళా నైపుణ్యం గల అతి చక్కటి 4 కాఫీ మగ్‌లు.

ఇప్పుడు ఆ తొలివెలుగుల తాజాదనపు అనుభూతిని, రోజులో ఏ సమయంలో నైనాసరే పొందండి.

కొత్త
Nestlé
సన్‌రైజ్
ఇన్‌స్టెంట్
ప్రాతఃకాలపు ఆ తాజాతనాన్ని అనుభూతి చెందేందుకు

HTD-FSL-8027 TEL

உங்களுக்கு அருகிலுள்ள சேகரிப்பு நிலையம்

విజయవాడ- ఆంధ్ర ఏజెన్సీస్, సామారంగం చౌక్. విశాఖపట్టణం- రత్నా ట్రేడర్స్, లలిత కాలనీ, దాబా గార్డెన్స్. కాకినాడ- రేపూరి లంకరాజు, రాజాజీ వీధి. గుంటూరు- గోపారపు వీరయ్య & సన్స్, ఏటుకూరు రోడ్డు. తెనాలి- దివ్వెల వెంకటేశ్వర్లు & కో. నెల్లూరు- ఆర్.ఆర్. నాయుడు & బ్రదర్స్ ట్రంక్ రోడ్డు. రాజమండ్రి- విశ్వనాథ ట్రేడర్స్, మెయిన్ రోడ్డు. తిరుపతి- వి. చెంగల్‌రాయ చెట్టి ఏజెన్సీస్. హైదరాబాదు- భారత్ ట్రేడింగ్ కో., తిలక్ రోడ్. సికిందరాబాదు- జైజర్‌రామ్ ఏజెన్సీస్, ఢిల్లీ పార్సీ టెంపర్ కాంపౌండ్, ఎమ్.జి. రోడ్డు. ఏలూరు- మారువల్లి ఆంజనేయులు. విజయనగరం- బి. యమ్మాజీరావ్ సన్స్.

కీ॥శే॥ శ్రీమతి మాదిరెడ్డి సులో

'కృష్ణం భజరాధా !' అవి కొన్ని కంఠాలు రకరకాల రాగాలు కలిపి పాడుతున్నాయి.

ఆవరణ అంతా అగరత్తుల సువాసన. పువ్వుల సువాసనతో ఏవో లోకాలకు తీసుకుపోతుంది

గేటు ముందునుండి వెడుతున్న జనం ఒక్క క్షణం ఆగి కృష్ణభజన విని వెళ్తున్నారు. కొందరు లోపలికి వెళ్లి ఏమిటని చూస్తున్నారు.

ఇంటి ఆవరణలో పెద్ద తూగుటుయ్యాల కట్టి ఉంది. ఉయ్యాల చేర్లకు మల్లెలు, కనకాంబరాలు కట్టి ఉన్నాయి. ఆ టూగుటుయ్యాలపై అపర శ్రీకృష్ణుడిలా పడుకున్నాడో వ్యక్తి. పసుపురంగు ధోవతి, నీలం చొక్కా వేసుకున్నాడు. అతని మెడలో పూలదండ, పింఛము, చేతిలో మురళి ఉన్నది. తెల్లచీర కట్టుకున్న ఒక స్త్రీ కృష్ణ పరమాత్మ కాళ్లు ఒత్తుతున్నది. మరో స్త్రీ తలవైపు కూర్చుని, తాంబూలం అందిస్తూంది.

అతని ఎదురుపీటపై కూర్చున్న స్త్రీ పన్నీరు చిలకరిస్తూ, మధ్య, మధ్య గంధం పూస్తున్నది వెనుకవైపు నిలబడిన మరో స్త్రీ విసనకర్రతో వీస్తున్నది. ఆ ఉయ్యాల ఎదురుగా, స్త్రీ, పురుషులు బారులు తీరి కూర్చున్నారు. ఆ ఉయ్యాలకు కొద్ది దూరంలో ఓ యువతి కూర్చుని ఉంది. ముందుకు జరిగిన ప్రతి భక్తుడు, భక్తురాలు ఆ యువతి ముందున్న వెదురు కర్రలు అయిదు రూపాయలిచ్చి కొంటున్నారు కొందరు ఒక గ్లాసుపాలు,తులసి ఆకులు పదిహేను రూపాయలు ఇచ్చి కొంటున్నారు అప్పుడే ఓ యువకుడు మాసిన గుడ్డలతో, పెరిగిన గడ్డంతో, తూలుతూవచ్చి ఆ ఆవరణలో పడిపోయాడు.

అతని చెవులు చిల్లులు పడ్డట్టుగా ఓకేసారి కొన్ని గొంతుకలు అరిచాయి

"కృష్ణహరే. కృష్ణహరే. !"

"గోవిందా... గోపాలా !"

"రాధేముకుందా ! గోవిందా !"

ఆ యువకుడు లేచి ఆ గుంపులోకి పోబోయాడు ఒకతను వచ్చి అతడిని పట్టుకున్నాడు

"మురళి కొన్నావా !"

"మురళి కొనాలా ! ఎందుకు !"



చన సీరియల్ యక్షగానం ప్రారంభం



"మరి కృష్ణభగవానుడి దర్శనము కావాలంటే మురళిగాని, పాలుగాని కొనాలి. మురళి ఖరీదు అయిదు రూపాయలు, పాల ఖరీదు పదిహేను రూపాయలు..." అన్నాడతను.

యువకుడు నీరసంగా నవ్వాడు.

"పిచ్చి పట్టిందా ! అలా నవ్వుతావేం."

"మీకే పిచ్చి. అయిదు రూపాయలుంటే, సినిమా టికెట్ల దగ్గర క్యూలో నిలబడి, టికెట్టు కొనుక్కునేవాడిని. అయిదు రూపాయలది పది రూపాయలకమ్మి పొట్ట నింపుకునేవాడిని .." అతను మాట్లాడలేక ఎగదమ్ము పీల్చాడు

"యెవరయ్యా బాబూ ?"

"ఎవరినా..." మాట్లాడలేనట్టు మంచి నీళ్లని సైగచేసాడు. భక్తుల్లో ఎవరూ కదల లేదు.

అమ్మో ! కదిలితే ఇంకేం ఉంది ! క్యూ పోదూ ! క్యూ పోతే దర్శనం ఆలస్యం అవదూ ! దర్శనం కాకపోతే పాపం చుట్టుకోదూ ! వెదురు పుల్లలమ్ముతున్న యువతే చటుక్కున లేచి, తన ప్రక్కనున్న పాలు ఓ గ్లాసులో తెచ్చి అతనికి త్రాగించింది.

"హమ్మ... అమ్మయ్య ." అతనక్కడున్న స్థంభానికి చేరబడిపోయాడు. ఆ కలకలం చూచి, ఆ యువతి వెంటనే వెనక్కుతిరిగింది. భక్తులు భగవానుని ముందు తమ, తమ కష్టాలను ఏకరువు పెడుతున్నారు. భగవానుడు తలాడించి విని పరిష్కారాలు చెబుతున్నాడు

కొందరు తృప్తిగా భగవంతుడి పాదాలపై పడి నమస్కరించి వెళ్లిపోతున్నారు. మరికొందరు ప్రాధేయపడి విసిగిస్తున్నారు.

"నా బిడ్డ కాపురం నిలబెట్టు స్వామి అడిగిందల్లా ఇచ్చినా అల్లుడికి తృప్తిలేదు."

భగవంతుడు చిద్విలాసంగా నవ్వాడు.

"చిల్లర, మల్లర బహుమతులెందుకు ! హాయిగా ఒకేసారి స్కూటరు ఇవ్వు. కూతురిని ఏలుకుంటాడు. మనవడిని అందిస్తాడు."

"అంతేనా స్వామీ !"

"అంతేనమ్మా ! భగవంతుడయినా ముడుపుకే ఆశీస్సులు విడువు చేస్తాడు." ఆమె వెళ్లిపోబోయింది భగవంతుడు చిరునవ్వుతో ప్రక్కనున్న వెండిగిన్నెలోని పాలు ఆమె చేతిలో పోసాడు.

"మహాప్రసాదం..." ఆమె అవి త్రాగి, చేయి తలకు రుద్దుకుని వెళ్లిపోయింది,ముందుకు.

ఆమె వెనుకనున్న పురుషుడు దేకుతూ ముందుకు వచ్చాడు.

'అతడిని చూస్తూనే భగవంతుడు ఆగ్రహించాడు.

"తెలివితక్కువ పనులు చేసి, 'అనామకులను వ్యాపారంలో పెట్టుకుని, నష్టం, నష్టం అంటావ్. నా కళ్ల ముందు నుండి పో... పొమ్మంటే..."

యక్షగానం

"స్వామీ !"

"వెళ్లు." నీళ్లు తీసి పైన చిలుకరించాడు స్వామి

అతని పాదాలు ఒత్తుతున్న స్త్రీ చటుక్కున లేచి, ఆ పురుషుడిని ప్రక్కకు తీసుకువెళ్లింది.

"తరువాత మాట్లాడుదువు. స్వామివారికి ఆగ్రహం వచ్చింది."

"యెందుకు !"

"అది మళ్లీ వారం అడగాలి" అన్నాడు

"సరే..." ఆ పురుషుడు వెళ్లిపోయాడు

మరో పదహారేళ్ల అమ్మాయి, ఒక వృద్ధుడు వచ్చారు. ఆ వృద్ధుడు ఆమాంతం టూగుటుయ్యాల ముందు సాగిలబడి పోయాడు.

"కృష్ణా ! ఆపత్ బాంధవా ! అనాధ రక్షకా ! నా కూతురి పిచ్చి నయం చేసావా తండ్రి ." అంటూ స్తోత్రం మొదలు పెట్టాడు

ఉయ్యాలలో కృష్ణపరమాత్మ ఈసారి గంభీరంగా నవ్వాడు.

"నాయనా ! అంతా కర్మఫలం. కర్మఫలం తీరిపోయింది, ఆమె ఆరోగ్యవంతురాలయింది" అని గ్లాసు పాలలో ముంచగానే, యువతి నోరు తెరిచింది గ్రుక్కెడు పాలు పోసి, అభయ హస్తం చూపి ఆశీర్వదించాడు.

ఆ యువతి, వృద్ధుడు బయటికి వచ్చారు మరో స్త్రీ భగవానుని చరణాలలో వాలి పోయింది.

నీరసంగా స్థంభానికి పడి ఉన్న యువకుడు కళ్లు విప్పాడు.

"యెవరు బాబూ ! అనారోగ్యంతో వచ్చావా ! రావలసిన చోటుకే వచ్చావు. ఆ స్వామి కరుణా కటాక్షం ఉంటే ఉష్‌మని ఊదినట్టు పోదూ నీ జబ్బు !" అన్నాడా వృద్ధుడు.

"ఇది ఎవరూ తీసివేయలేని జబ్బండి. నిరుద్యోగం, ఆకలి ." అన్నాడు.

"అన్ని జబ్బులు నయం చేస్తాడా స్వామి. నీ పేరు ?"

"నా పేరు ఆదిత్య, బి.కాం. పాసయ్యాను. మూడేళ్లుగా తిరుగుతున్నా ఉద్యోగం దొరక లేదు " అన్నాడు కాస్త ఆవేశంగా.

"ఆ స్వామి సన్నిధికి వచ్చావు, అన్నీదొరుకుతాయి నిశ్చింతగా ఉండు '

"ఈ స్వామి యెవరండీ !"

"సాక్షాత్తు ఆ కృష్ణపరమాత్ముడు."

"మీరే యుగంలో ఉన్నారు సర్ ! ఇది ద్వాపరయుగం కాదు కలియుగం. కలియుగంలో అంతా స్వాహా స్వాములే ఉంటారు." అన్నాడు

"తెలుసు నాయనా, కాని పాపం పెరిగితే భగవంతుడు అవతారం ఎత్తుతాడు" అన్నాడా వృద్ధుడు.

"ఇదెక్కడి మాయండీ బాబూ. ఎవరండీ ఈ కృష్ణుడు, ద్వారకలో పుట్టాడా, మధుర లోనా !" ఆదిత్య వెటకారం చేసాడు.

"అదిగో...అదిగో ఆ వెటకారమే వద్దు ఈ ఊళ్లోనే పుట్టారు స్వామి. ఆయన అసలు పేరు ముకుందాదేవి..."

"ఏమిటి స్వామి స్త్రీయా ?" ఆదిత్య ఉలిక్కిపడ్డాడు.

"అవునయ్యా బాబూ! ప్రతీ సోమ, గురు, శని వారాలు మాత్రం ఆ కృష్ణ పరమాత్మ ఆమెను ఆవహిస్తాడు, అడిగింది చెబుతారు."

"ట్రాష్ !"

"ఉష్ ! గట్టిగా అరవకు, భక్తులు విన్నారంటే నీ బుర్ర రామకీర్తన పాడిస్తారు"

"భక్తి అంత ముదిరిపోయిందా ?"

"కాదు ఆయన శక్తి" అన్నాడు వృద్ధుడు.

ఆదిత్య ఆ వృద్ధునివంక చూచి మళ్ళీ ఇంటివంక చూచాడు. భక్తుల క్యూ తరగవే లేదు. అందరూ మూర్ఖులా ! కాకపోతే కృష్ణ పరమాత్మ ఏమిటి ?

విద్యావంతులు, సంస్కారవంతులు కూడా ఉన్నారు.

విద్య డిగ్రీలతో, సంస్కారం, వేష భాషలతో కొలువలేమని అర్థం అయింది.

"మీదీ ఊరా సర్ !"

"కాదయ్యా. సామర్లకోట. రైల్వేలో ఉద్యోగం చేస్తాను. లలిత నా కూతురు. సంవత్సరం నుండీ పిచ్చి. ఎన్ని మందులు వాడినా తగ్గలేదు స్వామివారి చరణాలలో వేసాను ఆరు వారాలకే తగ్గిపోయింది" అన్నాడు.

ఆదిత్య ఆశ్చర్యంగా చూచాడు. మరో సారయితే గంటలు, గంటలు ఉపన్యాసం ఇచ్చి, రియలిజమ్, రేషనలిజమ్ అంటూ గొంతు చించుకునేవాడు.

ఆ వృద్ధుడు తన కూతురుకి బాగయిన విషయము మరెవరికో చెబుతున్నాడు. ఆదిత్య అలసటగా కళ్లు మూసుకున్నాడు.

"స్వామివారి కెందుకే అంత ఆగ్రహం అబ్బో జానకిని చూస్తూనే మండిపడ్డాడు..." ఓ స్త్రీ గొంతు వినిపించింది.

"ఆయన లీలామానుష విగ్రుడు . ఇది ఆడబిడ్డను సతాయించేది గ్రహించడా !"

"అవునే. మొన్న మా రమ పాపకు ఒల్లు తెలియని జ్వరమే. ఆరోజు డాక్టర్ల సమ్మె ! డాక్టరు దొరకలేదు. స్వామివారి దగ్గరకువచ్చాం గరిటెడు పాలతో బాగుచేశాడు."

"అవి పాలు కావే. అమృతధారలు. ఇలాంటి కారణజన్ములుండబట్టే ఇంకా ధర్మం కుంటుతూనయినా నడుస్తుంది" అన్నది.

"చంద్రకళా ! ఇది విన్నావా ! మా శేఖర్ ఫారిన్ ఈ సంవత్సరం వెళ్తాడట '" అన్నాడ నడియను అతను.

"ఈ సంవత్సరం అంటే డిసెంబరు వరకే కదా "

"అవును నాల్గు నెలలు ఎంతలో వస్తాయి" అన్నదో స్త్రీ కంఠము

"మావాడు అమెరికా వెళ్తే కనకాభిషేకం చేయిస్తాను" అన్నది మరో స్త్రీ. ఇలా రక, రకాలుగా స్వామివారి మహిమలు మాట్లాడు కుంటూ వెళ్తున్నారు జనం

ఆదిత్య అయోమయంగా చూచి, లేచి వారితో మాట్లాడాలంటే శక్తి చాలటం లేదు.

"అందరికి అన్నీ చెబుతున్నారు నేనేంపాపం చేసాను ." ఒక స్త్రీ కన్నీరు, మున్నీరుగా ఏడుస్తూ నిరాశగా వెళ్తుంది

కృష్ణకుంత్ ఊద్చే మల్లమ్మట సాను భూతిగా ఆ స్త్రీ కళ్ళు ఒత్తింది

"ఏం కష్టం వచ్చింది తల్లీ ?"

"మా ఆయన తాగుబోతు ఉన్న భూములు అమ్ముతున్నాడు పిల్లలున్నారు నేనేం చేయను! అదికాక పిల్లడు రెండుసార్లు పరీక్ష తప్పాడు " అన్నది వల, వల ఏడుస్తూ.

"మరో రెండు వారాలు స్వామిని దర్శించు " సలహా ఇచ్చింది మల్లమ్మ ఆ స్త్రీలు వెళ్ళి పోయారు

ఆదిత్య ఓపిక చేసుకుని లేచి, ప్రక్కనున్న గుమ్మం గుండా లోపలికి తొంగి చూచాడు.

ఒకతను వాలు కుర్చీలో కూర్చుని ఎదురు స్టాండుపై ఉన్న పుస్తకం చదువుతున్నాడు ఆదిత్య నిలబడలేక తలుపుపై వాలిపోయాడు తలుపు కిర్రుమన్నది

"యెవరూ !"

"నే నే . ఇక్కడ పాటలు వినిపిస్తే " ఏం చెప్పాలో తెలియలేదు

"కళ్ళ మసకలా !" అతను నవ్వాడు అతని ఒంకర మూతి, మరింత ఒంకరబోయింది.

"యెందుకు ?"

యక్షగానం

'పాటలు భజనలు ఆ ప్రక్క జరుగుతాయి '

"అక్కడ చూచాను. భక్తులు చాలా మంది ఉన్నారు. మీరు ." అనుమానంగా చూచాడు ఆదిత్య.

"నా పేరు నందనరావు ముకుందాదేవి ఆదే శ్రీకృష్ణ పరమాత్మ భర్తను" అన్నాడు.

ఆదిత్యకు అతడిని చూస్తే చదువు సంస్కారమున్నట్టు అనిపించింది

"మనిషిని భగవంతుడని మీరు నమ్ముతారా !"

"యెవరయ్యా బాబూ. సి. ఐ డి వా?"

"మీ అనుమానం నిజం అయితే కనీసం రెండుసార్లు భోజనం చేస్తాను" అన్నాడు ఆదిత్య ఆర్తిగా.

"నేను లేచి ఇవ్వలేను. నువ్వు ఆకలిమీద ఉన్నట్టున్నావు ఆ బల్లమీద పండున్నది తీసుకో" అన్నాడు నందనరావు.

వద్దుసార్ ఆ భక్తులలో యెవరో కాసిన్ని పాలు పోసి పుణ్యం కట్టుకున్నారు" అన్నాడు.

"మా నీలిమే అయి వుంటుంది."

"నీలిమ ఆమె ఎవరండి ?"

'నా కూతురు బాబూ' అన్నాడు ఆయన

"మీకు " అతని చెయ్యివంక చూచాడు

"పక్షవాతం వచ్చింది బాబూ నీవెవరు?"

"మాది కరీమ్‌నగర్ జిల్లాసర్ బి కాం పాసయ్యాను మూడేళ్ళుగా ప్రయత్నించినా ఉద్యోగం దొరకలేదు "

"ఈ దేశంలో న్యాయంగా బ్రతికేవాడికేం దొరకదు బాబూ " నందనరావుతో కబుర్లు చెబుతుంటే, తండ్రి గుర్తుకువచ్చాడు ఆదిత్యకు

2

"అమ్మా ! అవతారం చాలించు."

కృష్ణపరమాత్మ కళ్ళు విప్పి చుట్టూ చూచాడు. అందరూ వెళ్ళిపోయారు. డబ్బుల పెట్టె పట్టుకుని నీలిమ నిల్చుంది

దూరంగా చీపురు పట్టుకుని మల్లమ్మ నిల్చుంది

"అమ్మా అవతారం చాలించు "

కృష్ణపరమాత్మ వరండానానుకుని ఉన్న హాల్లోకి వెళ్ళి అలంకారాలన్నీ తీసివేసి, నీలరంగు వెంకటగిరి చీర కట్టుకుని వేలుముడి వేసుకుంటూ వచ్చింది.

"టైమెంత నీలూ "

"పది, పది నిమిషాలు."

"అబ్బ ! ఈ రోజు త్వరగానే తెమిలింది." నడుము సవరించుకున్నది.

"అంతా ఊడ్చి గేటు వెయ్యి మల్లమ్మా "

"అట్టాగేనమ్మ .."

ముకుందాదేవి, కూతురితో ఇంట్లో అడుగు పెట్టేసరికి భర్త చదువుకుంటున్నాడు ప్రక్కనే ఉన్న కుర్చీలో పడి ఆదిత్య నిదురబోతున్నాడు

"అతనెవరండీ ?"

"నిరుద్యోగిట ముకుందా !"

"ఇక్కడెందుకు పడుకున్నాడు."

"లేచివెళ్ళే శక్తి లేక," అన్నాడు అతను

"అవునమ్మా. అర్చన జరిగేటప్పుడు వచ్చాడు," అన్నది నీలిమ ముకుందాదేవి మాట్లాడక లోపలికి వెళ్ళింది

"నీలూ ! మీ నాన్నగారిని తీసుకునిరా భోజనం చేద్దాం " అన్నదామె లోపలినుండి

"ఆ కుర్రాడు ఆకలిమీదున్నాడు నీలూ " అన్నాడు నందనరావు

"ఏం పేరన్నారు నాన్నా ?"

"ఆదిత్య అటమ్మా. కబుర్లలో బయట పడింది. నా హైస్కూల్ క్లాసు మేటు కమలాకరం కొడుకు." అన్నారాయన సంతోషంగా

"అలాగా !. . ఆదిత్యగారూ . ఓ ఆదిత్య గారూ."

ఆదిత్య ఉలిక్కిపడి లేచి కూర్చున్నాడు.

"పిలిచారా సర్ ?"

"సర్ ఏమిటయ్యా సర్. హాయిగా బాబాయ్ అను. మీ నాన్నను ఏడ్పించటానికి అన్న, అన్న అనేవాం."


"వస్తానండి." లేచాడు ఆదిత్య.

"భోజనం చెయ్యకుండానా ! మొదట వెళ్ళి స్నానం చెయ్యి" అన్నాను.

"థాంక్స్ .. సర్... కాదు అంకుల్."

"నీలూ ! నా బట్టలు చాలాకాలం క్రితం కుట్టించుకున్నవి పనికివస్తాయేమో చూడు. " అన్నాడు.

ఆదిత్య స్నానం చేసి వచ్చేసరికి నీలిమ బట్టలు తెచ్చి ఇచ్చింది వాళ్ళతో కూర్చుని భోజనం చేస్తున్నా అతని దృష్టి అంతా ముకుందాదేవి పైనేఉంది. ఆమె ఇబ్బందిగా చూచింది.



"భోజనం చెయ్యి" హెచ్చరించింది.

తల వంచుకున్నాడు అతని తలలో కంది రీగలు రొద పెడుతున్నాయి నిజంగా నిజంగా ఆమెను కృష్ణుడు ఆవహిస్తాడా! అదంతా నటనా! నటనే అయితే ఇందరు భక్తులు ఎలా గూడారు?

"ఆదిత్యా! మీ అమ్మకో తమ్ముడుండాలి." గుర్తు చేసాడు నందనరావు

"ఉన్నాడండి అతను పెద్ద కంట్రాక్టరు మాలాంటివారిని ఆయన కూలిగాకూడా అంగీకరించడు"

"మీ నాన్నకోసం వచ్చేవాడు" అన్నాడు.

ఆదిత్య మరోసారి ముకుందాదేవిని చూచాడు. ఆమె చిన్నగా చిరునవ్వు నవ్వింది

"చూడు బాబూ! నువ్వు యెవరో నాకు తెలియదు ఏ పని చేసేటప్పుడు, ఆ పనిలో శ్రద్ధ చూపించటం కనీస లక్షణం" అన్నది ఆ మాటలతో మార్దవమే తప్ప మరో భావం లేదు

భోజనాలు కాగానే ఆదిత్యకు పని కుర్రాడు వరండాలో పడక వేసాడు

ముకుందాదేవి, నీలిమ, వారి, వారి గదులలోకి వెళ్లారు. నీలిమ తలుపులు, కిటికీలు వేసింది తన వెదురు బొంగులు. పాలు అమ్మిన డబ్బు లెక్కచూచింది

వంద యాభై వెదురు బొంగులు అమ్ముడయ్యాయి

నలభై గ్లాసుల పాలు అమ్ముడయినా, లెక్క ముప్పై తొమ్మిదికే వచ్చింది అప్పుడు గుర్తుకు వచ్చింది. ఒక్క గ్లాసు పాలు ఆదిత్యకు ఇచ్చిందని. డబ్బులన్నీ బొత్తిగా పెట్టి, పది రూపాయలు, అయిదు రూపాయలు, రూపాయి నోట్లు విడిగా తీసి పెట్టింది. చిల్లరంతా ఒక సంచీలో వేసింది

మెల్లగా బీరువా తీసింది. బీరువాలో ఒక ప్రక్కన చిన్న తలుపుంది. అవి తీసి, అక్కడి నుండి ఏర్పడిన ద్వారంగుండా లోపలికి వెళ్లింది లోపల చిన్న స్టోర్ గది ఉంది. ఆ గదిలో వెండి గిన్నెలు, పళ్లాలు, బంగారు నగలు, డబ్బు ఉంది.

పది రూపాయలనోట్ల బొత్తి వాటి స్థలంలో, అయిదు రూపాయల బొత్తి వాటి స్థలంలో ఉంచింది. ఓ చిన్న నోటు పుస్తకం తీసి, ఆ నాటి డబ్బు వివరాలు రాసింది. వచ్చిన తరువాత యధావిధిగా బీరువా మూ సిం ది. ఆవులిస్తూ మంచంలో వాలిపోయింది. ఆమెకు అలసటగా ఉన్నది.

"నీలూ!"

ఆమె లేచి కూర్చుంది. తల్లి గుమ్మంలో నిలబడింది

"పిలిచావా అమ్మా?"

"అవును నీలూ. నా బ్రతుకులో సగ భాగం నీ గురించే నేను ఆలోచించాను ఆరాట పడ్డాను. నీకు పెళ్లి చేయాలని అనుకున్నాను" అన్నది.

"నువ్వు చేయాలనుకుంటే చేసుకునే వారుండవద్దా?"

"నీలూ"

"అవునమ్మా లోగడ మీరు రెండు మూడు ప్రయత్నాలుచేసారు 'మాకు మనుష్యుల పిల్లలు కావాలి, దేవతల పిల్లలు వద్దు' అన్నారు ఆ విషయాలు మరిచిపోయారా."

"ఇప్పుడు ఇక్కడి సంబంధం కాదమ్మా నా చిన్ననాటి స్నేహితురాలుంది అమెరికా నుండి వచ్చింది దాని కొడుక్కు అయితే, మాకు దూరంగా ఉంటావు."

"అమ్మా" దెబ్బతిన్నట్టు చూచింది

"అవును నీలూ నేను ఇంత శ్రమలకోర్చి నిన్ను కని, పెంచింది, నీ జీవితం గాలికి వదిలివేయాలని కాదు" అన్నదామె

"అది కాదమ్మా నీఅండగా ఎవరుంటారు వెదురుబొంగులు మరెవరికిచ్చినా ఆ కృష్ణ పరమాత్మ ఆగ్రహించడూ" అన్నదామె

"పిచ్చిపిల్లా" నవ్వింది ముకుందాదేవి ఆమె ముఖంపై విచిత్రమైన నవ్వు నర్తించింది

ఉదయం

ఆకాశం ప్రసవించింది
అరుణోదయమయ్యింది
కారు చీకటిని కరిగించి
కాంతిని ప్రసరించింది

నీటిలోని కలువ
రేకులు ముకుళించింది
గూటిలోని గువ్వ
రెక్కలు విదిలించింది
పచ్చని పర్ణాల మాటున
పవ్వళించు కుసుమం
ప్రభవించగ భానుడు
ప్రణమిల్లి విరిసింది

గరికమీద మంచు
ముత్యమై మెరిసింది
మేటి తరక పైడి
మెరుపు అయి నిలిచింది
పుడమితల్లి ఒడిలో
విశ్రమించు లోకం
పక్షుల 'సుప్రభాతాల'తో
లేచి ఒళ్ళు విరిచింది

— దొడ్లంకి వెంకట్రావ్.

"అవతారమే చాలిస్తాను"

"అవతారం చాలిస్తావా?" అదిరిపడింది నీలు.

"అవును అవతారమే చాలిస్తాను నీకోసం నేను ఎన్నో తప్పులు చేసాను నీలు అవతారం చాలించటం చాలా తేలిక రేపు సావిత్రివస్తుంది ఆ విషయమే చెప్పాలనుకుంటున్నాను" అన్నది గంభీరంగా

"సరే." అన్నది నీలు నిట్టూరుస్తూ ఆమెకు ఆ విషయం అంత సంతోషాన్ని కల్గించలేదు ప్రతి విషయానికి పరమాత్ముని అవతారమైనా తన సహకారం లేనిదే గడపలేని తల్లి, పక్షవాతంతో తీసుకుంటున్న తండ్రిని యెలా వదిలి వెళ్తుంది?

"నీలూ."

అదిరిపడి బయటికి వచ్చింది తండ్రి విపరీతంగా కదిలిపోతున్నాడు

"ఏమిటి నాన్నగారూ"

"ఏమిటో ఆ మాత్ర" అన్నాడు ఊపిరి అందనట్టు సతమతం అవుతూ

ఆమె మాత్ర ఇచ్చి మంచినీళ్ల త్రాగించింది అయిదు నిమిషాలకు పడుకున్నాడు

అలాగే అతన్ని చూస్తూ కూర్చుంది తండ్రి దిండు దగ్గర రామకృష్ణ పరమహంస జీవిత చరిత్ర దొరికింది

అది చదువుతూ అలాగే కూర్చుంది హాల్లోని గడియారం పన్నెండుసార్లు పిట్టలా అరిచింది ఆ గడియారం ముకుందాదేవి భక్తులు తెచ్చారు చెక్కతో చేశారు సరిగ్గా గంట, గంటకు చెక్కపెట్టె తలుపు తీసుకుని, ఒకచిన్న పిట్ట వచ్చి, కూసి పోతుంది

నీలిమ లేవబోయింది ఆమె పమిట నందనరావు భుజం క్రింద ఉంది

ఆమె విదిలించుకుని లేచింది దాంతో ఆయన మేలుకున్నాడు

"నువ్వింకా నిదురపోలేదా నీలూ!"

"ఇదిగో వెళ్తాను నాన్నా" లేచిందామె

"వారం రోజుల నుండి, రామకృష్ణ పరమహంస జీవిత చరిత్ర చదువాలని యెంతో ప్రయత్నం చేస్తున్నానా, ఎందుకో చదువలేక పోతున్నాను మీ అమ్మకు, నీకు భారంగా ఎన్నాళ్ల బ్రతుకాలో" ఆయన నిట్టూర్చాడు.

"నాన్నగారూ! ఆ మాటంటే నే నూరుకోను మొగవారికి తామే సంపాదించి, కుటుంబాన్ని నడపాలన్న అహంభావం ఎప్పుడు పోతుందో"

"అహం కాదు ఆవేదన, నా ఆవేదన నీకు అర్థం కాదు"

ఆమె ఏదో అనబోయేటంతలో కాలింగ్ బెల్ మోగింది ఏం జరిగిందోనని వెళ్లింది నీలిమ




Mudra/RTI/1267TEL

యక్షగానం

మల్లమ్మ కొడుకు 'అమ్మా' 'అమ్మా' అంటూ పిలిచాడు. కిటికీ తలుపులు తీసింది

"యెవరు యాదగిరీ ?"

"కంటాక్టర్ బాబమ్మా ."

"యెవరయితేనేం ? యాదగిరి ఉన్నాడు కదా" అని తలుపు తీసింది నీలిమ.

దాదాపు నల్గురు మోసుకు వచ్చారో యువకుడని అతని వెనుకే కంట్రాక్టరు కనకరాజు నిల్చున్నాడు.

"భగవంతుడేడి! . ఆ కృష్ణ పరమాత్మ ఏడి ?"

"కనకరాజుగారూ! అబ్బాయికి ప్రమాదంగా ఉన్నది హాస్పటలికి తీసుకువెళ్ళ." అన్నది నీలిమ

"వద్దమ్మా . ఆ మాటే అనకు ఆ స్వామి పాదధూళి చాలు "

"అమ్మ నిదురబోతుందండీ..."

"మీ అమ్మ నిదురబోతుందేమో ఆ భగవంతుడు ఎప్పుడూ భక్తులకు పలుకుతాడు పాహిమామ్. . రక్షమామ్. .పరమాత్మా . మా ఆత్మవు నీవే..." అంటూ పాట ఎత్తుకున్నాడు కనకరాజు

"భయంలేదు కనకరాజూ..." గుమ్మంలో ముకుందాదేవి నిలబడింది. కనకరాజు అమాంతంగా ఆమె కాళ్లపై పడిపోయి, దండకం చదివాడు

ముకుందాదేవి గ్లాసులోని పాలు అతని కిచ్చింది

"ఈ పాలు త్రాగించగల్గితే నీ కొడుకు నీవాడు,"

"అమ్మా " నీలిమ వారించబోయింది ముకుందాదేవి తీక్షణంగా చూచింది.

నీలిమ మాట్లాడక తమషా చూడసాగింది

యెలాగయితేనేం అతని చేత పాలు త్రాగించారు అరగంటకు అతను కదిలాడు.

"కనకరాజూ! భక్తిని వ్యక్తం చేసే శక్తి ఉండాలి అబ్బాయిని ఏదయినా నర్సింగ్‌హోమ్‌లో పెట్టండి" అన్నది ముకుందాదేవి

"ఆజ్ఞ భగవాన్ " అతను మరోసారి ఆమె పాదాలపై పడిపోయాడు.

ఆమె మౌనంగా వెనక్కు తిరిగింది భక్తులు వెళ్ళాక తలుపులు వేసి వచ్చేసరికి, పిట్ట బొమ్మ రెండుసార్లు కూచింది అలసటగా, ఎవరి పడకలు వారు చేరారు నీలిమను నిదుర వెలివేసింది— అటు, ఇటు, దొర్లింది. మనిషికి ఆలోచనా శక్తి లేకపోతేనే హాయి నిదురావస్థలో హాయిగా బ్రతికేస్తాడు, అనుకుంది.

(ఇంకా వుంది)



గంగాధర్
ఈతరం పిక్చర్స్
తప్పక చూడండి!
నేటి భారతం
SREE PUBS
కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం : కృష్ణ * నిర్మాత : పోకూరి వెంకటేశ్వరరావు
సంగీతం: చక్రవర్తి . ఫోటోగ్రఫీ: ఆర్. రామారావు . కూర్పు: చౌదుల సుబ్బారావు

ఉన్నట్టుండి షూటింగ్ కేన్సిల్ అయితే ...?

కృష్ణంరాజు :

"స్క్రిప్ట్‌లు చూసుకుంటాను...లేదా, డబ్బింగ్ వర్క్ చూసుకుంటాను."

చిరంజీవి :

"ఆ మాత్రం తీరుబడి దొరికితేచాలు— మా ఆవిడ్ని తీసుకొని ఎక్కడికైనా పారిపోతాను."

చంద్రమోహన్ :

"అక్కౌంట్స్ చూసుకుంటూంటాను. చిత్రగుప్తుడి లెక్కలైనా ఎప్పటికైనా తెములుతాయేమోగాని, నా ఖాతా పుస్తకాలతో ఊపిరికూడా సల్పనివ్వనంత పని..."

మురళీమోహన్ :

"ఇంటిల్లిపాదితో తమాషాగా కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేస్తాను."

మోహన్‌బాబు :

"అయ్యయ్యో ! ఈ షూటింగ్ హఠాత్తుగా కేన్సిల్ అయింది? ఆర్టిస్టుల ప్రాబ్లమా, మరేదైనానా ? ప్రొడ్యూసరు ఈ డేట్స్ మళ్ళీ ఎలా సంపాదించగలడు ? ఇలా ఆలోచిస్తూ ఎంతో బాధపడతాను. ఒకవేళ నిర్మాత అసమర్థతవల్ల కేన్సిల్ అయిందనుకోండి – నింపాదిగా మా ఇంటి పనులు చూసుకుంటాను. వర్షంవల్లో, పవర్ ఫెయిల్యూర్ లాంటి అనివార్య కారణాలవల్ల కేన్సిల్ అయితే, ఆ నిర్మాతకు ఇంకోరోజు కాల్‌షీటును ఎలా అడ్జస్ట్ చేయడమా అని ఆలోచిస్తాను."



"అన్నిరకాల పాత్రలూ ధరించారుగదా ఈసారి హీరోయిన్ వేషం వేద్దామన్న ఆలోచనలో ఉన్నట్టున్నారు !"



'మా ఇంటికి రండి'లో సుహాసిని

విజయబాపినీడు దర్శకత్వంలో మూడు చిత్రాలు

ప్రజల నాడి తెలిసిన విజయ బాపినీడు డైరెక్టర్‌గానూ బిజీ అయిపోయారు. చిరంజీవి, రాధిక నాయకా నాయికలుగా అల్లు అరవింద్ నిర్మించే చిత్రంలో రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య, గిరిబాబు ప్రభృతులు కూడా ఉన్నారు. అల్లూరి రాధాకృష్ణమూర్తి, కొమ్మన నారాయణరావు నిర్మించే శ్రీనివాస ప్రొడక్షన్స్ చిత్రంలో శోభన్‌బాబు, జయసుధ నాయకా నాయికలు. అశ్వనీదత్ నిర్మించే చిత్రానికి స్క్రిప్టు వర్క్ జరుగుతోంది.

ఏడిద నాగేశ్వరరావు చిత్రం "సితార"

"సాయినాథ్‌ను డైలాగ్ రైటర్‌గా పరిచయం చేస్తున్నాం" అన్నారు పూర్ణోదయా అధినేత ఏడిద నాగేశ్వరరావు. ఈయన "సాగర సంగమం" విజయోత్సాహంలో అక్టోబర్ 31న ప్రారంభంలో "సితార" చిత్రంలో సుమన్, శరత్‌బాబు, భానుప్రియ; సాక్షి రంగారావు, రాళ్ళపల్లి ఆదిగా గలవారు నటిస్తారు. ఇళయ రాజా సంగీతం; రఘు ఛాయ, తోట తరణి శిల్పంతో కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతను వంశీ వహిస్తారు.


ఆప్కో అందిస్తుంది మీకు పండుగ సోయగాలు
ముగ్ధమనోహరం, దేదీప్యమానాల మయం దసరా ఉత్సవం_ మిమ్ములను పరవశింపజేసే, శోభితులనుచేసే ఆనందోత్సవం. దుష్ట శిక్షణ శిష్ట రక్షణ జరిగినదీ దినం. అందుకనే విజయోత్సాహంతో జరుపుకుందాం మన మందరం. ఆప్కో_ రంగురంగుల, సంప్రదాయబద్ధమైన అందాలొలికించే వస్త్రాల సమ్మేళనం. పండుగ సమధికోత్సాహంతో వాటిని ధరించండి.
ఆప్కో చేనేతలు
APSHWCSL
ది ఆంధ్రప్రదేశ్
స్టేట్ హేండ్లూం వీవర్సు
కోపరేటీవ్ సొసైటి లిమిటెడ్
హైదరాబాద్-500 029.
kiron/apco/83f



మోహన్‌బాబు "పద్మవ్యూహం"

"తండ్రి కొడుకులుగా నేను తొలిసారిగా ద్విపాత్రలు నిర్వహిస్తున్నాను," అన్నారు మోహన్‌బాబు ఈయన నిర్మించే "పద్మవ్యూహం" చిత్రం షూటింగ్ సెప్టెంబర్ 28న మొదలైంది చంద్రమోహన్, ప్రభాకరరెడ్డి, గొల్లపూడి మారుతీరావు, గిరిబాబు, సాక్షి రంగారావు, చలపతిరావు, వేలు, వంకాయల, రాళ్ళపల్లి, శ్రీపల్లవి, ప్రభ, అరుణ, పుష్పలత తతిమ్మా ముఖ్య భూమికలు నిర్వహిస్తున్నారు ఎం డి సుందర్ కథకు సత్యానంద్ సంభాషణల కర్త సత్యం స్వరకల్పనలో ఆత్రేయ ప్రభృతులు గీతాల రాశారు పుష్పాల గోపీకృష్ణ ఛాయ, తోట శిల్పం, నందూరి గోపాల్ సహకార దర్శకత్వం, రవి కూర్పు నిర్వహిస్తున్నారు "తడవద్ద కొంత షూటింగ్ జరిపాం తక్కిన షూటింగ్ నవంబర్‌లో రాజమండ్రి దగ్గర జరుగుతుంది," అన్నారు డైరెక్టర్ జి.సి.శేఖర్.



'సంతానం'లో సుమలత

నటుడు నారాయణరావు చిత్రం

"హైదరాబాద్‌లో అక్టోబర్ 8 నుంచి 20 వరకు ఫస్ట్ షెడ్యూల్," అన్నారు. నారాయణరావు. ఈయన నిర్మిస్తున్న దమయంతి ఆర్ట్‌పిక్చర్స్ చిత్రంలో చిరంజీవి, విజయశాంతి, రోహిణి, గుమ్మడి, గొల్లపూడి మారుతీరావు, గోకిన రామారావు, అన్నపూర్ణ, జి.వి. నారాయణరావు ప్రభృత నటవర్గం. శోభ కథకు మధుమాటలు రాశారు. వేటూరి, గోపి గీతాలకు జె.వి. రాఘవులు స్వరకర్త. కేశవన్, కృష్ణమూర్తి, గౌతంరాజు, తరణి, నాగండ్ల, రఘు, రవికుమార్, మున్నగు సాంకేతిక వర్గంతో ఎస్. ఎ. చంద్రశేఖర్ స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహిస్తున్నారు


యస్. వెంకటరత్నం సమర్పించు
LAKSHMIPUBS.
కాలయముడు
నిర్మాత:
బాబు సూరపనేని
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం:
నందం హరిశ్చంద్రరావు
ఫొటోగ్రఫీ: యస్.వెంకటరత్నం సంగీతం: జె.వి.రాఘవులు
లక్ష్మీ ఫిలింస్


ఆపద్ధర్మంగా ఒకే ఒక్క అబద్ధమాడి
అష్టకష్టాల పాలైన ఓ హరిశ్చంద్రుడి కథ
మురళీమోహన్ సమర్పించు జయభేరి ఆర్ట్ ప్రొడక్షన్స్
Bhaskar
దేవి శ్రీదేవి
రాజాచంద్ర మాగంటి వెంకటేశ్వరరావు కిషోర్
చక్రవర్తి కె.యస్.హరి రాజగోపాల్
లక్ష్మీ ఫిలింస్

ఎ. ఎన్. ఆర్. కొత్త చిత్రాలు


★ దాసరి నారాయణరావు రచన, దర్శకత్వం, నిర్మాణంలో తయారయ్యే "నటసామ్రాట్" చిత్రాన్ని దాసరి పద్మ సమర్పిస్తారు.

★ డాక్టర్ శ్రీమతి శ్యామలమ్మ నిర్మించే శ్యామల ఫిలిమ్స్ తొలి చిత్రానికి సింగీతం శ్రీనివాసరావు దర్శకుడు.

★ బలివాడ తిరపతిరావు సమర్పణలో ఆర్. వి. కృష్ణారావు నిర్మించే అనూరాధా ఆర్ట్

నెల్లూరులో అక్కినేని జన్మదినోత్సవం సందర్భంగా జరిగిన జానపద నృత్య పోటీలలో మొదటి బహుమతి పొందిన కుమారి నాగమణికి మొమెంటో అందజేస్తున్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీ రాజగోపాలనాయుడు. నెఫ్జా సుందరరామిరెడ్డిని (మధ్యలో) కూడా చిత్రంలో చూడవచ్చు.





'తాండవ కృష్ణుడు'లో జయప్రద, అక్కినేని, అరుణ

సినిమా

కంబైన్స్ తొలి చిత్రానికి ఎ. కోదండరామిరెడ్డి దర్శకుడు. సి. హెచ్. శ్రీనివాసరావు నిర్మాణ సారథి.

★ కోడి రామకృష్ణ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో చెరుకూరి ప్రకాశరావు నిర్మించే మహీజా ఫిలిమ్స్ చిత్రం జనవరిలో మొదలవుతుంది. ఆత్రేయ రచయిత, ఎస్. రాజేశ్వరరావు సంగీత దర్శకుడు. నవకాంత్ ఛాయాగ్రాహకుడు. రవి సంకలనకర్త.

★ భీమవరపు బుచ్చిరెడ్డి నిర్మించే జ్యోతి ఆర్ట్ క్రియేషన్స్ 4వ చిత్రానికి సింగీతం శ్రీనివాసరావు దర్శకుడు.

సినిమా

కోడిరామకృష్ణ దర్శకత్వంలో వాచు శేషగిరిరావు చిత్రం

"నవంబర్ 10 నుండి 20 వరకు రెండవ షెడ్యూల్, డిసెంబర్ 1 నుండి 20 వరకు మూడవ షెడ్యూల్ ... దీంతో దాదాపు షూటింగ్ పూర్తయిపోతుంది," అన్నారు కోడి రామకృష్ణ. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో నాచు శేషగిరిరావు నిర్మించే హేరంబ చిత్ర వారి చిత్రం మొదటి షెడ్యూల్ సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 9 వరకు జరిగింది. కృష్ణంరాజు, రాధ, సుహాసిని, శరత్‌బాబు, రావుగోపాలరావు, గొల్లపూడి మారుతీరావు, నాగేష్, అల్లు రామలింగయ్య నటిస్తున్నారు. సత్యానంద్, వేటూరి, చక్రవర్తి, భాస్కరరాజు, జి. వెంకటరత్నం, పి. లక్ష్మణ్, ఎస్. సురేష్‌కుమార్, తాడి రంగవరప్రసాద్ తెరవెనుక కృషి చేస్తున్నారు.




'శుభముహూర్తం'లో సుహాసిని, మురళీమోహన్

ఎ.ఎన్.ఆర్.తో లక్ష్మీఫిలిమ్స్ కంబైన్స్ చిత్రం

"కేరళలో నవంబర్ 21నుండి షూటింగ్, హైదరాబాద్‌లో డిసెంబర్ 11 నుండి 31 వరకు జరిగే షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తయిపోతుంది," అన్నారు ఎ. కోదండరామిరెడ్డి. ఈయన దర్శకత్వంలో ఎన్.ఆర్. అనూరాధాదేవి నిర్మించే లక్ష్మీ ఫిలిమ్స్ కంబైన్స్ 7వ చిత్రంలో సుజాత, రాధిక, తులసి, జగ్గయ్య, సత్యనారాయణ, నూతన్‌ప్రసాద్, మమత ఆదిగాగలవారుంటారు. సత్యానంద్, చక్రవర్తి, నవకాంత్, భాస్కరరాజు, సదాశివరావు, రాధాకృష్ణ ప్రభృత సాంకేతిక వర్గంతో నంగుమూరు శ్రీనివాసరావు ఈ చిత్రాన్ని సమర్పిస్తారు.

హిప్నో థెరాపిస్టు డాక్టర్ వాసుతో ఇంటర్వ్యూ



డాక్టర్ వాసుగారి విద్యార్థులు అతిసులువుగా కొన్ని అద్భుతమైన ప్రదర్శన లిచ్చారు ఒక విద్యార్థి పదడుగుల దూరంలో వున్న పత్రికను చదివేడు మరో విద్యార్థి అరగంట సేపు ఐస్ బ్లాక్ మీద పడుకున్నాడు ఇంకో విద్యార్థికి చేతిలో బలంగా సూది గుచ్చితే అతనికి స్పర్శకూడా తెలియలేదు ఒక విద్యార్థి హిప్నాసిస్‌లో కళ్ళు మూతలుపడి వుండగా జేబు రుమాలు వాసనచూసి ఆ రుమాలు వాడిన వ్యక్తిని పదిమందిలో సులువుగా గుర్తించాడు ఒకడు ఒక గడియారం శబ్దాన్ని విని పది గడియారాల్లోంచి ముందు తనకిచ్చిన గడియారాన్ని అవలీలగా పట్టుకున్నాడు రోజుకు వంద సిగరెట్లు కాల్చే విద్యార్థి హిప్నాసిస్‌లో సిగరెట్ కాల్చలేక వాంతిచేసుకున్నాడు

ఈ విధంగా డాక్టర్ వాసు విద్యార్థులు అనేకమైన ప్రదర్శనలిచ్చి చూపేరు "హిప్నాటిజం నటన అవుతే మీరుకాని మీ సంస్థలోవున్న ప్రముఖ నటులు గాని దీనిని చేసి చూపండి" అని రఘురాంని విలదీసి అడిగేను 'దీనిని మా గురువుగారు మాకు 3 రోజుల్లో నేర్పేరు అనుమానం వుంటే మీరు కూడ విద్యార్థిగా చేరండి దీన్ని మీ అనుభవం మీకు ఋజువు చేస్తుంది'' అని నాతో అన్నారు

గురువులోవున్న విశ్వాసం, డాక్టర్ వాసులో వున్న ఆత్మవిశ్వాసం విద్యార్థులలో మూర్తీభవించింది

హిప్నోథెరపీ అంటే ఏమిటి ? దానివల్ల లాభమేమిటి ?

హిప్నాటిజం క్లాసులను చూశాను హిప్నోథెరాపీ కేసులుకూడా చూడాలనిపించింది

హిప్నోథెరాపీ చేయించుకోడం రోగికి చాల సులువు హిప్నోథెరాపిస్టుకు మాత్రం చాలా ఓపిక కావాలి శాంతం కావాలి పట్టుదల కావాలి

క్లాసులలోని విద్యార్థులు చాలా సులువుగా హిప్నాసిస్‌లోకి వెళ్తారు కానీ రోగులు హిప్నాసిస్ లోకి వెళ్ళడానికి చాలా టైము తీసుకుంటుంది రోగి డాక్టర్ వాసు వద్దకు వచ్చేటప్పటికి అనేక మంది స్పెషలిస్టులను చూసివస్తాడు తన రోగం తగ్గదేమోననే భయంతో వుంటాడు హిప్నాసిస్‌లోకి వెళ్ళలేనేమోనని సందేహపడతాడు ఈ భయ సందేహాలు రోగిని హిప్నాసిస్‌లోకి వెళ్ళకుండా చేస్తాయి వైద్యుడు ముందు ఈ భయ సందేహాలను తొలగించగల సమర్థుడై వుండాలి డాక్టర్ వాసు ఒక్కొక్క రోగికి ఒక్కోవిధంగా ధైర్యం చెబుతాడు ఒకరికి చెప్పిన పద్ధతి మరొకరికి పనికిరాదు ఎవరికి ఏ పద్ధతిలో చెప్పాలో ఏ పుస్తకంలోనూ వ్రాసి వుండదు అప్పటికప్పుడు రోగి మనస్తత్వంబట్టి అతనికి కావలసిన విధానం ఎన్నుకోవాలి నచ్చచెప్పాలి దీనికి వాగ్ధాటి కావాలి రోగియొక్క మనస్సును అర్థంచేసుకోగలగాలి ఆత్మవిశ్వాసం కావాలి

రోగులకు ఆత్మవిశ్వాసం కలుగచేయడానికి అప్పుడప్పుడు వారాలు, నెలలుకూడ పట్టవచ్చు అప్పటికికాని వారు హిప్నాసిస్‌లోకి వెళ్ళలేరు ఒక్కసారి హిప్నాసిస్‌లోకి వెళ్ళగలిగితే – తరువాత హిప్నోథెరాపీ మహిమ చూస్తే మన కళ్ళను మనం నమ్మలేం ఇది మాయా ? మహేంద్రజాలమా అనిపిస్తుంది

— చొక్కాపు వెంకటరమణ

'దశగీత గీతా సందేశమ్' కాసెట్ విడుదల సందర్భంగా మదరాసులో జరిగిన సభలో రచన, సంగీతం నిర్వహించిన శ్రీ పి బి శ్రీనివాస్, గానంచేసిన వైణిక విద్వాంసురాలు శ్రీమతి గాయత్రి, అధ్యక్షత వహించిన శ్రీ ఎం.ఎస్. రెడ్డిగార్లని చిత్రంలో చూడవచ్చు.



సినిమా

కె. ఎస్. ఆర్. దాస్ దర్శకత్వంలో "పులి దెబ్బ"

"స్వప్న ప్రియ అనే కొత్త నాయికను పరిచయం చేస్తున్నాం'' అన్నారు కె ఎస్ ఆర్ దాస్ ఈయన దర్శకత్వం వహించే పి ఎస్ ఆర్ పిక్చర్స్ "పులి దెబ్బ" తొలి షెడ్యూల్ సెప్టెంబర్ 12 నుంచి 19 వరకు జరిగింది నరేష్, శరత్‌బాబు, సుదర్శన్, త్యాగరాజు, కాంతారావు, పి ఆర్ వరలక్ష్మి, స్మిత నటిస్తున్నారు ఆదుర్తి నరసింహమూర్తి కథ, మాటలు రాశారు రాజశ్రీ గీతాలకు సత్యం బాణీలు కూర్చారు సాయిప్రసాద్ ఛాయ, సలీం నృత్యాలు, ఎం కృష్ణ శిల్పం, కె రామమోహనరావు కూర్పు నిర్వహిస్తున్నారు "సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 20 వరకు జరిగే రెండో షెడ్యూల్‌తోనే షూటింగ్ పూర్తయిపోతుంది'' అన్నారు నిర్మాత పింజల నాగేశ్వరరావు

సావిత్రి

సురాసర్మ

ఆ వేళ నర్మద ఆఫీసుకు రాగానే టేబుల్ మీద వున్న సుధీర్ శుభలేఖ, అందువెంట వచ్చిన వుత్తరం చూసి మొదట విభ్రాంతురాలైంది. వుత్తరం చదివిందో లేదో వెంటనే దుఃఖించకుండా వుండలేకపోయింది.

"అక్కా నీకేం భయం లేదు. నువ్వు లేనిదే నేనసలు పెళ్లి చేసుకోను. పెళ్లి కొడుకుని నేనేకదా. అమ్మకూ నాన్నకూ నచ్చచెబుతాను. నువ్వుమాత్రం తప్పకుండా రావాలి."

ఆ మాటలు చదివి వుండబట్టలేక దుఃఖించింది నర్మద. తన అనుంగు తమ్ముడు సుధీర్, తను మంచి చేసినా చెడ్డ చేసినా తనను సమర్థించే వాడు సుధీర్. తమ తల్లిదండ్రుల కన్నా తననే మిన్నగా ప్రేమిస్తుండే వాడు సుధీర్. అలాంటివాడి పెళ్లి తను లేకుండా— తన ముద్దు ముచ్చట్లకు దూరంగా జరగాలన్న మాట. సుధీర్ ఆహ్వానించవచ్చు. కానీ తను వెళ్లటం మాత్రం మాములు విషయం కాదు. పెద్దగొడవలవుతాయి. అందరి కళ్లూ తనవే హీనంగా చూస్తాయి.

నిజమే. జీవితంలో తను చేసింది తప్పే. తను కావాలని కోరుకునే చేసిందా తప్పు. చందూ గారిని తన జీవితంలోకి ఆహ్వానించటమే ఆ తప్పు. చందూతో తను విచ్చలవిడిగా వుండిపోవటమే ఆ తప్పు. అందుకు తనేం చెయ్యగలదు ? తనకూ అందరిలాగే వయసూ కోర్కెలూ వుండటం ప్రకృతి సహజమే. అందుకే తన వారందరూ దూరమైనా— సరేననుకొంది నర్మద. జీవితంలో తనకు మిగిలిన ఆప్తులు చందూ, వహీదా, సుధీర్ అనుకొంది.

* * *

ఎనిమిది మంది సంతానం గల ఇల్లు వారిది. తండ్రి నాగేశంగారు ఓ స్కూల్ హెడ్‌మాష్టరు. తల్లి చానమ్మ బొత్తిగా చదువులేని ఛాందసురాలు. ప్రభుత్వం వారు ఎంత నెత్తీనోరూ కొట్టుకొని వాపోతున్నా "మాదేముందీ ? అంతా ఆ భగవంతుడే యిస్తున్నాడు" అనే అనేక సంసారాల్లో వాళ్లదీ ఒకటి మొదట భగవంతుడి మీదికి తోసి సులభంగా తప్పుకొన్నా— తప్పేమిటో వూబిలోకి దిగబడిపోతేగాని తెలిసిరాదు మరి. ఎనిమిదిమందీ ఎదిగొచ్చేసరికి అసలు భీభత్సవం ప్రారంభమైంది.

నాగేశంగారికి ఏ నాలుగునెలల కొకసారోగాని జీతం డబ్బులు చేతికిరావు మాటికి నెలకు పది రూపాయల వడ్డీతో అప్పులు తెచ్చి సంసారాన్ని సాగదీస్తుండేవాడు. ఖాతా పట్టులో కూడ వడ్డీ కట్టి జమకట్టవలసి వచ్చేది. ఇంట్లో ఎప్పుడు తిన్నా పొట్టే పచ్చడికూడు, నీళ్లమజ్జిగ తప్ప, వారు పుష్టికరమైన ఆహారమంటూ ఏనాడూ కళ్లజూసేవారు కాదు ఫలితంగా రోగాలు, రొష్టులు నిరంతరం ఏదో వో రూపంలో ప్రత్యక్షమవుతోండేవి. వారికి పదకొండు మంది మొత్తం సంతానం. కానీ ముగ్గురు పిల్లలు బాగా ఎదిగొచ్చాకనే నిస్సహాయంగా మరణించారు. చానమ్మ పదకొండో సంతానం తర్వాత రోగిష్టి దానిలా సన్నబడి ఇక గర్భాలు ధరించటం మానేసి ఈ దేశాన్ని అప్పటి నుండీ రక్షిస్తుంది.

అయితే గుడ్డిలో మెల్ల అన్నట్టు నాగేశంగారు తన విద్యార్థులకు (వారు ఎంత బాగా రాసినా) మొదట మార్కులు వెయ్యకుండా బిగబట్టి మార్కులకోసం ట్యూషన్ చేరాలి అంటూ చాలామంది పిల్లలకు ఇంటివద్ద ట్యూషన్ చెబుతూ కొంతకు కొంత గడిస్తున్నా అవి రావణ కాష్టంలాటి అప్పులకు వడ్డీలకు చెల్లుబడి పోతూండేవి.

వాళ్ల ఇంట్లో ఎంత క్రమశిక్షణ లేకున్నా నాగేశంగారు పిల్లల చదువు విషయంలో మాత్రం కఠినంగా ఉండేవారు అందుకే వారందరికీ కాస్తో కూస్తో అయినా విద్య అబ్బింది

ఎనిమిది మందిలో మొదటి ఇద్దరూ మొగవారు వెంకట్రావుదు, సుందర్రావుడు, తర్వాత నర్మద, కావేరి, ఆ తర్వాత సుధీర్, తక్కిన ముగ్గురూ ఆడపిల్లలు

వెంకట్రావుడు, సుందర్రావుడూ ఇంటర్ కాగానే ఆర్ టీ, సీ లో గుమాస్తాగా నౌకరు, కండక్టర్‌గా నౌకరూ చేరిపోయారు. నర్మద ఇంటరు క్లాసులో పాసయింది తర్వాత చదువు తానంటే "నావద్ద డబ్బులు లేవు చాల్లే ఆ చదువు" అన్నారు నాగేశంగారు నర్మద అన్నయ్యల నడిగి చూసింది

"ఎందుకు నీకు డిగ్రీ చదువు? అంతకన్నా గొప్ప మొగుణ్ణి నాన్న తేగలడా నీకు ?"

నర్మద తన నేస్తం వహీదాతో చెప్పుకొంది. ఆమె టైపులో చేరమని సలహా యిచ్చింది "టైపు షార్ట్‌హ్యాండ్ అభ్యసించు ఎక్కడైనా వుద్యోగంలో చేరాకే డిగ్రీ కోర్సు చదవొచ్చు కదా ?" అంది అలాగే చేరింది నర్మద రెండు మూడేళ్ల వ్యధిలో టైపు, షార్ట్‌హ్యాండ్ హైయర్ కట్టేసి పాసయింది అదృష్టంకొద్దీ రోజుల్లోనే కలక్టరేట్‌లో ఇంటర్వ్యూ వొచ్చి సెలెక్ట్ అయి వుద్యోగాన్ని సంపాదించేసింది— స్టెనోగా.

అయితే అది జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో చెయ్యాల్సిన వుద్యోగం. —తముండేది అరవై మైళ్ల దూరంలోని ఆత్మకూరులో. తనకు తోడెవరుంటారు. అనుకొంది అప్పుడు "నేనున్నా నక్కా. నేను అక్కడే స్కూల్లో చేరేస్తాను. నీతో వుంటాను" అన్నాడు ఎనిమిదో తరగతి చదువుతున్న తమ్ముడు సుధీర్. నర్మద ఆనందంతో వొప్పుకొంది.

వహీదా అంతకు క్రితం సంవత్సరమే సేల్స్‌టాక్స్‌లో టైపిస్ట్‌గా సెలెక్టయి అక్కడ పనిచేస్తోంది. ఆమెకు వుత్తరం రాసుకొంది నర్మద. వహీదా ఎంతో సంతోషంతో స్వాగతం చెప్పింది మరు వుత్తరంలో.

నర్మద మరునాడే తమ్ముడు సుధీర్‌తో వచ్చేసింది. వహీదా బస్‌స్టాప్ వద్దకే వచ్చి తన యింటికి తీసుకెళ్లింది వాళ్లని వహీదాకు తల్లి, ఐదోతరగతి చదివే పదేళ్ల చెల్లెలు ఫరీదా వున్నారు. భర్త సివిల్ యింజనీరుగా అరబ్ ఎమిరేట్స్‌లో ఆరేళ్లనుండీ పనిచేస్తున్నాడు. రెండు నెలల కోసారి ఐదేసివేల డ్రాఫ్టు వహీదా పేరుతో పంపిస్తుంటాడట. వాళ్లకు ఘోషాలు, చాదస్తాలు లేవు. ఇంటికి పరదాలు అసలేలేవు. నర్మద యివన్నీ తెలుసుకొని ఎంతో ఆనందించింది.

"అదృష్టవంతురాలివే వహీదా" అంది.

నవ్వింది అందుకు వహీదా జాలిగా.

"ఎందుకే ఈ అదృష్టాలు. గురజాడ అప్పారావుగారేమన్నారో తెలుసా? అరసావుగింజలు అరిగించుకోలేని మన కడుపుకు ఎందుకిన్ని అష్టైశ్వర్యాలు అన్నారు. భర్త చెంత లేక పోయాక ఎన్ని అదృష్టాలుండి ఏం ప్రయోజనం చెప్పు. పట్టెడు మెతుకులతో తృప్తిపడే పేద వాడికుండే ఆనందం ఈ ఐశ్వర్యాల్లో లేవంటాడు గాలిబ్ ."

"మరి నీ భర్త అన్నేసి వేలు పంపిస్తూ వుండికూడా నువ్వీ టైపిస్టు వుద్యోగం ఎందుకు చేస్తున్నట్టు ?"

"నా స్వతంత్రం నాకుండాలి" అరమోడ్పు కన్నుల్లో గర్వం పొంగిస్తూ అంది వహీదా.

* * *

ఆ మరునాడే కలెక్టరేటుకు వెళ్లి జాయినింగ్ రిపోర్టిచ్చింది నర్మద సుధీర్‌ను హైస్కూల్లో చేర్పించింది ఓ రెండు గదుల ఇంటిని అద్దెకు తీసుకొని యింట్లో చేరిపోయింది. వుదయం పదింటికి యింత అన్నం కూరలు చేసిపడెయ్యటం, మధ్యాన్నానికింత టిఫిన్ చేసుకోడం, ఇంటికి తాళం వేసుకుని సుధీర్ స్కూలుకి తన ఆఫీసుకి బయలుదేరి వెళ్లటం. సాయంత్రానికి గూడు చేరుకోడం. మళ్లీ యింత వంటకు వడేసి సుధీర్‌కి పాఠాలు చెబుతూ కూర్చోటం యాంత్రికంగా అలవాటయినా వహీదాలాగే

తన స్వతంత్రత తను పొందినట్టు ఫీల్ కాజొచ్చింది.

"వహీదా భర్తలాగే సుధీర్ ని కూడా ఇంజినీరింగ్ చదివిస్తే ఓ ఇంజినీరవుతాడు. అతడిలాగే విదేశాలకువెళ్లే అవకాశం దొరికించుకుంటే తన తండ్రి చేసిన అప్పులన్నీ తీరిపోతాయి. ఇంట్లో ఆడపిల్లలకు వివాహాలవుతాయి తమ కుటుంబపు దరిద్రం తుడిచిపెట్టుకుపోవచ్చు" అని తలపోయసాగింది.

అనుకున్నట్టే సుధీర్ స్కూల్లో కాంపోజిట్ తీసుకునేలా చేసింది. స్పెషల్ కోచింగ్ యిస్తూపోయింది. నాలుగేళ్లు అనుకోకుండా గడిచిపోయాయి. సుధీర్ ఇంటర్‌లో ఫస్టుక్లాసులో పాసయిన ముగ్గురిలో తనూ ఒకడయ్యాడు నర్మద తమ్ముడ్నిచూసి గర్వించింది సెలవుల్లో ఇంటికి వెళ్లిన సుధీర్ తిరిగి అక్కవద్దకు వచ్చాడు.

"నాకు ఇంజినీరింగ్‌లో సీటు వచ్చినట్టే నక్కా" అన్నాడు.

"అదెలాగురా ?" అంది నర్మద ఆశ్చర్యపోతూ.

"ఆయనెవరో మహేశ్వరంగారట మన దూరపు బంధువులేనట హైదరాబాదులో అదేదో వ్యాపారం చేస్తున్నాట్ట నాన్నతో అమ్మతో వచ్చి మాట్లాడాడు".

"సీటు ఇప్పిస్తానన్నా ?"

"సీటు ఇప్పించటమేకాదు నా చదువుకయ్యే ఖర్చంతా ఆయనే పెట్టుకొంటాట్ట, నాకు ఉద్యోగం కూడా ఆయనే యిప్పిస్తాడట వాళ్ల అమ్మాయిని చేసుకోవాలిట".

"అమ్మాయిని చూశావా నువ్వు ?"

"ఆయన వెంటే ఆయన భార్య, వాళ్ల అమ్మాయి కూడా వచ్చారు మనింటికి. ఆ అమ్మాయికి పన్నెండేళ్లుంటాయి పరికిణీ, జాకెట్టు వేసుకొంది బాగానే వుంటుంది"

"అయితె వొప్పుకున్నావా నువ్వు ?"

"నాదేవుందక్కా ? నాన్నా అమ్మా వొప్పుకొన్నారు నాన్న తనకేమో అప్పులున్నాయన్నారు. ఆయన పదివేల రూపాయలు తన సూటుకేసులోంచి తీసి నాన్న కిచ్చాడు అదేదో పత్రాలట. రాసుకొన్నారు యిద్దరూనూ"

"అలాగా . అయితే నువ్వు హైదరాబాద్ వెళ్లిపోతావన్న మాట" నర్మద ఆదో విధమైన విగులుతో అంది—తమ్ముడి వైపు చూస్తూ

"మరేం చెయ్యనక్కా వెళ్లాలిగా చదవాలంటే. " అన్నాడు సుధీర్ దిగులుగా అమాయకంగా "వెంటనే నన్ను సర్టిఫికెట్సు తీసుకు రమ్మన్నారాయన"

నర్మద తనలో తాను చాలాసేపు యోచించసాగింది.

"మరిక్కడ నీకు తోడెవరుంటారక్కా ?" అన్నాడు సుధీర్ జవాబు చెప్పలేదు నర్మద.

"అయితే నేను వెళ్లనులే అక్కా ఇక్కడే నీ దగ్గరుండి బియ్యే కట్టుకొంటాను" అన్నాడు సుధీర్ ఆమెకోసం ఏ సాహసానికైనా వెనుదియ్యనట్లు.

నవ్వింది జాలిగా నర్మద. "నాకేంరా ! వుండగల్నులే నువ్వే... బాగా చదివి ఇంజనీరువి కావాలని నా కోరిక. అలాగే వెళ్లు . అయితే అప్పుడప్పుడూ వొచ్చిపోతూవుండు వుత్తరాలు రాస్తూవుండు."

"తప్పకుండా అక్కా నాకసలు వాళ్లింట్లో వుండటం, హైదరాబాదు సిటీలో బస్సుల కార్ల మధ్య వెడుతూ చదువు సాగించటం అంటే ఏమిటోగా భయమవుతోంది నువ్వు ఇంజినీరింగ్ చదవాలన్నావు నన్ను. ఈ విధంగానైనా సీటు దొరుకుతోంది. నేను అందువల్లనే వెళ్లదలిచాను"

ఆ మరునాడే తమ్ముడి జేబులో వద్దంటున్నా ఐదువంద లుంచుతూ రైలెక్కించింది నర్మద. రైలు కదిలి వెళ్లిపోయాక చాలా కష్టంగా యింటికొచ్చి చీకట్లో కూర్చునేసింది

* * *

నర్మద వుద్యోగంలో చేరి నాలుగేళ్లవుతోంది. చేరినప్పుడు ఏడువందలతో ప్రారంభమైన జీతం క్రమంగా వెయ్యి దాటింది. మొదట్లో నాన్నకు నాలుగు వందలు మనిఆర్డర్ చేస్తూ క్రమంగా యిప్పుడు ఆరువందలు పంపుతోంది. జీతం తీసుకోగానే మనిఆర్డర్ ఫారం పూర్తిచేసి వాళ్లే కష్టంలో వున్నారో అని వెంటనే పంపడం నర్మద అలవాటు, ముఖ్యంగా



తన తండ్రి ఏ బాధలు పడతాడోనని జాలి. తన తండ్రికొచ్చే జీతం, ట్యూషన్ డబ్బులు పదిమంది వుండే ఆ సంసారాని కేమాత్రం చాలవు పైగా తన అన్నయ్యలు వెంకట్రావుడూ సుందర్రావుడూ వివాహాలు చేసుకొని వేరే యిళ్లలో కాపురాలు వుంటున్నారు. తండ్రికి చిల్లిగవ్వకూడా యివ్వరు పెళ్లి కాకముందు కూడా సహం జీతం తిట్టుకొంటూ గొణుక్కొంటూ యిచ్చేవారు యిప్పుడదీ మానేశారు.

న్యాయంగా తన అన్నయ్యలు తన పెళ్లి చేసి తర్వాత వాళ్ల పెళ్లిళ్లు చేసుకోవలసింది. అలా చెయ్యలేదు వారు ఇరుగు పొరుగు బంధు వర్గం "చెల్లిలి పెళ్లి చెయ్యనిదే మీరెలా చేసుకొంటా"రని చెప్పిచూడిచినా వారు లక్ష్యపెట్ట లేదు "మేము సంపాదనపరులమయ్యాము మా పెళ్లి అయ్యాక ఆమె విషయం చూస్తాం" అన్నారు "మా చెల్లెలు యింకా చదువు కొంటోంది. ఆమె చదువయ్యేదాకా మేమెలా వూరుకోగలం" అన్నారు. నాగేశంగారు ఏమీ అనలేదు అదే మనుషులు మరితను ఇంటర్ పాసయి కాలేజిలో చేర్తానూ అంటే – "నీకన్నా ఎక్కువ చదువున్న భర్త దొరకటం ఎంత కష్టం" అంటూ తప్పుకొన్నారు

తన తలిదండ్రులు సైతం తను పంపే డబ్బులు తీసుకొంటున్నారేగానీ వాటిని ఏంజేస్తు

నీతి

న్నారో – తన వివాహ విషయం మాత్రం పట్టించుకోవడంలేదు. ఎలా ?... ఎంతకాలమని తను వివాహం లేకుండా వొంటరి జీవితం గడపాలి ? ఎలా ఈ విషయం తన తలిదండ్రు లకు తెలియజెయ్యడం ? తనే తను రాసుకొంటే ఏం బావుంటుంది. ఆ ఇంగితజ్ఞానం వారిలో వుండాలిగాని . తన అన్నయ్యలకు తన విషయ మసలే బట్టదు. తాము మాత్రం వివాహాలు చేసుకొని బాధ్యతలన్నీ తండ్రిమీదకు నెట్టేసి వూరుకొన్నారు. ఎంత స్వార్థపరులు వాళ్లు అనుకొని చాలాసార్లు బాధపడింది.

*　　　*　　　*

సుధీర్ వెళ్లిపోయి రెండేళ్లవుతోంది వుత్తరాలు మాత్రం రాస్తున్నాడు వాడు సెలవు లయితే వచ్చి ఒకే ఒక్కపూట మాత్రం వుండి ఏవో పనులున్నాయంటూ వెళ్లిపోతున్నాడు వాడు వాడు వెళ్లిపోయాక ఏదో వెర్రి కొట్టవచ్చి నట్లవుతుంది ఇంతేనా తన జీవితం అనుకొం టుంది.

తను యు. డి. గ్రేడ్ స్టెనో. ఇంతకన్నా పై దశకు పోవడం ఎందుకైనా మంచిదనుకొని సమయాన్ని వృథా చెయ్యకుండా డిపార్ట్‌మెంటు పరీక్షలు ఒకొక్కటే కట్టి పాసవుతూ వచ్చింది సూపర్నెంటు ప్రమోషన్ కోసం జిల్లా కలెక్టర్ గారితో మనవి చేసుకొంది.

ఆయన యాభై దాటిన జంటిల్‌మన్ తనను ఆప్యాయంగా చూసి నవ్వి – "అవకాశం వచ్చినపుడు చూస్తాను" అన్నారు, అంటూ తనను ప్రశ్నార్థకంగా చూసి – లేచి వెళ్లిపో బోతూ – "నీ వయసు ముప్పయి దాటుతుం దేమో కదా ఇంకా పెళ్లి చేసుకోవా ?" అన్నారు తనేం జవాబు చెప్పకుండా కనురెప్పలు వాల్చి కాలి బొటనవేలిని నేలకు మీటుతూ వుండి పోయింది ఆయన వెళ్లిపోయారు కానీ ఆయన అన్నమాట పాత రణాన్ని కత్తితో కెలికినట్లయింది.

నిజమే తనకు ముప్ఫయ్యేళ్లొచ్చాయి తను ఆరేళ్లుగా తన తండ్రికి వందలకు వందలు పంపుతోంది తనకు పెళ్లి చేసేస్తే తననుండి నెలనెలా చేతికొచ్చే ఈ ఆదాయం ఆగిపోతుందని తన వివాహ విషయమే పట్టించుకోకుండా వున్నాడా ?

ఏమిటి ఎట్లా తన జీవితానికి పరిష్కారం?

*　　　*　　　*

తనను ఒక ఆడిట్ సూపర్నెంటు సెలవు పెడితే ఆ సీటు చూసుకోమన్నారు ఆర్. డి. వో. గారు తాత్కాలికంగా! ఆడిట్ సెక్షన్ అంటే జిల్లా అంతా తిరుగుతుండాలి. పంచాయతీ బోర్డులు, జిల్లా పరిషత్తు, ట్రెజరీలు అన్నీ

తనిఖీ చేస్తుండాలి. నెలలో పదిహేనురోజులైనా క్యాంపులుంటాయి.

అప్పుడే చందుతో తనకు పరిచయం. ఎంత గొప్ప ఆకర్షణ వుంది చందూలో! అతడి నవ్వు, అతడి మాటలు తమాషాగా వుంటాయి. తనే చాలాసార్లు అతడి మొహంలోకి అలాగే చూస్తూ మాటలు పెట్టుకునేది. తన వునికిని గమనించాడేమో, నవ్వుతూ తనకు వివాహమైందనీ ఒక కుమారుడున్నాడనీ చెప్పుకున్నాడతడు.

చందూ ఎంత విజాయితీపరుడు అనిపించింది. "మీ అబ్బాయిని చూడాలండీ. మీరే ఇంతందంగా వున్నారు. మీ అబ్బాయెలావుంటాడో కూడా చూడాలి" అంది తను—చిలిపిగా చూస్తూ.

"దానికేం? ఓ సన్‌డే మా యింటికి రండి. మా ఆవిడ్నీ, మా అల్లరి వెధవనూ చూద్దురుగాని" అన్నాడతడు.

వాళ్ల ఆవిడ అంటేనే అదేదో ఈర్ష్య లాంటిది కల్గింది తనకు. ఇలాంటి మన్మధుడ్ని పొందాలంటే ఎన్ని జన్మల అదృష్టం కలిసి రావాలి ...

ఆ రోజు తమ ఆడిట్ పార్టీ కృష్ణాపురం ట్రెజరీ ఆఫీసు తనిఖీ చేసింది. కృష్ణాపురం ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్‌లో తమకు విడిది ఏర్పాటు చేశారు. తనకు మాత్రం వేరేగది ఏర్పాటు చేశారు. అది వెన్నెల రాత్రి. భోజనాలయ్యాయి. తక్కినవాళ్లు ఎనిమిదికాక ముందే ఆవులిస్తూ తమవులు వాల్చేశారు. చందూ మాత్రం వరండాలో కూర్చొని రీడర్స్ డైజెస్ట్ చదువుతున్నాడు — కాళ్లూపుకొంటూ.

"అలా ఏటివద్ద ఇసుకలో కూర్చొని వద్దాం కాసేపు" అంది నర్మద వొయ్యారంగా నిలబడి. చందూ చప్పున బుక్కు మూసేశాడు. రెండే క్షణాలు కళ్లు మూసుకొని యోచించాడు. మందహాసం చేస్తూ చప్పున లేచి — "పదండి" అన్నాడు. ఆ వెన్నెట్లో చాలా సేపే కబుర్లు చెప్పుకున్నారువారు. గదికి వచ్చేసరికి పదకొండయింది. చంద్రుడు మబ్బుల్లోకి పరుగులు తీస్తున్నాడు.

గెస్ట్‌హౌస్ చేరుకునేలోగా నర్మద మనసు పరిపరివిధాల ఆ చంద్రుడిలాగే పరుగులు తీస్తోంది. అతడితో కలిసి ఇలా నడిచి వస్తోంటే ఎంత గొప్ప అనుభూతి! ఈ వొంటరి బ్రతుకును చీల్చుకుని అతడిలో అతడి కౌగిలిలో యిమిడిపోయే అవకాశమే కలిగితే ఎంతహాయి! ముప్ఫయేళ్ల ఈ కన్నె బ్రతుక్కి ఎంత రిలీఫ్. అతడి కొంగల జుట్టుని అలా అలా నిమిరితే అతడి ఛాతీమీద మొహాన్ని బాధగా రుద్దేస్తూ ఈ దుఃఖాన్నీ బాధల్నీ అలా కొద్ది క్షణాలయినా మరిచిపోగలిగితే ..

"ఎక్కడికట్లా వెడుతున్నారు...వొచ్చేసింది మన గెస్ట్‌హౌస్" నర్మద కలలు ఆగిపోయాయి ఆ మాటలకి. బిడియంగా నవ్వింది.

"అరెరె మనవాళ్లంతా గురకలు తీస్తున్నారే అప్పుడే... మరి నే వొస్తాను నర్మదగారూ. మీరు మీ గదిలోకెళ్లి గడియపెట్టుకోండి" అన్నాడతడు.

నర్మద నసుగుతూ "అలాగే" అంది. కానీ వెంటనే—

"ఏమిటో కొత్త చోటు... ఈ గదిలో... ఒంటరిగా... నిద్దేరాదు" అంది.

"అయితే పదండి మీకు నిద్ర వచ్చేవరకూ మీ గదిలోనే కూర్చుంటాను."

అతడు నవ్వుతూ వచ్చి సోఫాలో కూర్చొన్నాడు— జీరో లైటు కాంతిలో... నర్మద అతడి పక్కనే వచ్చి కూర్చొంది, పడకమీదికెళ్లి పడుకునేబదులు... మోకాళ్లు గొంతుక్కూర్చొని తల అందులో యిరికించి చేతులు కట్టుకుని కూర్చొంది.

చందూ నవ్వుతూ "వెళ్లి తలుపు గడియపెట్టి రండి" అన్నాడు మెల్లగా.

నర్మద నసుగుతూ. "ఏమిటో నాకు తెలీదు" అంది.

అతడే లేచి వెళ్లి చప్పుడు కాకుండా బోల్టు వేసి వచ్చి ఆవిడ చేతుల్ని స్పృశించాడు ఆ రాత్రంతా నర్మద జీవితంలో మరువలేని తొలి మధురానుభవాలతో గడిచిపోయింది.

* * *

అలాంటి రాత్రులు అతడికోసం చాలావాటిని ప్రత్యేకించింది నర్మద. ఈ జీవితాని కింకేమీ అక్కర్లేదు. అతడితో పొందే ఆ కొద్ది క్షణాల అమర సుఖం చాలు అనుకొంది నర్మద ఇన్నాళ్లూ ఇన్ని వృధా రాత్రులు ఎందుకు గడిపానా అనుకొంది నర్మద.


పెళ్లి చేసుకొని బోలెడు కట్నాలూ, మామూళ్లూ, మర్యాదలూ రాబట్టిన మొగుడితో సైతం ఇలాంటి మధురానుభూతి ఎక్కడ లభిస్తుంది అనిపించింది. బోలెడు కట్టుబాట్లు, కూచుంటే తప్పు లేస్తే తప్పు.

చందూలో ఎవరిలోనూ లేని ప్రత్యేకతల్ని గమనించింది నర్మద. అతడు తన నెన్నడూ చులకనగా చూడలేదు. స్త్రీల నెలా ఆరాధనా భావంతో గౌరవించాలో అతడి కొక్కడికేతెలుసు. తనతో గడిపే ఆ చీకటి ఏకాంతంలో సైతం అతడు "మీరు" అనే సంబోధిస్తాడు. యం. ఏ పాసయ్యాడతను. ఆసక్తితో మళ్లీ లిటరేచర్ కట్టి చదువుతున్నాడతడు. సెలవు దినాల్లో షెల్లీ, కీట్స్, వర్డ్స్‌వర్త్ కవితల్ని వినిపిస్తూంటాడతడు. తన జీవితానికీ దివ్యానుభూతి చాలునను కొందినర్మద. పెళ్లీ, సంసారం, పిల్లలూ, రోగాలూ రొష్టులూ కన్నా ఈ జీవితమే హాయనిపించింది. అయితే లైంగికానుబంధంలో ప్రకృతి స్త్రీలో కొన్ని మార్పులూ, కష్టాలు కల్గించటం వల్ల నర్మద సైతం వాటిని ఎదుర్కోవలసి వొచ్చేది

తొలిసారి నెల తప్పినప్పుడు వహీదాతో చెప్పుకొంది నర్మద. వహీదా సానుభూతితో భుజం తట్టింది. డాక్టర్ వరలక్ష్మిగారి వద్దకు తీసుకుపోయింది. ఆవిడ సంగతులన్నీ చూచాయగా విని దయగా నవ్వారు. ఏవో టాబ్లెట్సు యిచ్చి ఇంజక్షన్ చేసి పరిస్థితిని మామూలుకు తెచ్చారు. ఇలా చాలాసార్లే ఎదుర్కోవాల్సి వచ్చింది నర్మదకు. ఎన్నిసార్లయినా డాక్టర్ వరలక్ష్మిగారు గౌరవాదరాలతో మందులిచ్చి తప్పిస్తుండేవారు. ధైర్యంచెప్పి పంపేవారు. ఒకరోజు వరలక్ష్మిగారితో దాపరికం లేకుండా అన్ని విషయాలూ చెప్పుకొంది నర్మద.

చందూ నర్మద వద్దకు తరుచు వస్తుండేవాడు. సంగతి తెలిసినప్పుడల్లా "ఇలాంటివి లోకానికి తెలీకుండా రహస్యంగా మరుగైపోవటం మన యిద్దరికీ క్షేమకరం నర్మదగారూ .." అనేవాడు.

నర్మద "అలాగే" అన్నట్టు తల వంచుకొని వుండిపోయేది.



"పోనీ మనిద్దరి ఈ బాంధవ్యాన్ని మాను కొని మామూలు స్నేహితుల్లా వుండిపోవటం వుచితమేమో. ." అనేవాడు ఒక్కోసారి.

అప్పుడు నర్మద వెంటనే అతడి చెయ్యి పట్టుకొని "వద్దు. ఈ బాంధవ్యాన్ని ఆగి పోనివ్వద్దు" అని సందేశమిస్తున్నట్టు సున్నితంగా నొక్కేది. మొహం పక్కకు తిప్పుకొని చాటుగా కన్నీరు పెట్టుకునేది. చందూ అది భరించనట్టు ఆవిడ చేతుల్ని తీసుకొని "లేదులే. ఇలాగే వుండి పోదాం" అన్నట్లు ఆప్యాయంగా నిమిరేవాడు.

* * *

సుధీర్ ఇంజనీరింగ్ కోర్స్ నాలుగో సంవత్సరానికొచ్చాడు. ఇప్పుడు ప్రతి మూడు నెలలకొకసారి వచ్చి నాలుగైదు రోజులు వుండి వెడుతున్నాడు. రెండుమూడు తడవలు అతడు వచ్చినప్పుడు చందూ యింట్లో వుండటం చూశాడు. కొత్తలో ఎవరో ఏమో అనుకొన్నాడు కానీ ఒకతడవ "ఆయన ఎవరు, తరుచుగా ఎందుకొస్తుంటాడు" అన్నాడు సుధీర్.

నర్మద తన తమ్ముడికి ఎలా చెప్పాలోనని సందేహిస్తూ కొద్దిక్షణాలు నవ్వుతూవూర్కొండి పోయింది చివరకు "వారు చాలా మంచివారురా. వారొచ్చినప్పుడల్లా ఈ దిక్కుమాలిన వొంటరి జీవితానికి కాస్త రిలీఫ్‌గా వుంటుంది నాకు" అంది తమ్ముడి మొహంలోనికి కళ్ళు పెట్టి ఆత్మీయతగా చూస్తూ.

నూనూగు మీసాల నూత్న యవ్వనంలో కొస్తున్న సుధీర్ అర్థం చేసుకొంటున్న వాడిలా మౌనంగా యోచిస్తూ వుండిపోయాడు. తర్వాత వచ్చినప్పుడు ఇక ఆ ప్రస్తావనే చెయ్యలేదు అతడు

మరొకవైపు యల్ టీ పరీక్షల కోసం చందూ సెలవుపెట్టి తిరుపతి వెళ్ళిపోయాడు. అతడికా లిటరేచర్ పరీక్షలు అంత సరదా

"నేనొక నెలవరకూ కనిపించను" అన్నాడు నర్మదతో, వెళ్ళేరోజున.

అతడేమో వెళ్లిపోయాడు కానీ నర్మద జీవితంలో అసలు భీభత్సం అప్పుడే ప్రారంభ మైంది ఆఫీసుకు సెలవుపెట్టి హాస్పిటల్‌లో అడ్మిట్ అయిపోయింది ఆమె వెంట వహీదా ఆమె తల్లిగారూ వున్నారు ఐదునెలల తర్వాత చెయ్యాల్సిన గర్భస్రావం కావడంతో నర్మద స్థితి ప్రమాదంలో పడిపోయింది ఒక వైపు సెలైన్ ఎక్కిస్తున్నారు మరో వైపు టెంపరేచర్ డౌన్ అవుతూంది పల్స్ దొరకటంలేదు. డాక్టర్ వరలక్ష్మమ్మగారు, నర్సులు తంటాలు పడుతున్నారు

"ఎలా వుంది మేడమ్" అని ప్రతి అర గంట కొకసారి ప్రశ్నిస్తూంది వహీదా

"మా ప్రయత్నాలు మేము చేస్తున్నాం. . ఫర్వాలేదు . వాళ్ల పేరెన్ట్స్‌కి టెలిగ్రామ్

చెయ్యి" అన్నారు డాక్టర్. సమయం రాత్రి పదకొండు ...

గుండెలు ధ్వనిస్తూ వహీదా తల్లిని సాయం తీసుకొని పోస్టాఫీసుకి వెళ్లి వెంటనే టెలిగ్రామ్ యిచ్చి వచ్చింది. వస్తూనే డాక్టర్‌ని ప్రశ్నించింది వహీదా.

"ఎలా వుంది మేడమ్..."

"ఇంక ఫర్వాలేదు. టెంపరేచర్ వస్తూంది. అయితే ఈవిడ బాగా దెబ్బతిన్నది. అనుకోని రక్తస్రావమైంది. ఒక నెల రోజులు బాగా పుష్టికరమైన ఆహారం తీసుకొంటూ రెస్టు తీసుకోవాలి" అన్నారావిడ.

"అలాగే మేడమ్..." అంది వహీదా.

* * *

తెల్లవారి తొమ్మిది గంటలకు నాగేశం గారూ, చానమ్మ, వెంకట్రావుడు, సుంద ర్రావుడు... వచ్చారు. నర్మద బెడ్డుమీద మగతగా పడుకొనివుంది ఆమె పక్కనే వహీదా, స్టూలు మీద ఆమె తల్లి కూర్చున్నారు.

"ఏవమ్మా ఎలా వుంది" అని ప్రశ్నించారు నాగేశంగారు

తండ్రివైపు అదో విధమైన బలహీనపు చూపు చూసింది నర్మద. వెంటనే మొహం పక్కకు తిప్పుకొంది విచారంగా. ఎవ్వరూ ఏం జవాబు చెప్పలేదు.

"ఏమిటే అసలు జబ్బేమిటే,?" అంది చానమ్మ నర్మద తలవైపు కూర్చుంటూ.

నర్మద తల్లి వొళ్ళో మొహం పెట్టి నిశ్శబ్దంగా దుఃఖించింది.

అప్పుడే డాక్టర్ వరలక్ష్మిగారొచ్చారు అక్కడికి

లేచి నిల్చొని నమస్కారం చేసింది వహీదా విధేయతతో

"నిన్న టెలిగ్రామ్ ఇచ్చాము మేడమ్. వీరే నర్మద పేరెన్ట్స్ ... ఇప్పుడే వచ్చారు" అంది

"అసలు జబ్బేమిటి డాక్టర్‌గారూ .. వీళ్లెవరూ చెప్పరేమిటి ?" అంది చానమ్మ.

డాక్టర్ నవ్వారు అందుకు.

"ఏవుందమ్మా! స్త్రీకి సహజంగా ఎదు రయ్యే ప్రమాదమే. మీ అమ్మాయికి ఐదునెలల గర్భం అబార్షన్ చెయ్యాల్సొచ్చింది."

"రామ రామ ఇదేం పాపిష్టికాలం దీనికి" అని చెవులు మూసుకున్నారు నాగేశంగారు.

"మా కొంపకు చెడబుట్టావుకదే పాపిష్టి దానా" అంటూ ఆక్రోశించింది చానమ్మ.

"వూళ్లోనే అయివుంటే నిన్ను ముక్కలు ముక్కలుగా నరికేసి వుండేవాడ్ని" అన్నాడు వెంకట్రావుడువురుముతూ.

"ఛీ ఛీ మా వంశానికే చెడ్డపేరు తెచ్చావు తుచ్ఛరాలా ." అన్నాడు సుందర్రావుడు

"నీ తర్వాత ముగ్గురు పెళ్ళి కావల్సిన చెల్లెళ్లున్నారన్న జ్ఞానమైనా లేకపోయింద నీకు ?" అన్నాడు వెంకట్రావుడు.

నాగేశంగారు మాట్లాడలేదు "హయ్యో" అంటూ ముఖం చేతుల్లో దాచుకున్నారు...

వరలక్ష్మిగారు వారివైపు కోపంతోనూ సానుభూతితోనూ చూశారు రెండు క్షణాలు.

"ఆగండి. నేను చెబుతాను. నర్మద నా బిడ్డలాంటిది నాతో తన కుటుంబ విషయా లన్నీ చెప్పుకొంది."

"ఏం చెప్పుకొందమ్మా ? ఎవడితో నా వెధవ సంబంధముందని చెప్పుకొందా ?" అంది చానమ్మ...

"ఊఁ! ఆ విషయంకూడా చెప్పుకొంది."

"చెప్పుకుంటే మీరు బాగా దాన్ని ప్రోత్స హించారన్నమాట." అన్నారు నాగేశంగారు.

"ప్రోత్సహించలేదు. ఖండించలేదు. కానీ అలాంటి విషయాల్ని మానవతా దృష్టితో చూడటం మా వృత్తి ధర్మం'"

"పోనీ దాన్ని చీవాట్లయినా పెట్టకూడదా మీరు ?" అన్నాడు వెంకట్రావుడు.

వరలక్ష్మిగారు అతడివైపు సూటిగా చూశారు.

"ఎవరు బాబూ నువ్వు ? బహుశా మీరిద్దరూ నర్మదకు అన్నయ్యలేనా?" అన్నారు.

"అవును" అన్నాడు సుందర్రావుడు దర్పంగా.

"మీకెలా బుద్ధిలేదయ్యా? ఇరవై రెండేళ్ల చెల్లాయిని యింట్లో వుంచుకొని మీ పెళ్లిళ్ల మీరు చేసుకోటానికి ? ఈనాడు ఆమె నీతి నియమాల్ని గురించి మాట్లాడే నాలుకలు మీకెలా వున్నాయి ?? మీ స్వార్థం మీరు చూసుకొన్నారు ఆనాడు సిగ్గులేదూ మీకూ ??"

"నా బిడ్డలు వుద్యోగస్తులయ్యారు పెళ్లాడారు తప్పేమిటి ?" చానమ్మ అన్నది.

"తప్పులేదమ్మా మరి నీ బిడ్డ నర్మద కూడా వుద్యోగస్తురాలేకదా ?" అన్నారు వరలక్ష్మిగారు.

"అయినంత మాత్రాన నీతి తప్పటమేనా?" అన్నారు నాగేశంగారు.

"ఏమయ్యోయ్! ముసలాయనా ? అసలు నీతి అంటూ నీకు వుందా! అది చెప్పు మొదట ?" అంతవరకూ మిన్నకున్న వహీదా తల్లి నడుముమీద చెయ్యేసి చేతో దెప్పుతూ ప్రశ్నించింది.

"ఆగమ్మా నేను మాట్లాడతాను" అంటూ రెట్టించింది వహీదా.

"ఉద్యోగంలో చేరిన ఆరేళ్లనుండీ నెలనెలా తప్పకుండా ఆరొందలు ఏడొందలు పంపు కొంటోంది కదా ? ఈ వాళ నీతిని గురించి మాట్లాడుతున్న నీ కన్న కొడుకులే చిల్లికాణీ యివ్వకుండా మీ ఖర్మానికి మిమ్మల్ని వొదిలారు కదా ? మీరెలాంటి కష్టాలు పడుతున్నారోనని

సంపూర్ణ పోషకాహారంలో అన్ని పోషక పదార్థాలు సరియైన పాళ్ళలో వుండాలి...



సిరిలాక్ సంపూర్ణ పోషకాహారాన్ని సిద్ధం చేస్తుంది— రుచికరమైన విధంగా.

మీ పాపకి నాలుగు నెలలు నిండి ఘన పదార్థాలు తీసుకోడానికి సిద్ధంగా వున్నప్పుడు, సిరిలాక్ గురించి మీ డాక్టర్‌ని సంప్రదించండి మీ పాపకి సిరిలాక్ ఆహారంగా యిచ్చిన ప్రతి పర్యాయము సంపూర్ణ పోషకాహారం యిచ్చామనే నమ్మకం మీకు మరొకసారి కలుగుతుంది

అనగా సిరిలాక్ యిచ్చిన ప్రతి పర్యాయము ఒక ఘన ఆహార పదార్థం నుంచి అవసరమైన అన్ని పోషకాలు. మాంసకృత్తులు, కాలరీలు, పాపకి లభిస్తున్నట్లే. అది యిస్తూ పోషక పదార్థాల లోపం తొలగించడానికి మరొకటి ఇవ్వవలసిన అవసరం లేదు.

గోధుమ పిండి, పూర్తి మీగడ పాలు, పంచదార రుచికరంగా కలిపి వుండడం చేత సిరిలాక్‌కి ఈ సంపూర్ణ పోషకత్వం, రుచి లభించాయి. శరీర నిర్మాణానికి మాంసకృత్తులు, శక్తికి పిండి పదార్థాలు, క్రొవ్వు పదార్థాలు, అన్ని విధాల పెరుగుదలకి అత్యంత అవసరమైన విటమిన్లు, ఖనిజాలు సిరిలాక్ అందచేస్తుంది.

మీ పాపకి సిరిలాక్ యివ్వండి—పాప బాగుగా, ఆరోగ్యంగా పెరగడానికి.



సిరిలాక్®

పాలు వుండనే వున్నాయి



సిరిలాక్ తయారు చెయడం ఎంతో సులభం దీనిని ముందుగా మరగబెట్టిన, గోరువెచ్చటి నీటికి చేర్చండి. కలపండి వడ్డించండి

SAA/FSL/C/2670 TEL

NESTLÉ.


ప్రేమ్ సబ్బుతో స్నానం
రోజంతా ఉల్లాసం
మీ శరీరమునకు మృదుత్వమునిచ్చి సహజ
సౌందర్యమును పెంపొందించు సబ్బు ప్రేమ్.
దీని స్వచ్ఛమైన నురగ, పరిమళము
మీ మనసును పులకింపజేయును.
PREM
Prem
REFRESHING SOAP
గులాబి మరియు ఆకుపచ్చ
రంగులలో లభించును
జయలక్ష్మి
గుంటూరు వారి తయారీ
Imageads M-1783


"విద్యా దదాతి వినయం" అంటారు పాండిత్యం ఎంత ఎక్కువగా ఉంటే, వినయంకూడా అంత ఎక్కువగా ఉండాలి అహంకారం ఉంటేమాత్రం అనర్థం తప్పదు

అతి పురాతనమైన కాలంలో పాండ్య దేశాన్ని పాలిస్తూ ఉండిన ఒక రాజునకు పండితులూ, కవులూ అంటే వల్లమాలిన గౌరవం. ఆయన ఆస్థానంలో గొప్ప పండిత కవులు ఉండేవారు. ఎవరైనా పండిత కవులు ఆస్థానానికి వస్తే వారిని ఆస్థాన కవులు పరీక్షించి, యోగ్యులని నిర్ణయిస్తేనే రాజు వారికి తగిన బహుమానాలిచ్చి గౌరవించేవాడు.

ఒకప్పుడు ఆ దేశంలో తీరని కరువు సంభవించింది. తిండికిలేక ప్రజలు ఇతర దేశాలకు పోతూ ఉండేవారు. ఆ నగరంలో ఒక శివాలయంలో ఉన్న ఒక పూజారి, ఆ వూరు విడిచి వెళ్ళిపోవుటకు సిద్ధపడి, తాను పూజిస్తున్న శివునికి తన పరిస్థితి విన్నవించి, పోవుటకు అనుమతిని కోరాడు ఆ భక్తుని యెడల అభిమానంగల శివుడు అతనికి ధైర్యం చెప్పి కవిత్వం వ్రాసి యిచ్చి "దీన్ని రాజాగారి ఆస్థానంలో నీ కవితగా చదువు. ఆయన నీకు గొప్ప బహుమానం ఇస్తారు దానితో ఈ కరువు రోజులు గట్టెక్కించవచ్చు" అని చెప్పి, కవిత్వం వ్రాసి యిచ్చాడు పూజారి రాజాస్థానానికి వెళ్ళి, ఆ కవిత్వం వినిపించాడు. అందులో "వనిత కేశపాశం సహజ పరిమళం గలది" అని వర్ణన ఉన్నది.

"ధర్మపథం"

ములుసు వేంకటరమణయ్య



అహంకారం అనర్థానికి మూలం.

ఆ ఆస్థానం ప్రధాన పండితుడైన నక్కీరుడు "ఇది తప్పు వనిత కేశాలకు సహజ పరిమళం ఉండదు" అని చెప్పాడు. ఆ పూజారి "ఇది మహేశ్వరుడు వ్రాసిన పద్యం, ఆయన పంపగా వచ్చాను. తప్పొప్పుల సంగతి నాకు తెలియదు" అన్నాడు. అతనికి బహుమానం ముట్టకపోగా, అవమానం కూడా జరిగింది

ఆ శివభక్తుడు గుడికి పోయి, జరిగినది త్రినేత్రునికి విన్నవించాడు. ఆ దేవునికి నక్కీరునిపై కోపం వచ్చింది. తొందరగా స్వయంగా రాజాస్థానానికి వచ్చి నక్కీరుని కోపంగా చూస్తూ "నేను చెప్పినది తప్పంటావా ?" అని అడిగాడు వచ్చినవాడు త్రినేత్రుడని తెలిసికూడా, నక్కీరుడు, తాను మహాపండితుడననే దురహంకారంతో "మూడు కన్నులతో కాదు. తలచుట్టూ కన్నులు పెట్టుకొని కోపంతో చూచినా తప్పు తప్పే! ఒప్పు ఎలా అవుతుంది ?" అన్నాడు. శివుడు "పార్వతి కేశబంధం సహజ పరిమళం గలదే!" అంటూ తన్ను ఎదిరించిన నక్కీరుడు కుష్ఠురోగ పీడితుడగునట్లు శపించాడు.

అప్పుడు నక్కీరుడు తన తప్పు తెలుసుకొని తన తప్పు క్షమించి శాపం మళ్లించాలని త్రినేత్రుని పాదములపై పడి ప్రార్థించాడు. కరుణామయుడగు ఆ దేవుడు "కైలాసాన్ని దర్శించగా, నీ రోగం పోతుంది" అని అనుగ్రహించాడు. నక్కీరుడు పెక్కు దేశాలు తిరిగి, నానావస్థలూ పడి, తుదకు దక్షిణ కైలాసమైన శ్రీకాళహస్తిని దర్శించి శాప విముక్తుడైనాడు

పాండిత్యం కేవలం పనికిరాదు. అహంకారం ఉండకూడదు. వినయం ఉన్నప్పుడే పాండిత్యం రాణిస్తుంది. ★

జీతం తీసుకొన్న మరుక్షణమే మీకు నర్మద ప్రేమాభిమానాలతో పంపుతూ వస్తూంది కదా? ఆమె పంపిన డబ్బులో నెలకు కనీసం రెండు వందలు బ్యాంకులో వేసి వుంచినా గొప్ప మొత్తం జమపడి ఆమె పెళ్లి ఏనాడో ఎంతో ఘనంగా అయివుండేదికదా ?" అంది వహీదా

నాగేశంగారు దుఃఖ వదనం పెట్టారా మాటలకు.

"నా దరిద్రం ... నా అప్పులు నన్నలా చెయ్యనివ్వలేదు ... " అన్నారాయన.

"ఎందుకుంటుంది సర్ దరిద్రం ?? అంతమంది పిల్లల్ని అంత దరిద్రంలో మునిగి తేలుతూ ఎందుకున్నారు మీరు ?? మీరొక స్కూలుకి హెడ్ మాష్టరు మీరిచ్చే క్రమశిక్షణతో పిల్లల్ని వుత్తమ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దవలసినవారు మీరు. మీరే ఎనిమిదేసి మంది పిల్లల్ని కంటుంటే ఈ దేశంలో న్యాయం, ధర్మం, నీతిలాంటి వాటికి చోటెలా వుంటుంది సర్ ??"

"నర్మద కూడా అందరిలాంటి వుప్పు

నీతి

కారం తినే మనిషేననీ, ఆవిడకూ వయసు కోర్కెలూ వుంటాయన్న యోచన మీకెవ్వరికీ లేకపోయిందా ? ముప్ఫయ్యేళ్ళు దాటిపోతుంటే ఆమె మాత్రం ఎంతకాలం వొంటరితనాన్ని సహించగలదు చెప్పండి ?" అన్నారు డాక్టర్

అందుకు నమస్కారం పెట్టారు నాగేశంగారు చేతులెత్తి డాక్టర్‌కు ..

"మీరన్నది వాస్తవం అమ్మగారూ! తప్పంతా నాదే ఇంతమంది పిల్లల్ని బాధ్యతా రహితంగా కనటం నా మొదటి తప్పు ఎదిగిన అమ్మాయిని యింట్లో వుంచుకుని మొదట కుమారుల పెళ్లికి సమ్మతించటం రెండవ తప్పు. అయితే అందులోకూడా నా స్వార్థం లేకపోలేదు నా కుమారులకు వచ్చిన కట్నకానుకల్ని నేనే యధేచ్ఛగా వాడుకొనేశాను అన్నిటికన్నా పెద్ద తప్పు మా నర్మద పంపుకొంటున్న డబ్బును పొదుపు చేస్తూ దాన్నొక యింటిదాన్ని చెయ్యక పోవడం ...!"

అయిందేదో అయింది. ఇక మేము వెళ్లిపోతున్నాం. మాకూ దానికీ మాత్రం యిక ఎలాంటి సంబంధాలు వుండవని తెలుసుకోండి పదండ్రా – పదండి" అని వెనుదిరిగారాయన.

వాళ్లు అందరుకూడా ఆయనతో తిరిగి చూడకుండా వెళ్లిపోయారు – నీతి నియమాల్ని కాపాడుకుంటున్న ధర్మబద్ధుల్లాగా!

ఆనాటినుండీ నర్మదతో వాళ్ళు పూర్తి తెగతెంపులు చేసుకొన్నారు. నర్మద కూడా తనకెవ్వరూ లేరనుకునే ఖచ్చితంగా వుండిపోయింది. మరి రెండేళ్లు గడిచాయి. సుధీర్ ఇంజనీరింగ్ కోర్స్ పూర్తిచేసుకొన్నాడు. అతడి మామయ్యగారు హైదరాబాదులోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్‌లో అతడికి వుద్యోగం సంపాదించి పెళ్లి నిశ్చయించారు.

* * *

శుభలేఖతో సుధీర్ వ్రాసిన వుత్తరాన్ని చదివి దుఃఖించకుండా వుండలేకపోయింది నర్మద అందుకే! ★

సీరియల్

మూగ ముత్యాలు

యలమంచిలి ఝాన్సీలక్ష్మి

జరిగిన కథ — 13: సారధి, విజయ ఒకరిపై ఒకరికి గల ప్రేమను వ్యక్తం చేసుకుంటారు సారధి హైదరాబాదుకు రాగానే శశిరేఖ తను శ్రీనివాసును పెళ్లి చేసుకోబోతున్నట్లు చెపుతుంది అది విని బాధపడతాడు సారధి శ్రీనివాస్ ప్రవర్తనకు అసహ్యపడి అతడిని వెళ్లిపొమ్మని శాసిస్తుంది శశిరేఖ. ఆషా, సలీమ్‌ల పెళ్లి నిశ్చయమవుతుంది. రేఖ కోసం వచ్చిన శ్రీనివాస్ సీతను చూస్తాడు రేఖ మాటలకు తికమకపడతాడు శ్రీనివాస్. సీతని పెళ్లి చేసికోమని శ్రీనివాస్‌ను కోరుతుంది రేఖ తను రేఖకోసమే పుట్టానంటాడు శ్రీనివాస్ ఆషా ఆత్మహత్యకు కారణం సారధేనని ఆమె మరణ వాగ్మూలం ద్వారా తెలుసుకొన్న పోలీసులు అతన్ని అరెస్ట్ చేస్తారు సారధిని రక్షించుకోవడానికి రేఖ, సీత, విజయ, సలీమ్ తమ తమ ప్రయత్నాలు సాగిస్తుంటారు. వాదోపవాదాలు జరిగిన తర్వాత సారధి కేసు మరునాటికి వాయిదా పడుతుంది

(గత సంచిక తరువాయి)

మరునాడు సారధి కేసు విచారణ కుదరలేదు

లాయర్లు ఆరోజున సమ్మె ప్రకటించారు వాళ్ళ కోరికలని మంజూరు చేయలేదని!

రేఖ రెండు రోజులు యింటికే రాలేదు.

మూడో రోజున విజయ రాజ్యం దగ్గరకు వెళ్ళివస్తోంది. శ్రీనివాస్ రూమ్ ముందు జనం గుమిగూడి వుండడం చూసి ఆవైపుకు వెళ్ళింది! అక్కడున్న వాళ్ళల్లో ఒకరిని అడిగింది

"ఏమైంది?"

"శ్రీనివాస్‌ని ఓ అమ్మాయి చంపివేసింది! పేరు శశిరేఖ అంటున్నారు!"

విజయకి కళ్ళు తిరుగుతున్నట్లనిపించిందా కబురు వినగానే పరుగున వెళ్ళి సీతకి చెప్పింది

కానీ వాళ్ళిద్దరూ వచ్చేసరికి, శశిరేఖని పోలీసులు తీసుకు వెళ్తున్నారు.

"రేఖా? ఏమిటిది?" సీత వణికిపోతూ అడిగింది.

"శ్రీనివాస్‌ని చంపేశాను సీతా! క్షమించు!" అంతే ఆమె మరేమీ చెప్పలేదిక.

సీతకి ఏడుపూ రాలేదు! సంతోషమూ కలగలేదు!

"ఎందుకిలా చేసింది రేఖ? సారధినే, ఎరిహసిస్తున్నారని ఏడుస్తూంటే, ఈ రేఖ కూడా ఇలా తయారయ్యిందేమిటి?" ఆమెకి అంతా పద్మవ్యూహంలా వుంది

సారధికి చెప్పకుండా వుండలేక పోయిందా కబురు

"సీతా! శశిరేఖ యింత .. పనిచేసిందా? అయ్యో! దాన్ని యింకెవరు రక్షించగలరు? నీకు జరిగిన అన్యాయానికి నిన్ను ఓదార్చేవారెవరు?" సారధి పిచ్చివాడిలా కన్నీరు పెట్టుకున్నాడు.

విజయకి ఏం చేయాలో తోచకుండా పోయిందొక్కక్షణం! రేఖ దగ్గరకి వెళ్ళారక్కడినుంచి

ఆమె జైల్లో గోడనానుకుని కూర్చుని వుంది ఆమె ముఖాన విచారమే లేదు. బాధలన్నీ వదిలించుకున్న యోగినిలా చూస్తోంది—

విజయనీ, సీతనీ చూసి లేచివచ్చింది.

"రేఖా? ఎందుకిలా చేశావమ్మా?" సీత గొంతు జీరపోయింది

"శ్రీనివాస్‌ని ఎన్నాళ్ళనుంచో చంపాలనుకుంటున్నాను సీతా! అది ఇప్పటికి కుదిరింది! నువ్వెందుకు విచారించుతావు! కానీ నేనేమీ బాధపడడంలేదు! నేనంతా ప్లీడరుగార్కి చెప్పేశాన్లే! కోర్టులో తేలిపోతుంది ఎందుకు చంపిందీ! నా కోసం మీరేమీ బాధపడకండి!" చివరలో ఆమె గొంతు సన్నగా వణికింది—

"పోనీ కారణం చెప్పు రేఖా?" సీత మళ్ళీ అడిగింది.

"కారణంచెబితే నువ్వు మూర్ఛబోతావు!"

"కానీ మనుషుల్ని. . చంపితే. . సమస్యలు పోవమ్మా! ఇంకా ఎక్కువ అవుతాయి!"

"తెలుసు! తెలిసే చంపేశాను! కొందరు ఛస్తేగానీ శాంతి లభించదు! కంసుడు మహారాజు! వాడు చచ్చిన తరువాతగానీ జనం సుఖపడలేదు!"

"కానీ నిన్నిపుడు ఎవరు రక్షించగలరు?"

"నన్ను నేనే రక్షించుకోగలను! నీ కా భయం వద్దు సీతా! అన్నయ్యకి తెలిసిందా యీ కబురు?" ఆమె కళ్ళల్లో నీళ్ళు.

సీత తల వూపింది.

"ఏమన్నాడు?"

"ఏడ్చాడు!"

శశిరేఖ గుండెల్లో గూడు కట్టుకున్న దుఃఖం ఒక్కసారే జలజలా పొంగి వచ్చింది! మౌనంగా కళ్ళు తుడుచుకుంది!

"నా మూలాన అన్నయ్య చాలా కష్టాలనుభవించుతున్నాడు!"

రేఖ గొంతులో దుఃఖం గరగరలాడుతూనే వుందింకా

"మీరిక వెళ్ళండి!" రేఖ మాట్లాడలేక పోయింది.

"ప్లీడరు దగ్గర కెళ్తాను!"

"వద్దు సీతా! నేను అన్నయ్య కేసు వాదించే ప్లీడరుగార్కి చెప్పాను! అంతా ఆయనే చూసుకుంటారు!"

"అన్ని ప్రయత్నాలు నీవే చేసుకున్నావన్న మాట!"

"మరి అన్నయ్య లేదుగా ఇంట్లో!" రేఖ నవ్వింది విరక్తిగా.

సీత, విజయ భారంగా నిశ్వసించారు. వెళ్ళిపోతూ సీత, తల్లికి వుత్తరం రాసింది శ్రీనివాస్ మరణం గురించి తెలియబరుస్తూ అరుంధతమ్మగారు క్షణాలమీద సిద్ధమై హైద్రాబాదు చేరుకుంది.

కూతుర్ని కౌగిలించుకుని గుండెలు ద్రవించి పోయేట్టు ఏడ్చింది. సీతకీ దుఃఖం ఆగలేదు తల్లి పడుతూన్న ఆవేదన చూసి. ఆమెకు శ్రీనివాస్ వ్యసనాలకి బానిస అని అప్పటివరకు తెలియదు ఆమెకు మనస్సులో సారధికి చేసిన అన్యాయం పెనుభూతంలా నిలబడింది.

కానీ పైపైకి చెప్పకోలేకపోయింది పశ్చాత్తాపాన్ని.

"నా బంగారు తల్లికి భగవంతుడీ రాత రాస్తాడని కలలో కూడా అనుకోలేదమ్మా!" అంటూ ఆ రోజంతా ఏడుస్తూనేవుంది

సీతకి మనస్సంతా మూగపోయినట్లుంది శ్రీనివాస్‌తో ఆమెకే విధమైన అనుబంధమూ ఏర్పడలేదు పెళ్ళి అయిన తరువాతకూడా అతడామెతో పట్టుమని పదిరోజులైనా కలిసి వుండి ఎరుగడు అందుకే ఆమెకు శ్రీనివాస్ ఓ పీడకలలా కన్పిస్తున్నాడు భవిష్యత్తు తలచుకుని ఆమె వూహలు వణికిపోయాయి జరిగింది తలుచుకుని విచిత్రమైన ఆవేదనతో మూగవోయాయి

కాలం స్తంభించిపోయినట్లుందామెకి

'సారధి జీవితాన సప్తస్వరాలు సమ్మేళనమై సంగీత మాలాపించినట్లు నేను, రేఖ, విజయ, తాతయ్యగారు, శ్రీనివాస్, సలీమ్, అందరం కలిసి చీకటి వెలుగుల్ని నింపుతూన్నాం! ఎంత విషాదం వాడి గుండెల్ని కోసివేస్తోందో?! రేఖలోని స్వేచ్ఛ, శ్రీనివాస్‌తో ఆమె అనుబంధం, అన్నయ్యని ముంచివేశాయి! ఆషా మరణం చీకటిలోకి త్రోసివేసింది వాడి జీవితంలో విషాద సంగీతమే రాసిపెట్టివుందా ?'' సీత గుండెలు సారధి కోసం పరితపించిపోయాయి రేఖను తలుచుకుని జాలిపడ్డాయి! ఆషాను గుర్తుతెచ్చుకుని కన్నీరు పెట్టుకున్నాయి తన జీవితంలోని సంఘటన లామెను శిలావిగ్రహంగా మార్చివేశాయి.

విజయ కామె మౌనం చూస్తుంటే భయం వేసింది. కిటికీ ప్రక్కన నిలబడి శూన్యంలోకి చూస్తున్న ఆమె కళ్ళల్లో జీవితం పైన రవ్వంతయినా ఆసక్తి కన్పించలేదామెకు

''సీత పిచ్చిదై పోదు గదా ?'' విజయ మనస్సులో అనుకుంది

ఆ రోజున శశిరేఖ కేసు విచారణ !

సీత, విజయ గుండెల్ని అరచేతుల్లో బెట్టుకుని వెళ్లారు—

ఆషా తరఫున వాదించే ప్లీడరు శశిరేఖని బోనులోకి పిలిపించాడు—

ఆమె ముఖాన భయంలేదు! బాధలేదు! సంతోషంలేదు! ఏదో విలువైనదాన్ని సాధించిన తృప్తి మెరుస్తోందవుడపుడాకళ్లల్లో! కానీ ఆ మెరుపు ఆ ముఖాన ఏమంత కాంతిని విరజిమ్మడంలేదు.

సత్యమే చెబుతానని ప్రమాణం చేసింది

లాయరు ప్రశ్నలు ప్రారంభించాడు —

''మీ పేరు !''

''శశిరేఖ ! ''

''రాజశేఖరంగారు మీ తండ్రి గారన్నమాట నిజమేనా ? ''

''నిజమే !''

''ఆయన బ్రాహ్మలేమో !''



"ఏమో ఏమిటి ? అగ్నిహోత్రుడిలాంటి బ్రాహ్మడు ఆయన" శశిరేఖ కంఠాన రవ్వంత కోపం!

"మీ అమ్మగారి పేరు రజియానా ? రాజ్యలక్ష్మా ?"

"రెండూను !"

"వివరంగా చెప్పగలరా ?"

"అబ్దుల్ దాదా అమ్మని రజియా అని పిల్చేవాడు! నాన్నగారు 'రాజ్యలక్ష్మి' అని పిలిచే వారు."

"అంటే మీ అమ్మగారు ముస్లిమ్ అన్న మాట! మరి. మీ నాన్నగారామెని ఏ మత సిద్ధాంతాల ప్రకారం పెళ్లి జేసుకున్నారు ?"

"మానవత్వం అన్న మత సిద్ధాంతాల్ని పాటించి చేసుకున్నారు!"

"కానీ అది పెళ్లి అని ఎవరైనా అంగీక రించారా ?",

"మనుషులైన వాళ్ళంతా అంగీకరించారు! అయినా యీ ప్రశ్న మీ కనవసరం!"

"సారధి మీ అన్నగారని మీ కెప్పుడు తెలిసింది ?"

"నాకు జ్ఞానం తెలిసినప్పటి నుంచి!"

"మరి అతని దగ్గరకెందుకు వెళ్లలేదు, మీ అమ్మగారు పోయినప్పుడు ?"

"వెళ్లాను! కానీ అరుంధతమ్మగారు నన్ను వెళ్లగొట్టింది! సారధికి నేనో 'భిక్షగత్తె'నని చెప్పింది!"

సీత ఆ మాట విని కొయ్యబారి పోయింది.

"హాస్టల్లో వున్నపుడు మీరు మీ అన్నగారికి లెటరు వ్రాసి తెలుపవచ్చు గదా ?"

"అప్పటికే నేను. కొన్ని నియమాల్ని దాటి వెళ్ళిపోయాను! అన్నయ్యకి ఓ చెల్లెలుందని తెలియపరచడం నాకిష్టం లేకపోయింది."

"మీకున్న బాయ్‌ఫ్రెండ్సులో సూర్యం మిమ్మల్ని నాశనం చేశాడు గదూ ?"

"అది మీ కనవసరం!"

"రాజారావు మిమ్మల్ని పెళ్ళాడతానని చెప్పి ."

"పారిపోయాడు! ఇంకా ఎవరిగురించైనా అడగాలా ? నా చరిత్ర మంచిదికాదని అందరికీ తెలుసు! అందుక్కారణమూ తెలుసు! కానీ నాకోసం ఏడ్చే వాళ్ళెవరూ లేరు! అదే నాకానందం! ఈవివరాలు మీకనవసరం!"

"మాకవసరం! వీటిని బట్టే మీ స్వభావాన్ని నిర్ణయిస్తాం! ఆ మీస్వభావమే యీనాడు ఓ మంచి మనిషిని హత్య చేసింది!"

"శ్రీనివాస్ మంచిమనిషని మీకెలా తెలుసు ?"

"అసలు మీకు శ్రీనివాస్ గురించి ఏమీ తెలియదు!" లాయరు పరిశీలనగా ఆమె కళ్ళల్లోకే చూస్తూ అన్నాడు.

"నాకంతా తెలుసు! అతనో అబద్ధాల పుట్ట! పెళ్ళయినా కాలేదని చెప్పాడు! అదుగో! అక్కడ తలవంచుకుని కూర్చుంది చూడండి! ఆమె పేరు సీత! శ్రీనివాస్ భార్య!"

సీత వులిక్కిపడింది "రేఖకి తెలిసిపోయిందా యీ రహస్యం ?" ఆమె పెదవులు గొణిగాయి.

"ఆమె మీకేమౌతారు ?"

"అక్కయ్య!"

"మరి అక్క భర్తనే మీరు వలచి పెళ్ళి జేసుకోవాలనుకున్నా రెందుకూ ?"

"శ్రీనివాస్ చెప్పలేదు నాకు సీత గురించి! అమాయకుడిలా నా జీవితంలో ప్రవేశించాడు! పెళ్ళి వరకూ వెళ్ళిన తరువాత సీత గురించి తెలిసింది! ఓ రోజున నిషలో 'సీత పేరు' చెప్పాడు! ఏలూరు వెళ్ళి అంతా తెలుసుకున్నాను! కానీ తెలియనట్టు నటించాను!"

"అంటే సీతని కూడా చంపుదామను కున్నారా ?"

"కాదు! సీతకు జరిగిన అన్యాయం నుంచి రక్షించాలనుకున్నాను! శ్రీనివాస్‌కి చెప్పాను! సీతను తీసుకురమ్మని!"

"మీ భవిష్యత్తుని మీరే నాశనం చేసు కున్నారా ? కారణం ?"

"నాకు భవిష్యత్తేలేదని తెలిసింది గనుక!"

"కాదు! మీరు శ్రీనివాస్ డబ్బునిచూసి ఆశ పడ్డారు! సీతని మీరు విమర్శించేవారు! పల్లెటూరి గంగిరెద్దని నవ్వేవారు!"

"సారధిని కూడా విమర్శించేదాన్ని! అసహ్యించుకొనేదాన్ని! కానీ అదంతా నటన! సారధి నా దగ్గరకు రావటం నా కేమాత్రమూ ఇష్టంలేదు! నా వలన అతని జీవితం నాశన మైపోవడం భరించలేకపోయాను! ఎలాగైనా అన్నయ్యని దూరం చేసుకోవాలని ... అలా ప్రవర్తించాను! సీత ప్రక్కన నిలబడ్డానికూడా అర్హతలేని మనిషిని నేను! అందుకే ఆమెను నా నుంచి వేరు చేయడానికి ప్రయత్నించాను!" శశిరేఖ కంఠం వణికిపోయింది బాధతో—

సీత కళ్ళనిండుగా అశ్రుబిందువులే!

"రేఖా ? ఎందుకమ్మా! ఇంత ప్రేమ నీకు నాపైన ? అన్నయ్య కోసం నీ గుండెల్లో యింత ఆవేదన అనురాగం వున్నాయని తెలుసుకో లేక పోయాం!" సీత మనస్సుని ఓదార్చింది.

"మరి మీరింకా శ్రీనివాస్ చుట్టూ ఎందుకు తిరిగేవారు ? మీకు శీలం విలువ తెలియదా ? డబ్బే మీకు ప్రాణం గదూ ?"

"మీరిపుడు ఆ డబ్బు కోసమే నన్నిలా ప్రశ్నిస్తున్నారని గుర్తుంచుకోండి!" కోర్టులో వున్నవారంతా నవ్వారు.

"డబ్బు కోసమే మీరు శ్రీనివాస్‌ని చంపారు!"

"కాదు! వాడో వంచకుడు! అందుకే చంపాను!"

"వంచకుడని తెలిసీ మీ రెందుకు మళ్ళీ మళ్ళీ వెళ్ళారు అతనికి దగ్గరికి ?"

"నా కతని సంగతి పూర్తిగా తెలిసింది ఓ నెల రోజుల క్రిందట! సీత ఓ రోజు అతని గదికి వెళ్ళింది! నన్ను మోసంచేసి అమెరికా వెళ్ళిపోతున్నాడన్న కోపంతో నాలుగు దులిపి రావాలనీ వెళ్ళింది! కానీ వాడు ఆ సీతనే చంప బోయాడు!"

"అబద్ధం! ఆ సంగతి మీకెలా తెలుసు?"

"శ్రీనివాస్ అమెరికా వెళ్తున్నట్లు ఆఫీసులో నాకెవరో చెప్పారు! డబ్బు అవసర మైంది అతనికి! తల్లిదండ్రులు ఆస్తినంతా సీత పేరన రాసేశారు! విడాకులింకా యివ్వలే దామె! సీతని ఎలాగైనా రప్పించి, ఆస్థిని తన పేర వ్రాయించుకోవాలనుకున్నాడు. అందుకే ఓ డైరీని తయారుచేసి మా వరండాలో వదిలేసి వెళ్ళిపోయాడు. అప్పటికే అతనికి తెలిసిపోయింది సీత మా యింట్లో వున్నదని, తెలియనట్లు నాటకమాడాడు ఆమెని చూసి! సీత అదంతా నిజమని నమ్మి వెళ్ళింది! కానీ అప్పుడే ఆ నీచుడు ఓ అమ్మాయిని బలాత్కా రిస్తున్నాడు! సీత కోపం పట్టలేక కుర్చీ ఎత్తి కొట్టింది! కానీ అతడు ఆమెనే గాయపరచి బయటికి త్రోసివేశాడు!"

"ఇదంతా కట్టుకథ! మై లార్డ్! ఈ అమ్మాయి చరిత్ర అంతా మీకు విన్పించాను! హాస్టల్లో వుండి యితరుల డబ్బుమీద బ్రతికింది! ఉన్నవాళ్ళతో ప్రేమకలాపాలు సాగించి డబ్బు సంపాదించింది సూర్యం, రాజా, రవి, రామం, ఇలా ఎందరో యీమె మోసంలో చిక్కుకుపోయి డబ్బుని పోగొట్టుకున్నారు! శ్రీనివాస్ వుద్యోగం చూసి, అమాయకుడని నమ్మి వల వేసింది! సారధి కూడా అదే డబ్బుకోసం ఆషని నాశనం చేశాడు!" ఆ ప్లీడరు వాదనని రేఖ నియమించిన ప్లీడరు కాదన్నాడు!

"మై లార్డ్! ఇవన్నీ అబద్ధాలు! నన్ను రేఖగారితో మాట్లాడనీయండోసారి!" అన్నాడు తను లేచి

జడ్జిగారు అనుమతించారు

"అమ్మా రేఖా! నువ్వు హాస్టల్లో వున్నపుడు నీకెవరు సాయంజేశారు ?"

"సుజాత అని ఓ స్నేహితురాలుంది! ఆమె నాక్కావలసిన ధన సహాయం చేసిందెన్నోసార్లు!"

"అందుకు ఆధారాలున్నాయా ?"

"సుజాత పోలీసు సూపరిండెంటుగా రమ్మాయి! అదుగో! సీత ప్రక్కన కూర్చుంది! అడగండి!"

సుజాత లేచి నిలబడి చేశానని చెప్పింది

"మరి సూర్యాన్నీ, రవినీ, రామాన్నీ వీళ్ళ నెందుకు నీ జీవితంలోకి రానిచ్చావమ్మా ?"

"నేనూ ఓ మనిషినే! నాకూ కోరిక లున్నాయి! ఓ ఆడపిల్లలా సూర్యాన్ని ప్రేమిం చాను! నా జీవితానికి ఓ ఆధారంగా నిలబడతాడని

ఆంధ్రసచిత్రవారపత్రిక

ANDHRA SACHITRA VARA PATRIKA
ADVERTISEMENT TARIFF

(EFFECTIVE FROM 1-10-1983)

	Casual	Contract
Full Page	Rs 1,700/-	Rs. 1,400/-
Half Page	Rs 900/	Rs 750/-
Quarter Page	Rs 450/-	Rs. 375/-
Full Page Multi Colour	Rs. 3,300/-	Rs 3,100/-
Centre Spread/Double Spread (Black & White)	Rs. 4,000/-	Rs. 3,300 -
Centre Spread/Double Spread Multi Colour	Rs 6,800/-	Rs. 6,200/-
Inside Cover Page	Rs 2,200/-	Rs. 1,800/-
Back Cover Colour	Rs. 4,300/-	Rs. 3,700/-

CONTRACT **Minimum 6 insertions for Full Page**
12 Insertions for Half Page
24 Insertions for Quarter Page

Opening Page/Specified Position	15%	Extra
Bleed Size ..	25%	Extra
Extra One Colour only	30%	Extra
Box No. Charges	Rs. 5/-	Extra

Classified advertisement maximum space acceptable5 cm. X 1 col.
Flat Rate Rs 120/-

TECHNICAL DATA

Overall / Bleed Size	27 cm	X	20	cm.
Quarter Page	11.5 cm.	X	8 5	cm.
Quarter Page Horizontal	6 cm.	X	17	cm.
Half Page Vertical	23 cm.	X	8.5	cm.
Half Page Horizontal	11.5 cm.	X	17	cm.
Full Page	23 cm.	X	17	cm.

Art pulls, Art Works, Bromides, and positives are accepted.

Last date for acceptance of materials :

For Black & White 30 days, for Colour 40 days before the date of Publication.

Day of Publication **FRIDAY**

సైనిక స్కూలు, కోరుకొండ
ప్రవేశ పరీక్షలు

6వ తరగతిలోనికి 1984 ఫిబ్రవరి 24, 25 తేదీలలో 1983 నవంబరు 1 నుండి
క్లాసులు ప్రారంభము !

బాలుర వయస్సు 1984 జూలై 1వ తేదీ నాటికి 10-12 సంవత్సరముల మధ్య నుండవలెను డిఫెన్సులోని, ఎక్సు సర్వీసు ఉద్యోగుల, సర్వీసు ఉద్యోగుల పిల్లలకు మరియు షెడ్యూలు జాతుల మరియు కులములవారికి ప్రత్యేక రిజర్వేషన్లు కలవు కోరుకొండ సైనికస్కూలుతో సమానముగా ప్రారంభించి చక్కటి హాస్టలు వసతితో పై పరీక్షలకు ఇంగ్లీషు మరియు తెలుగు మీడియంలలో శిక్షణ నిచ్చుటలో పేరెన్నికగన్న దక్షిణ భారతదేశమునందలి ప్రప్రథమ సంస్థ

స్థాపితము **1962** ఫోన్ **22084**



శ్రీ విద్యా విహార్

(ఆదర్శ గురుకుల విద్యా సంస్థ)

లలితానంద నగర్, రింగ్ రోడ్డు,
గుంటూరు-522006.

బ్రాంచి దాసరివారివీధి, (కనకదుర్గా టాకీసు ఎదురువీధి) విజయవాడ-2

పట్టణ వాతావరణమునకు దూరముగా ప్రశాంత వాతావరణములో బాలబాలికలకు ఇంటిని మరపించు చక్కని హాస్టలు వసతి కలదు దెహరాడూన్ మిలిటరీ కాలేజి, హైదరాబాదు, ఋషీవాలీ మరియు ఇతర రాష్ట్రములలోగల పబ్లిక్‌స్కూల్సు స్కాలర్‌షిప్ పరీక్షలు, తాడికొండ, సర్వేపల్లి, కొడిగన్‌హల్లి, వికారాబాద్ రాష్ట్ర రెసిడెన్షియల్ స్కూల్సు ప్రవేశ పరీక్షలకు మొదలగు కాంపిటేటివ్ పరీక్షలకు శిక్షణ ఇవ్వబడును

నర్సరీనుండి 10వ తరగతి వరకు
ఇంగ్లీషు మరియు తెలుగు మీడియంలలో బోధన

* స్థానికులకు స్కూలు బస్సు సౌకర్యం గలదు *
వివరములకు వెంటనే ఉచిత ప్రాస్పెక్టస్‌కై వ్రాయండి

ప్రిన్సిపాల్,
యం.వి. పూర్ణచంద్రరావు, డైరెక్టర్,
యం.వి. రామకృష్ణారావు.

☞ మా స్కూలు పేరులో స్వల్ప మార్పులతో మా స్కూలు పరిసర ప్రాంతములలో ఈ సంవత్సరము కొత్తగా కొన్ని స్కూళ్ళు స్థాపించినారు వాటిని చూసి మోసపోవద్దని మా ప్రార్థన

హాస్టలు వార్డెన్లు కావలెను

కలలు గన్నాను. కానీ మోసపోయాను! ఒంటరిగా వుండలేక నా మనస్సు ఏడ్చేది! భయంతో వణికిపోయేదాన్ని. రాజు పరిచయం అయ్యాక తరువాత, ఓసారి ఎదురైన దుఃఖం నన్ను హెచ్చరించింది! కానీ మనస్సు ఏకాకిగా బ్రతకలేక మళ్ళీ పిచ్చిగా ఆ వలయంలో బంధించబడింది! అదీ విఫలమైపోయింది! ఆ తరువాత మొండిగా తయారయ్యింది.''

''మరి శ్రీనివాస్‌నెలా నమ్మావమ్మా?''

''ఒక విధంగా నా మనస్సు ఆ విశృంఖలతని 'నాగరికతగా' ఆరాధించడం మొదలెట్టింది! హైక్లాస్ సొసైటీలో డబ్బుకున్న విలువ నన్ను ఆకర్షించింది! నాకెవరూ లేరు! అమ్మ లేదు! నాన్ననసలు చూడలేదు! అన్నయ్య వున్నా వెళ్ళలేను! మంచీ చెడూ చెప్పేవాళ్ళే నాకు కరువయ్యారు! ఆకలి తీరక కొన్నాళ్ళు చిన్న చిన్న దొంగతనాలు చేశాను! నా క్లాసువాళ్ళ సంచుల్లో మంచి పెన్నులు తీసుకున్నాను దొంగతనంగా! డబ్బులు తీసుకున్నాను! వాళ్ళ పుస్తకాల్ని కూడా దొంగిలించి అమ్ముకున్నాను! ఓసారి మా మాష్టారి కోటులో నుంచి యాభై రూపాయలు కొట్టేశాను! అందరూ మంచి మంచి బట్టలు వేసుకుని వచ్చేవాళ్ళు! చక్కని పెన్నులతో రాసేవాళ్ళు! సినిమాలు చూసేవాళ్ళు! సర్కసుల కెళ్ళేవాళ్ళు! సెలవుల్లో అమ్మా నాన్నలతో విహారయాత్రల కెళ్ళేవాళ్ళు! ఆ కబుర్లన్నీ నాకు చెప్పేవాళ్ళు! నా గుండెలు మండిపోయేవి! కోపం పట్టలేక గదిలో, చీకట్లో కూర్చుని గుండెలు మాడిపోతున్నట్లు ఏడ్చేదాన్ని! నేను ఓ అనాథ శరణాలయంలో వుండేదాన్ని! అది నరకం! కడుపునిండా తిండి పెట్టేవారు గాదు! రెండంటే రెండే బతల బట్టలు సంవత్సరం మొత్తం మీద! చిన్న పెన్సిలు లేక లెక్కల మాష్టారితో దెబ్బలు తిన్నాను ఎన్నోసార్లు! లేదని చెప్పడానికి అభిమానం అడ్డు వచ్చేది! ఓ రోజున ఆకలితో కళ్ళు తిరిగిపోయాయి! హాస్టల్లో ప్రొద్దున్నే ఏమీ పెట్టేవారుగాదు! క్లాసులో పడిపోయాను! లేచాక నన్నందరూ జాలిగా చూస్తూంటే భరించలేకపోయాను. ఎవరైనా 'పాపం రేఖ చాలా పేదపిల్ల!' అంటే విరుచుకు పడేదాన్ని! అక్కడి నుంచి వున్నవాళ్ళతో స్నేహాలు మొదలెట్టాను! డాన్సులు నేర్చుకున్నాను! క్లబ్బుల కెళ్ళేదాన్ని వాళ్ళతో! నేనెంతో వున్నదానిలా ప్రవర్తించే దాన్ని! నా స్నేహంకోసం మగవాళ్ళెందరో పడిచచ్చేవాళ్ళు! నా అందం నాలో మరింత అహాన్ని పెంచింది! కానీ సుజాత ట్రాన్స్‌ఫరు అయి వెళ్తూ నన్ను కోప్పడింది! నా మనస్సు పూర్తిగా నాగరికత నిషాలో మునిగిపోయిందప్పటికి! సుజాతని సహాయం అడగడం మానివేశానప్పటికే! ఈ నరకంలో నేనెన్నో పొగొట్టుకున్నాను. అన్నయ్య వచ్చాడప్పుడు! వాణ్ణి చూసి నా మనస్సు ఏడ్చింది! ఇన్నాళ్ళూ రానందుకు కోపం తెచ్చుకుంది! కానీ అన్నయ్య పెళ్ళి నా మూలానే ఆగిపోయింది! నేను 'నీతిలేని చెల్లెలినని' అరుంధతమ్మగారందరికీ చెప్తానన్నది! ఆమె నా గురించి తెలుసుకుంటూనే వుందట! నా పేరు చెబితేనే వాడి పెళ్ళి ఆగిపోయింది! నాతో బ్రతికితే అన్నయ్యకి భవిష్యత్తే వుండదని తెలిసి మనస్సుని చంపుకున్నాను! మరింత విచ్చలవిడిగా ప్రవర్తించాను! ఆ నాటకంలోకే శ్రీనివాస్ వచ్చాడు! అన్నయ్యకి నేనంటే అసహ్యం వేసి వెళ్ళిపోతాడని శ్రీనివాస్‌ని ప్రేమించడం మొదలెట్టాను! అతను నన్ను నమ్మించాడు. పెళ్ళి జేసుకుందామని చెప్పాడు కానీ కొన్నాళ్ళకే అతడు ... మా సీతక్కని మోసం జేసిన భర్త అని తెలిసింది!''

''మైలార్డ్ నేనోసారి రేఖగారిని ప్రశ్నించడానికి అనుమతి యిప్పించాలి!

జడ్జి అంగీకరించాడు. ఆషా తరుఫున వాదించే లాయరు రేఖ ముందుకు వచ్చి నిలబడ్డాడు.

''మీకు శ్రీనివాస్‌గారు సీత భర్త అని ఎలా తెలిసింది?''

''ఓ స్నేహితుడి ద్వారా తెలిసింది! అతని పెళ్ళి శుభలేఖ కూడా వుంది! చూస్తారా''

''ఐసీ! మరి ఆ విషయం తెలిసిన తరువాత కూడా మీరు శ్రీనివాస్‌తో ఎందుకు కలిసి తిరిగారో?''

''సీత కోసం నాటకమాడాను! ఎలాగైనా అతణ్ణి సీత దగ్గరకి చేర్చాలనుకున్నాను! అందుకే మా యింటికి ఆహ్వానించాను!''

''అబద్ధం మైలార్డ్! ఈమె ఏ పని జేసినా డబ్బుకోసమే జేసింది! ఎవరితో స్నేహం నటించినా డబ్బుకోసమే! డబ్బుకోసమే! ఈ అన్నాచెల్లెళ్ళిద్దరూ కలిసి ఆషాని, శ్రీనివాస్‌ని చంపివేశారు ఆ డబ్బుకోసమే!''

''మైలార్డ్! ఈ ప్లీడరుగారికి కాస్త మతి చలించినట్లుంది! ఆషాని చంపితే మాకేం వస్తుంది? ఆషాకి మేము బంధువులమా? అసలు ఆషా పేరిట చిల్లిగవ్వయినా లేదు! వున్నదంతా వాళ్ళ నాన్నగారిది! మేము ముస్లిములమా ప్లీడరుగారూ?''

''కాకపోవచ్చు!''

''కాకపోవచ్చు ఏమిటి? కాదు! ఆ సంగతి గుర్తుంచుకుని ప్రశ్నించండి!'' రేఖ హెచ్చరించింది

''శ్రీనివాస్ మీ కోసం, చీరలూ, నగలూ తెచ్చాడు గదూ?''

''నా కోసంగాదు! అతనికి వేరే ... పెళ్ళి కుదిరింది! ఆ పెళ్ళికూతురి కోసం తెచ్చాడు!''

''ఆమె ఎవరో చెప్పగలరా?''

'మై లార్డ్! ఈ ప్లీడరుగారి ప్రశ్నలు వింటూంటే నవ్వాలో ఏడవాలో తెలియకుండా వుంది ఆ శ్రీనివాస్ మహాశయుడికి యీ ప్లీడరు గారి తమ్ముడి కూతుర్నిచ్చి వచ్చే పదిహేనవ తారీఖున పెళ్ళని యీపాటికే శుభలేఖ అందింది! నా దగ్గరకూడా వుంది, చూడండి!''

ప్లీడరు ముఖం నల్లగా మాడిపోయింది ఆ శుభలేఖని చూడగానే.

కేసు ఆ రోజున వాయిదా పడింది. మళ్ళీ వారం రోజులు దాటినతరువాత విచారణ కొనసాగుతుందని తెలియజేశారు. విజయ వేములపల్లి వెళ్ళింది మళ్ళీ వస్తానని చెప్పి.

* * *

మరునాడు సలీమ్ వచ్చాడు రేఖని చూడ్డానికి

''నిన్ను . అర్థం జేసుకోలేకపోయానమ్మా! క్షమించు! నువ్విచ్చిన టేప్‌రికార్డర్ రహస్యంగా బాగుచేయిస్తున్నాను!'' సలీమ్ గొంతులో విషాదం నిండిపోయింది.

''ఆ రికార్డర్‌మీదే మన కేసు ఆధారపడి వుందన్నయ్యా! నేనే దానిమీద పడిపోయాను! లేకపోతే ఈపాటికి అన్నయ్య. నిర్దోషిగా బయటికి వచ్చేవాడు!''

''నువ్వు తొందరపడ్డావమ్మా! ఆ శ్రీనివాస్ దగ్గరకి నన్ను తీసుకువెళ్ళేపని!'' అన్నాడు సలీమ్.

''నా బ్రతుకు ఓ పెద్ద నాటకమన్నయ్యా! ఆ నాటకంలో నాకు అందరూ నటులే నవ్వించేం! అందుకే నిన్నూ, అన్నయ్యనీ, సీతనీ, అందర్నీ దూరంగానే వుంచాను! అసలు మిమ్మల్ని ఆ నాటకంలోకి లాగి అపహాస్యంపాలు చేయలేకపోయాను!'' రేఖ గొంతులో విషాదంతోపాటు బాధకూడా ధ్వనించింది

సలీమ్ బరువుగా నిట్టూర్చాడు

''నామూలాన నీ జీవితం ఎడారి అయిపోయిందన్నయ్యా! క్షమించు! నేను యిలా జరుగుతుందని అనుకోలేదు!'' రేఖ నిస్సహాయంగా చూస్తూ అన్నది

''అన్నయ్యని చూశావా? వాడు .వాడసలు బ్రతకడేమో!'' రేఖ దుఃఖాన్ని పెదవులమధ్యే నొక్కిపెట్టింది

''వాణ్ణి చూస్తే. నా గుండెలు పగిలిపోతాయేమోనని భయంగా వుందమ్మా!'' సలీమ్ గొంతులో స్నేహం నిలపించిన శబ్దం స్పష్టంగా విన్పించింది.

''ఒక్కసారి . వెళ్ళి కలుసుకుని ధైర్యం చెప్పన్నయ్యా! రేఖ తన ప్రాణాన్ని పణంగా పెట్టి కాపాడుతుందని చెప్పు! విజయని ఒక్కసారి నా దగ్గరకి రమ్మని చెప్పు సీతక్కయ్యని కూడా రమ్మను!''

సలీమ్ మళ్ళీ వస్తానని చెప్పి వెళ్ళిపోయాడు గుండెల్ని బిగబట్టుని సారథి దగ్గరకెళ్ళాడు;

సలీమ్‌ను చూడగానే సారథి లేచి వచ్చాడు

చువ్వల్లోనుంచి స్నేహితుడి చేతులందుకని— చెక్కిళ్ళు కన్నీటితో తడిసిపోతూంటే అన్నాడు—

"నేను నాకు . ఆషా . చెల్లెలురా! చెల్లెలు! ఆషా లాంటి కూతురు గావాలనుకునే వాణ్ణి మనసులో! నువ్వూ నమ్మావురా ?! " అతనికి దుఃఖం ఆగలేదు.

సలీమ్ కళ్ళనుంచి అశ్రుబిందువులు జారి సారధి దోసిట్లో పడ్డాయి నమ్మలేదన్నట్లు తల వూపాడు

సన్నగా, పాలిపోయిన ముఖంతో, ప్రాణాన్ని కళ్ళల్లో నిలుపుకున్నట్లు దీనంగా చూస్తూన్న స్నేహితుణ్ణి చూడగానే సలీమ్ గుండెలు తరుక్కుపోయాయి నోటి మాటే రాకుండా పోయింది! అతని గుండెలపైన వాలిపోయి తనివి దీరా ఏడ్వాలాలన్పించింది! 'నేను నీకోసమేరా! బ్రతికి వున్నది!' అని ఆ గుండెల్లో తల దాచుకుని చెప్పాలన్పించిందీ కానీ అతడు జైలు గోడల మధ్య బందీ అయికూర్చున్నాడు

"నిన్ను . నిన్ను . చూసిన తరువాత నాకు బ్రతకాలన్పిస్తోందిరా! ఆషా! చూశావురా! నన్నెంత ఒంటరివాణ్ణి చేసి పోయిందో ? నేను . నేనెలా బ్రతకనురా ? ఆషా లేకుండా! ప్రతి క్షణం తన కోసమే బ్రతికాను రా! నాకోసం . . కనీసం నాకోసం బ్రతగ్గూడదు రా ? ఎన్ని కలలు గన్నాను? ఎన్నెన్ని కోరికలో ఆషా గుండెల్లో! అన్నీ విప్పి చెప్పింది నాకు! అక్షరం కూడా దాచుకోలేదు మనస్సులో! కానీ . ఆఖరికి . . నేను తనకేమీ గానట్లు అక్షరం కూడా నాతో చెప్పకుండా . వెళ్ళిపోయింది! నా గుండెలు ఏడ్చి ఏడ్చి సొమ్మసిల్లి పోయాయి రా! ఏడ్చినా రాని ఆషాని ఎలా చేరుకోవాలో చెప్పరా ? ప్లీజ్! చెప్పరా ?" సారధి చేతుల్లో ముఖం దాచుకుని పసిపిల్లవాడిలా రోదించాడతడు

ఎంతోసేపటి వరకు అలాగే దుఃఖంతోనే తమ గుండెలోని గాధని విప్పి చెప్పుకున్నారిద్దరూ

ఎప్పటికో దుఃఖోద్వేగం తగ్గిందా యిరువురికి

"ఆషాని ఆషా మృత్యువుకి కారణం నేనేనని వాళ్ళందరూ నమ్మారు గదరా!"

"కానీ నేను నమ్మలేదురా! కోర్టులో కూడా చెప్పాను రా! ఈ సలీమ్ నువ్వు చేసిన బొమ్మ రా!"

"చాలు! సలీమ్! నాకిది చాలు! నాకిక ఎవరు శిక్షవేసినా హాయిగా భరిస్తాను! చావడాని గ్గూడా బాధ పడనిక! ఒరేయ్!... రేఖకి ... రేఖ భారం నీదేరా యిక! సీతక్కూడా నువ్వు తప్ప ఎవ్వరూ లేరు అన్నమాట గుర్తుంచుకోవాలి!"

"నాకెందుకురా అప్పగిస్తావు? ఆషా లేదు అన్న మాట గుర్తుకు వస్తే నాకు నేను పిచ్చివాణ్ణయిపోతున్నానురా! ఒకవేళ . నీకు ఏదైనా శిక్ష . పడితే ఈ సలీమ్ .. యీ లోకంలో . వుండలేదురా! నాకంత ధైర్యం లేదిక!" సలీమ్ మనస్సు ముక్కలు ముక్కలుగా చితికిపోయిందని స్పష్టంగా తెలిసిపోయిందతనికి

"కొందరి జీవితాలు సుఖానికి నోచుకోవురా! నువ్వూ, నేనూ సీతా, రేఖా, ఆషా, విజయా! అందరమూ అంతేలే! "మూగ ముత్యాల్లా" బాధలతో, దుఃఖంతో ఏ మెరుపూ లేకుండా బ్రతుకుతున్నాం! ఒక్కసారి తాతయ్యని కలుసుకో వెళ్ళి! ఆయన కూడా మనలాగే యింతవరకు సుఖానికి నోచుకోలేదు అయినా దీపంలా నలుగురికీ వెలుగుని పంచుతున్నారు మనల్ని యీ దుఃఖం నుంచి ఏ విధంగా వెలికి రమ్మంటారో! వెళ్ళి అడిగిరా!"

"నేనెక్కడికీ వెళ్ళదలచుకోలేదురా! పోయిన ఆషాని ఆయనా తీసుకురాలేరు! నా దుఃఖంతో తాతయ్యని బాధపెట్టలేను! సంతోషాన్ని పంచుకోవచ్చు! కానీ దుఃఖాన్ని పంచడం మనిషి లక్షణంగాదని నువ్వే అనేవాడివి" సలీమ్‌లో మరో మనిషి కన్పించాడతనికి

"ఇంత నీటిబుడగా జీవితం! మొన్న మొన్నటివరకు మనమధ్య నవ్వుతూ, అప్పుడే విచ్చిన పువ్వులా, అందంగా మంచితనాన్ని పంచిపెడుతూ— నా కోసమే బ్రతుకుతున్నానని చెబుతూనే మాయమైపోయింది ఈ దేవుడు నిజంగా దయా దాక్షిణ్యాలు లేని పాషాణం!" సలీమ్‌లో విరక్తి అలా లేచిపడింది పిచ్చివాడిలా శూన్యంలోకి చూస్తూ నిలబడివున్నాడతడు సారధి కేసు గురించి అడుగుదామనుకున్నాడు కానీ పెదవులు కదలలేదు ఎంతగా ప్రయత్నించినా

*   *   *

సలీమ్ రెండు క్షణాలుండి ఆ తరువాత వెళ్ళిపోయాడు రేఖని చూడ్డానికి సీత, విజయా వచ్చారు. సీత కళ్ళల్లో గిర్రున నీళ్ళు దిరిగాయి రేఖని చూడగానే. పెదవులు వణికిపోయాయి

"అక్కా! ఈ రేఖ నీ కన్యాయం చేసింది కానీ యిలా జరుగుతుందనుకోలేదక్కా!"


సీత గుండెల్లో వేదన అనంతమై సముద్రంలా ఘోషించసాగింది పిచ్చిదానిలావున్న రేఖని చూసి కళ్ళు వాల్చుకుంది ఫేషన్ల సీతాకోకచిలుకలా, యీ ప్రపంచంలోవున్న సరదాలన్నీ నావేనన్నంత ధీమాగా తిరిగిన 'రేఖే'నా అనుకుంది దిగులుగా

"నిన్ను తప్పుగా అర్థం చేసుకున్నానమ్మా!" అన్నది

"ఆ మూర్ఖుడు నిన్ను కూడా చంపాలనుకున్నాడక్కా! ఒకవేళ నేను చనిపోతే నిన్నూ నా దగ్గరకే పంపించేవాడు నిన్నూ, నన్నూ, అన్నయ్యనీ, ఆషాని యిందర్ని కబళించాలనుకున్న ఆ మనిషి బ్రతక్కూడదు సీతా! ఏం జరిగిందీ నీకు తరువాత తెలుస్తుంది! కానీ నువ్వు వాడికోసం నీ ముఖాన వున్న ఆ కుంకుమని మాయం చేయకు! అన్నయ్యకి క్షణక్షణం నరకమౌతుందపుడు" సీత ఏదో అనబోయి ఆగిపోయింది.

"వదినా! ఆశ్చర్యపడకు! నిన్నిలా ఎప్పుడో పిలవాల్సింది కానీ అందుకు నేను తగనేమోనని ఇన్నాళ్ళూ ఆగిపోయాను. అన్నయ్య జీవితంలోకి అదృష్టంలా నడిచివెళ్ళొదినా! వాణ్ణి మేము గ్రహాల్లా పట్టుకున్నాం యిన్నాళ్ళూ! ఇక నా బాధ లేదిక వాడికి!" రేఖ గొంతు జీరవోయింది

విజయ చెక్కిళ్ళపైన సిగ్గు మెరిసింది 'వదినా' అన్న పిలుపు వినగానే గుండెల్లో



మూగ ముత్యాలు

ఎక్కడో దాగివున్న అనురాగం పులకించి తీయ తీయని కలలు గన్నది ! రెండు మూడు క్షణాల వరకు పెదవి విప్పలేనంత వివశత ఆవహించిం దామెని.

"రేఖా ! సలీమ్ అన్నయ్యకి చెప్పావా వున్నదంతా ? నీ కోపతాపాలతో, నా విచారాన్ని మర్చిపోయానమ్మా యిన్నాళ్ళూ ! నీ మొండి ప్రశ్నలతో, నీ విచిత్రమైన తర్కంతో నా మనస్సు కూడా మొండితనాన్ని అలవరుచుకుందమ్మా ! ఒంటరిగా బ్రతగ్గలనన్న విశ్వాసం వచ్చింది నాలో నిన్ను చూసి ! నువ్వు లేని ఆ యిల్లు నాకు నరకంలా వుందమ్మా !"

రేఖ నవ్వింది. కానీ జీవమే లేదా నవ్వులో

"నాకు తెలుసు ! నేనంటే నీకెంతో యిష్టమని ! కానీ నాకు నువ్వంటే ప్రాణమని నీకు తెలియదు ! నీ దుఃఖాన్ని కరిగించి నీ జీవితంలో నవ్వులపువ్వుల్ని వెదజల్లాలని తహతహలాడిపోయా నిన్నాళ్ళూ ! వదినని ప్రార్థించి అన్నయ్య జీవితాన సుఖాన్ని నింపాలని కలలు గన్నాను ! కానీ. ఏమీ చేయలేక పోయాను !" రేఖ నిట్టూర్చింది నిరుత్సాహంగా.

"రేఖా ! మీ అన్నగారి విలువని నేను చాలా ఆలస్యంగా గుర్తించానమ్మా ! ఆయనే లేకపోతే తాతయ్య మాకు దక్కేవాడుగాడు ! రాబందుల వంటి బంధువుల బారినుంచి మీ అన్నగారి పేరు చెప్పకుని తప్పించుకున్నాం మీకు .. తెలియదు! తాతయ్యకీ తెలియదేమో ! మా బంధువులందరికీ తెలిసిపోయింది. మీ అన్నగారు నాకు కావలసినవారని ! నేనే చెప్పానందరికీ నిర్భయంగా! మాకు. . మాకెపుడో పెళ్ళయిపోయిందని... చెప్పాను, ఇదుగో ! ఈ మంగళసూత్రాల్ని కూడా .. నేనే సృష్టించుకున్నాను. లేకపోతే మా మేనత్త మమ్మల్ని బ్రతకనిచ్చేది గాదు. మా బంధువులు ఆస్థి కోసం పద్మవ్యూహాలు పన్నేవారు రాజ్యలక్ష్మిని కూడా పిచ్చిపిల్ల అని ప్రచారం చేసేది మా మేనత్త ! తాతయ్యకి ఓ రోజున పెద్దపెట్టున జ్వరం వచ్చింది. బ్రతకడేమో అని వణికి పోయాం ! బంధువులందరూ వచ్చారు. ఆస్థి కోసం తాతయ్యని బాధపెట్టారు ! అప్పుడు నేను సిగ్గు విడిచి "సారధిగారిది యీ ఆస్థి' అని చెప్పివేశాను!" విజయ, గుండెల్లో దాచుకున్న మధుర రహస్యాన్ని వెల్లడించకుండా వుండలేక పోయింది.

"వదినా !" రేఖ కళ్ళనిండుగా ఆనందం

సీత విస్మయంగా విజయనే చూస్తూండి పోయింది.

"నాకిక ఏ విచారమూ లేదు ! అన్నయ్యకి నువ్వున్నావు ! సీత వుంది ! చాలు నాకు నిజంగా హాయిగా వుందీవేళ !" రేఖ మనఃస్ఫూర్తిగా విజయని శ్లాఘించింది

"రేఖా! నేను సలీమ్‌గారికి అంతా చెప్పాను! ఎంత ఖర్చయినా సరే భరించుతానని చెప్పానమ్మా! నీకూ, మీ అన్నగారికీ శిక్ష పడకుండా చూడమని సలీమ్‌కి వేలసార్లు చెప్పాను ! తాతయ్య స్నేహితు లొకాయన పేరుమోసిన లాయరు వారిని కూడా కలుసుకున్నాం వెళ్ళి !"

"నాకోసం యింత ప్రయత్నం వద్దు వదినా ! నేను ఓ గడ్డి పువ్వుని ! అదీ పిచ్చి పువ్వుని! పేరు కూడా లేదేమోదానికి! ఇన్నాళ్ళూ నా బ్రతుక్కి అర్థం లేదనుకున్నాను. కానీ సారధిని చూసిన తరువాత నా విలువ తెలిసింది ! అంత మంచి మనసుకి కావలసిన దాన్ననుకోగానే ధైర్యం వచ్చింది ! నేనూ అంత ఎత్తుకు ఎదగా లన్పించింది. నేను నవ్వలేకపోయినా .నాచుట్టూ వున్న నావాళ్ళు నవ్వుతూ బ్రతికితే చాలు అనుకున్నాను" రేఖకి మనసులోని బరువంతా దిగిపోయినట్లన్పించింది.

"వదినా ఈ మాట అన్నయ్యక్కూడా చెప్పు. సిగ్గుపడకు, అక్కా నన్ను తిట్టకు నీ కోసం . నేను ఓ మంచిపని చేశాను. మా బ్యాంకులోనే ఓ ఆఫీసరున్నాడు. పేరు విశ్వం నీ గురించి చెప్పాను. నిన్ను చూశారోనాడు. ఆయిన సహృదయుడు. అన్నయ్యలా మంచితనమే ఆస్థిగా వున్న సంపన్నుడు. నీకు గుర్తుండేవుంటుంది మొన్న నువ్వు గుళ్ళోకి వెళ్ళినపుడు ఆయనొచ్చారు నిన్ను మాట్లాడించానని చెప్పారు. నీ కిష్టంగాకపోయినా . నా కోసం ఆ విశ్వం గారిని. నీ జీవితంలోకి అడుగు పెట్టనివ్వు కాదనకు నాకు మనశ్శాంతి వుండదు."

"ఏమైంది నీకీవేళ పిచ్చిగా వూహించకు" సీత కోపం తెచ్చుకుంది

"వదినా నువ్వు నచ్చజెప్పు సీతకి. అక్కా నువ్వు నాకు మాటివ్వాలి నేను నీకు తెలియ కుండా శుభలేఖల్ని వేయించి, అన్నయ్యని సంప్ర దించి ఆ మూడు ముళ్ళూ వేయించాలను కున్నాను అందుకే విశ్వంగారి వూరు వెళ్ళి వాళ్ళమ్మగారితో మాట్లాడివచ్చాను కానీ అంతలో యీ ఘోరం జరిగిపోయింది ! నువ్వు ఒప్పుకోకపోతే నేనీ జైల్లోనే కళ్ళు మూస్తాను"


"నీ పిచ్చికో నమస్కారం. ముందు అన్నయ్యా, నువ్వూ బయటికి రావాలి. నా క్కావలసింది అది. అంతవరకూ నన్నేమీ అడక్కు" సీత మనస్సు ఆలోచనలో పడింది కోపాన్ని అవలికి నెట్టి చూసింది రేఖమాటల్ని త్రోసివేయలేకపోయింది.

విజయ, సీత సెలవు తీసుకుని వెళ్ళి పోయారు

(ఇంకా వుంది)



Imageads M- 1807



తుఫాను మరియు వరద బాధితుల సహాయంకోసం రాశి సిమెంట్ లిమిటెడ్ రు. 2,00,000 (రెండు లక్షల రూపాయలు) ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళం యిచ్చింది. రాశి సిమెంట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బి. వి. రాజు చెక్కును గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ యన్.టి. రామారావుగారికి అందజేస్తున్న దృశ్యం. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ ఎన్. కె. పి. రాజుగారిని కూడా పై ఫొటోలో చూడవచ్చును.

ఆంధ్రసచిత్రవారపత్రిక

రచయితలకు గమనికలు

ఆంధ్ర సచిత్ర వారపత్రికకు కథలూ, యితర రచనలు పంపదలచుకున్నవారు
సంపాదకుడు, ఆంధ్రసచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ-520 003.
అన్న చిరునామాకి వ్రాయాలి.

★ కవరుమీద శీర్షికపేరు పేర్కొనడం మంచిది. రచయితలు తమ పూర్తి పేరూ, చిరునామా రచన చివరకూడా స్పష్టంగా వ్రాయాలి — హామీపత్రం జతచెయ్యాలి.

★ గేయాలు తిప్పి పంపబడవు. వీటి పరిశీలనకు కూడా సుమారు ఏడు నుంచి ఎనిమిది వారాల గడువు అవసరం.

★ కథలుగాని, యితర రచనలుగాని త్రిప్పి పంపబడాలని కోరుకునే వారు — వారి స్వంత చిరునామాగల తగినన్ని తపాలాబిళ్ళ లంటించిన కవరు పెట్టడం అవసరం.

★ రచనల గురించి పంపిన వెంటనేగాక ఎనిమిది వారాల తరువాత మాత్రమే వాటి పై నిర్ణయంకోసం ఎదురుచూడడం మంచిది. రచనల గురించి ఉత్తర ప్రత్యుత్తరాలకి తావులేదు. కాని— తప్పనిసరి పరిస్థితులలో వాటిపై వ్రాయవలసివస్తే రచయితలు — రచన పేరు — అది పంపినతేదీ, వాటి గురించి **వివరంగా తెల్పనిదే** పరిశీలించడం కష్టం.

★ మా కార్యాలయానికి రచనలు తెచ్చి ఇచ్చేవారు కూడా పై నిబంధనలన్నీ పాటించాలి. వారికి కూడా స్వంత చిరునామాగల తగినన్ని తపాలాబిళ్లలంటించిన కవరు జత చెయ్యాలి అన్న నిబంధన వర్తిస్తుంది.

★ కార్టూన్‌లు పంపేవారుకూడా ఎనిమిది వారాలలోగా మా మీద ఉత్తరాలదాడి చెయ్యకూడదు ... ప్రతీ కార్టూన్ వెనుక పూర్తి పేరు, చిరునామా వ్రాయాలి.

★ ప్రత్యేక సందర్భాలుగా వేసిన కార్టూన్‌ల కవర్లపై ఆ విషయం వ్రాస్తే వాటి పరిశీలన త్వరితంగా జరుగుతుంది.

★ రచనల ఎంపిక తరువాత వాటి ప్రచురణ వీలువెంబడి జరుగుతుంది.

★ రచయితలకు, కార్టూనిస్టులకు [ఒక్క ఉత్తరాలు, ప్రశ్నావళి, డాక్టర్ సలహాల శీర్షికలో 'పడ్డ' వారికి తప్ప తతిమ్మా అందరికి] అవి పడ్డ ''ప్రతు''లను – కాలక్రమంలో వాటి పారితోషికాలను పంపుతాము. కాపీలు టపాలో పోయే ప్రమాదం వుంటుందే తప్ప పంపకపోవడం జరుగదు. సం॥

హైదరాబాద్ నోట్‌బుక్

సిద్ధేంద్ర నాట్య అకాడెమీ :

మనస్సు మస్ఫుణం కావడానికి సాంస్కృతిక సంస్థలు చాల తోడ్పడుతాయి. లలితకళలద్వారా నైనా మానవుడు కొంతకు కొంత పరమత సహనాన్ని అలవరచుకుంటే ఎంతో మేలు భక్తవరేణ్యుడైన రూపగోస్వామి పరమ వైష్ణవ లక్షణాలలో పరమత దూషణనిరాసంకూడ చేర్చారు. నిజానికి మతం మానవతను పెంచ డానికి మారు మాత్సర్యాన్ని ముందుకు తోయడం ఆశ్చర్యమే ఇది మతంలో వుందా ? లేదు, మనిషి అహంకారంలో వుంది ఇలాటి కల్లోల సమయంలో మనస్సును మృదులం చేయడానికి సిద్ధేంద్ర నాట్య అకాడెమీ అనే మరొక నాట్య సంస్థ సెప్టెంబర్ 22 న రవీంద్ర భారతిలో ప్రారంభం కావడం సంతోషకరం ఈ సంస్థలో కూచిపూడి నాట్య వ్యాప్తికోసం పాటుపడుతున్న నాట్యాచార్యుడు శ్రీ ఏలేశ్వరపు సూర్యప్రకాశ శర్మను సంస్థా ప్రా రం భ కు లు మంత్రి శ్రీ జానారెడ్డి ప్రశంసించారు అ కా డె మీ వి ద్యా ర్థు లు కృష్ణశబ్దం, భామాకలాపం, తారకాసుర సంహారం, అన్నమాచార్య కీర్తనలపై ఆ ధా ర ప డి న మరి రెండు నృత్యనాటికలు ప్రదర్శించారు.

మజహాబ్ నహీం సిఖాతా
అపస్ మేం బైర కరనా :

సారే జహాఁసే అచ్ఛా హిందోస్తాఁ హమారా
హమ్ బుల్ బులే హైఁ ఇస్‌కీ
యహ్ బోస్తాఁ హమారా

మహాకవి మహమ్మద్ ఇక్ బాల్ పాకిస్తాన్ సిద్ధాంతాన్ని సమర్థించడానికి ముందు ఆలపించిన గీతమిది ప్రపంచం అంతటికన్నా మా హిందూస్తానే మేలైంది మాకిది పూలతోట, మేమీ పూలతోట బుల్‌బుల్ పిట్టలం — ఇది దీని భావం ఈ గీతంలోనే ఆయన

మజ్‌హబ్ నహీ సిఖాతా
ఆపస్ మేఁ బైర కరనా
హిందీ హైఁ హమ్ యహీ హై
హిందోస్తాఁ హమారా.

మతం పరస్పర వైరం పెట్టుకోవాలని బోధించదు. మేము హిందీలం — హిందూస్తాన్ వాసులం. ఇదే మా హిందూస్తాన్ — అని చెప్పాడు ప్రతి మతమూ మత సామరస్యాన్ని పరమత సహనాన్ని బోధిస్తూనే వుంది అనాదిగా. అయినా మానవునిలోని దుష్ప్రవృత్తి అప్పు డప్పుడు తలయెత్తుతూ మత కలహాలకు కారణ మవుతున్నది. గత చరిత్ర ఏమైనా, ఇప్పుడు మనమంతా భారతీయులం కలిసి మెలిసి వుండక తప్పదు ముస్లింలు తక్కిన వారిని హతమార్చి, భారతదేశాన్ని ముస్లింస్థాన్ చేయడమూ, హిందువులు కృణ్వంతో విశ్వమార్యం అని భారతదేశాన్ని ఆర్యమయం చేయడమూ సాధ్యంకాని పనులు అందరూ మంచి ఇరుగు పొరుగులుగా మెలగి మనుగడ సాగించక తప్పదు. కనుక ఉభయవర్గాలలోని మేధావులు తమ వర్గాల వారికి నచ్చచెప్పి ఇకమీద ఆంధ్రప్రదేశ్‌లో మత కలహాలు చెలరేగకుండ చూడాలి. సెప్టెంబర్ నెలలో రాజధానిలో జరిగిన మతకల్లోలంలో దాదాపు 50 మంది మరణించారు కొన్నివందల మంది గాయపడ్డారు ఇలాంటిది పునరావృతం కారాదు

బాల ఇంద్ర జాలికులు :

నేడు బాణామతి మొదలైన కనుకట్టు విద్యలకు అమాయకులు మోసపోవడం జరుగు తున్నది. ఇలాటివి జరుగకుండా, ఇవన్నీ హస్త లాఘవవిద్యలని చిన్నవారికి తెలియజేసి సంఘానికి మేలు చేయదలచి ఆంధ్ర బాలానంద సంఘం ప్రారంభించిన బాలానందం మేజిక్ స్కూలు మూడవజట్టు శిక్షణ తరగతుల ప్రారంభోత్సవం సెప్టెంబర్ 19న త్యాగరాజగానసభ హాలులో జరిగింది. ఈ సందర్భంలో ఇంద్రజాల శిక్షణ పొందిన రెండవజట్టు బాలబాలికలు కొన్ని ప్రదర్శనలు చేసి ప్రేక్షకులను ఆనందపరచారు మేజిక్ స్కూలు చెయిర్మన్ శ్రీ బి వి పట్టాభిరాం తమ విద్యార్థుల నైపుణ్యాన్ని, ఆసక్తిని వివరించారు, ఇంద్రజాలం, హిప్నాటిజం పిల్లలకు ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తాయన్నారు బాలల అన్నయ్య శ్రీ న్యాయపతి రాఘవరావు, మంత్రి శ్రీ రామజోగయ్య, దూరదర్శన్ అసి స్టెంట్ డైరెక్టర్ శ్రీ వి ఎ. రావు బాల ఇంద్ర జాలికులను ఆశీర్వదించారు. గీతాదేవి చేసిన మేజిక్— అరటిపండులో ఉంగరం తెప్పించడం— అందరినీ ఆశ్చర్యచకితులను చేసింది.

ఉ ప శ్రు తి

"విన్నారా, శ్రీ మంగళంపల్లి బాలమురళీ కృష్ణ ఇక రెండేళ్ళకు సంగీత వృత్తినుంచి రిటై రవుతానని ప్రకటించారు" అన్నారు నాతో ఒక సంగీతాభిమాని. "మంచి పని చేశారు 'స్వామీ ఇంకా ఎన్నాళ్ళు మీ పాట' అని అనిపించుకోకుండా కీర్తి తారస్థాయిలో వున్నప్పుడే తప్పుకోడం మంచిది కాదూ !, అన్నారు మరొకరు "ఔనౌను. ప్రఖ్యాత క్రికెట్ క్రీడాకారుడు విజయ్ మర్చెంట్ కూడా ఇలాగే అన్నాడు ఇటీవల " అన్నారు ఇంకొకరు.

— తిరుమల రామచంద్ర ★

బోయింగ్ 747....

[6వ పేజీ తరువాయి]

మామూలు సంఘటనల వెనుక ఏవో పెద్ద కుట్రలు ఉన్నట్లు భ్రమ పడడం జరుగుతూ ఉంటుంది భావనా శక్తితో వాస్తవాలు పోటీ చెయ్యలేవన్న మాటని కొట్టిపారెయ్యటం కష్టం !

కొన్ని రోజుల తర్వాత ఈ ఉదంతం వెనుక యదార్థాలు బయట పడినా పడవచ్చు అయోమయం, పొరపాటువల్ల జరిగిన విషాదకర మయిన ఒక చర్య అని అప్పుడు తేలవచ్చు

ఏది ఏమయినా, 269 మంది ప్రయాణీకులు— వీరిలో పిల్లలూ, వృద్ధులూ ఉన్నారు— ఈ విధంగా బలికావటం వ్యథ కలిగిస్తుంది

[ఒక విలేఖరి] ★

ఇటీవల శ్రీ గిరిజా ఆర్ట్ అకాడమీ (విజయవాడ) అయిదవ వార్షికోత్సవ సందర్భంగా నాట్యాచార్యులు శ్రీ నార్ని కేదారేశ్వరుడుగారిని సన్మానించారు శ్రీయుతులు మాజేటి ప్రహ్లాదరావు, ఎమ్. మధుసూధనరెడ్డి, ఎమ్ డి. గిరి, కేదారేశ్వరుడు, నేరెళ్ల లక్ష్మణరావు, సుంకర కనకారావు, కె. సూర్యనారాయణ, యస్ కోటయ్య గార్లని చిత్రంలో చూడవచ్చు



గమనిక

వ్యక్తులపేర మీ రచనలు పంపితే వాటి పరిశీలనలో ఆలస్యం జరిగే ప్రమాదాలెక్కువ కనుక మీ రచనలన్నీ కూడా శీర్షిక పేరు కవరుపైన లేదా కార్డుపైన ఉదహరిస్తూ సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ – 520 003 అన్న చిరునామాకి పంపండి.

—సం.

ఉత్తరాలు

[4వ పేజీ తరువాయి]

వజ్రోత్సవ పత్రిక

"అర్ధశతాబ్దిలో పత్రికలలో కలిగిన పరిణామం" అను శ్రీ తిరుమల రామచంద్ర గారి వ్యాసం తెలుగు పత్రికా రంగానికే గీటురాయి.

బి మహమ్మద్ సలీమ్ (గుత్తి)

న్యూఢిల్లీ లేఖ

30–9–83 సంచికలో జయదుబాషిగారి న్యూఢిల్లీలేఖ 'విదేశీ ధనం వస్తే ఒరిగేదేమిటి" చాలా ఆసక్తిదాయకంగా ఉంది దానిలోని ప్రతి మాట అక్షర సత్యం నిజంగా మన దేశంలోని సహజ వనరులన్ని సమీకరించుకుని వినియోగం లోకి తెచ్చుకుంటె విదేశీ ధనసహాయం అసలు అవసరమే ఉండదు అపుడే దేశం సుసంపన్నం అవుతుంది.

యన్ మాధవరావు (విలస)

దాంపత్యంలో ఆత్మదర్శనం

"దాంపత్యంలో ఆత్మదర్శనం" పేరుతో వున్న రచన (డా పి వి రమణగారిది) బాగుంది. చాలా బాగుంది చాలా చాలా బాగుంది. అనుదాత్తి రేకముతో పెదాలు, పదాలు కదలనందున.

స్వామీజీ (మంగళగిరి).

* * *

7–10–83 నటుదు చంద్రమోహన్ ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్రసచిత్ర వార పత్రిక చూడముచ్చటగా వుంది

కథలలో ముఖ్యంగా డా పి. వి. రమణ గారు రచించిన "దాంపత్యంలో ఆత్మదర్శనం" కథ నాకు చాలా నచ్చింది.


వై నాగేశ్వరరావు (ఖుర్దారోడ్)

ఆకాంక్ష

నేను కథలు చదవడము ప్రారంభించింది మొదట ఆంధ్రపత్రికలోనే! అంటే పదిహేనేళ్ళుగా అనుబంధము దానితో. దాన్కి—ఇవ్వాళ75ఏండ్లు నిండాయంటే ఎంత ఆశ్చర్యము! పత్రిక ఇంకా ముందుకు సాగాలి అని నా ఆకాంక్ష.

ఘంటా విజయకుమార్ (నందిగామ) ★

Printed and Published by S Nageswara Rao at the Andhra Patrika Press Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3 Editor S Radhakrishna.



మీ దినచర్య

టాన్‌టెక్స్®

తోనే ప్రారంభించండి


పగలు మొదలు రాత్రి వఱకు టాన్‌టెక్స్‌నే ధరించండి. దాని అమరిక, పొందిక మీ దినచర్య లందు ఎంతో తోడ్పడును.

IS 4964

ISI

మీకు ఖచ్చితంగా
సరిపోతుంది
టాన్‌టెక్స్

బ్రీఫ్‌లు • వెస్ట్‌లు • క్యాజుయల్స్ • స్పోర్ట్స్ .
పిల్లల దుస్తులు



tk తంయారీ

Imageads-M- TT.1568 Tel

Regd. No. H/VJ-41 ANDHRA SACHITRA VARA PA



కుమరన్ శిల్క్స

12, నాగేశ్వరరావు రోడ్, (పనగల్ పార్కు ఎదుర)
టి. నగర్, మద్రాస్-600 017, టెలిఫోన్: 443544

(మరెచ్చటా మాకు బ్రాంచీలు లేవు.)

UIPC: KS: 650